చేపపిల్లలు
బొచ్చె, రాగండి 4"to 6" సైజు గలవి మీకు సంవత్సరము పొడవునా మావద్ద లభించును. వివరములకు :
R. V. FISHERIES
టెలిఫోను Phone No. 127
Res. Phone No. 57. Kalidindi

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

అమ్మకము
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు తాలూకా, వంగిడిగూడెం అంబజీయుస్వామి గుడిపేట 15 ఎకరములు. అందులో 8 ఎకరముల నిమ్మతోట, 4 అంగుళాల బోరు, సైఫన్ ప్రపోజలీలో యున్నది. వివరములకు :
శ్రీ జక్కంపూడి వెంకటేశ్వరరావు
వెంగిపేరం, పయా పిలకొల్లు,
నర్సాపురం తాలూకా, వ.గో. జిల్లా.

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శనివారం — 27-2-1982 — సంపుటం : 68 — సంచిక : 322 — పుటలు : 8 — వెల : 50 పైసలు — HYDERABAD EDITION

ఆదివారం కొత్త మంత్రుల పదవీ స్వీకారం: 24 మంది పేర్లు ఖరారు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలోకి తీసుకోనేందుకు 24 మంది పేర్లను ఇం. కాం అధిష్ఠానవర్గం నేడు ఖరారు చేసింది.

ఆదివారం ఉదయం 9—45 గంటల ప్రాంతంలో కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది.

గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం ఆదివారం నాడు తిరుపతిలోని కొన్ని కార్యక్రమాలను రద్దుచేసుకొని, లండన్ ఉదయం 7—15 గంటలకి హైదరాబాద్ చేరుకుంటారు.

మంత్రివర్గంలో చేర్చుకోవలసిన మరో 4గురు, 5 గురి పేర్లూ అధిష్ఠానవర్గంఇంకా పరిశీలిస్తూ ఉండటంతో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం నేటి సాయంత్రం హైదరాబాదు ప్రయాణాన్ని రద్దు చేసుకొని రేపు ఉదయం ఇక్కడ నుండి బయలుదేరుతున్నారు. మంత్రివర్గం సభ్యులుగా క్రింది వారిని ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

హైదరాబాదు జిల్లా నుండి శ్రీ జి. వెంకటస్వామి, శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, శ్రీ బి. రాందేవ్, శ్రీ కె. కేశవరావు, రంగారెడ్డిజిల్లా నుండి శ్రీ మానిక్‌రావు, మెదక్ జిల్లా నుండి శ్రీ జీ. గౌరెడ్డి, శ్రీ వి. మదన్ మోహన్, కరీంనగర్ జిల్లానుండి శ్రీ వి. వెంకటేశ్వరరావు, నిజామాబాదు జిల్లా నుండి శ్రీ బాలగౌడ్, నల్గొండ జిల్లా నుండి శ్రీ రవీంద్రనాయక్, వరంగల్లు జిల్లా నుండి శ్రీ హయగ్రీవాచారి, శ్రీ గీ. కారాపస్వామి, కడప జిల్లా నుండి శ్రీ కె. వి. రాజశేఖర రెడ్డి, చిత్తూరు జిల్లా నుండి శ్రీ ఎస్. అమరనాథరెడ్డి, శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు, నెల్లూరు జిల్లా నుండి శ్రీ ఎస్. జనార్దన రెడ్డి, అనంతపురం జిల్లా నుండి శ్రీ పి. వి. చౌదరి, గుంటూరు జిల్లా నుండి శ్రీ కోన ప్రభాకరరావు, కృష్ణా జిల్లా నుండి శ్రీ కోనేరు రంగారావు, శ్రీ పాలడుగు వెంకటరావు. పశ్చిమ గోదావరి జిల్లా శ్రీ ఎం. ఎ. అజీజ్, శ్రీ సత్యనారాయణ రాజు, విశాఖజిల్లా నుండి శ్రీ అల్లూరి దాస్, శ్రీకాకుళం జిల్లా నుండి శ్రీ పాణ్డ్రి తులసీదాసు.

శ్రీయుతులు అగళం వీరప్ప, జి. వి. సుధాకరరావు, సంగీతం వెంకటరెడ్డి, దివి కండయ్య చౌదరి గార్లకు వ్యతిరేకంగా అధిష్ఠాన వర్గానికి పిర్యాదులు అందాయని, ఆ పిర్యాదులు పరిశీలన పూర్తి కానందున మంత్రివర్గం పూర్తి జాబితా ఖరారు కాలేదని తెలుస్తోంది.

గుంటూరు జిల్లా నుండి శ్రీ ఎడ్లపాటి వెంకటరావు గాని శ్రీ గోగినేని నాగేశ్వరరావు గాని, విజయనగరం జిల్లా నుండి శ్రీ పద్మనాభ రాజుగాని శ్రీ సాంబశివరాజుగాని మంత్రులు కావచ్చునని విన్పిస్తోంది.

పశ్చిమ గోదావరి జిల్లా నుండి శ్రీ సత్య నారాయణ రాజుకు మంత్రివర్గంలోకి తీసుకోకూడదని అభిప్రాయం వెలిబుచ్చిన పార్లమెంటు సభ్యులు అధిష్ఠానవర్గంపై ఒత్తిడి తెస్తున్నారు. శ్రీ సత్యనారాయణ రాజు మంత్రి వర్గంలో ఉండటమా, ఉండకపోవటమా, అనేది ఆ జిల్లా ఎం.పి.లు తెచ్చే ఒత్తిడి పనిచేయడమా, ఫలించక పోవడమా అనే దానిపై ఆధారపడి ఉంటుందని తెలుస్తోంది.

తమ మంత్రివర్గంలో ప్రస్తుతానికి 10 మంది సహాయ మంత్రులతో సహా 30 మంది మంత్రులు వుంటారని, త్వరలోనే మరి కొందరిని మంత్రివర్గంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్‌రెడ్డి ప్రకటించారు.

బలహీనవర్గాలకు, అల్ప సంఖ్యాకులకు, మహిళలకు ప్రాధాన్యత యివ్వబడుతుందని, ఆయన అన్నారు.

ఇం. కాం.లో చేరిన పిరాయింపుదారుల్లో ఎవ్వరికీ రాజకీయ శత్రువులు కాదని, అయితే వారిలో నుండి వారిని మాత్రమే మంత్రి వర్గంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

శ్రీ జి. వి. సుధాకరరావు, శ్రీ సత్య నారాయణ రాజు, శ్రీ రామ్ భూపాల్‌రెడ్డి గార్లనుకూడా మంత్రివర్గంలోకి తీసుకోవచ్చు.

శ్రీ ఎం. ఎం. హాషిమ్‌ను రాజ్యసభ సభ్యుడిని చేస్తున్నారు. పి. సి. సి. (ఐ) అధ్యక్ష పదవికి శ్రీ సి. దామోదరం పరిశీలిస్తున్నారు.

[—తొలివార్త 6.వ పేజీలో]

★ ఆహారంతో కుటుంబ నియంత్రణ

పశ్చిమ జర్మనీలో ఒక శాస్త్రవేత్త కుటుంబం పోరంతో ముడిపడిన కుటుంబాల నియంత్రణ ఎద్దతిని అభివృద్ధి చేస్తున్నారు. శరీరంలో జరిగే ప్రతిమార్పుకు ఎంజైమ్‌లే కారణం. పక్వం చెందిన అండాలు గర్భ నంచిలోనికి ప్రవేశించడాన్ని కూడా ఎంజైమ్‌లు అడ్డుకుంటాయి. వీరు కుందేళ్లపై జరిపిన ప్రయోగాలలో కొన్ని ప్రత్యేక ఎంజైమ్‌లు పక్వం చెందిన అండాలతో ప్రవేశించకుండా చేసినట్లు, మరికొన్ని ప్రత్యేక ఎంజైమ్‌లు పక్వం చెందిన అండాలు గర్భ నంచిలోనికి ప్రవేశిస్తున్నట్లు బయటపడింది. ఈ ఎంజైమ్‌లు లేక పోతే గర్భధారణ జరగదు. ఈ ఎంజైమ్‌లను తయారీని ప్రోటీన్లు విరోధించ కలిగితే, కుటుంబ నియంత్రణ సాధ్యమవుతుంది. కొన్ని రకాల ఆహార పదార్థాలను వినియోగించడం వలన అయితే సాధ్యపడగలదని భావిస్తున్నారు. ఈ రకం కుటుంబ నియంత్రణ వలన దుష్ఫలితాలేమీ ఏర్పడవు. అయితే మరింత పరిశోధన జరిపి పూర్తి కావలసి వుంది.

(గ్లోబల్)

★ "శిలాయుగ" చికిత్స

మానసిక రోగుల చికిత్స కోసం పశ్చిమ జర్మనీలో ఒక క్రొత్త విధానాన్ని రూపొందించారు. ఈ విధానంలో రోగులు శిలాయుగం నాటి పనిముట్లతో పనిచేయవలసివుంటుంది. ఈ పనిముట్లలో రాళ్ళు, ఎముకలు కూడా ఉన్నాయి. దీనికోసం ఫ్రాంకఫర్టు నగరంలో శిలాయుగపు పరిశ్రమ పనులను ప్రారంభించారు. ఈ విధంగా రోగిని ఆలా యుగానికి తీసుకెళ్లడం వలన ప్రాచీన, ఆధునిక వ్యవస్థలకు తాను వారధిగని గుర్తించేటట్లు చేస్తారు. అందువలన అతనిలోని 'ఆహం' తొలగి సామూహాలు మనిషి కావడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ పనిముట్లతో పని చేయడంవలన అతనిలో నిర్మాణాత్మకమైన మార్పులు వస్తు అనితిత పరిస్థితి తలెత్తి యుత్తరం తో నిబంధనాలను పెంచుకొంటాడు.

(గ్లోబల్)

★ నాలుగు తరాలను చూసిన వృద్ధుడు

నాలుగుతరాలవారిని చూసినవ్యక్తి ఉన్నాడంటే నమ్మడం కష్టమే. కాని ఇది పచ్చినిజం. ఆయనకుటుంబ సభ్యులు సుమారు 200 మంది. ఈ కుటుంబానికి అయన పెద్ద. ఆయన వయస్సు 127 ఏళ్ళు, సేరు మీధియాన్. ఈయన మనుమడు గోజాల క్రింద చనిపోయాడు.

ఈయన పెద్ద కుమారుని వయస్సు 90 ఏళ్ళు. ఆయన ఇప్పుడు జబ్బుతో ఆసుపత్రిలో ఉన్నారు.

కుమారుడు కేరళలో కొచ్చికికు 45 కిలోమీటర్ల దూరంలోని పెరంబవూర్ పట్టణం సమీపంలోని పుంజస్సేరి గ్రామంలో నివసిస్తాడు. ఆయన అవ వయస్సు లేకపోయాడు. కాని ఆయనకుటుంబ అస్తుల సంపకానికి సంబంధించిన రికార్డులనుబట్టి, ఆయన వయస్సు స్పష్టంగా తెలిసింది.

నాలా ఏళ్ళక్రితం ఆయన చూసుకోల్పోయాడు. సరిగా వినపడదు. ఆయన ఆఖరు రోజులలో జ్ఞప్తి తప్పారు. ఆయన వృద్ధ చిన్న రైతు, చిన్న వ్యాపారం కూడా చేసేవాడు.

కలైడోస్కోపు

మంత్రిమార్పువల్ల మీకేనులో మార్పు జరగవచ్చు! మళ్ళీ కాయితం పడేయండి!

మిజోరంకు రాష్ట్ర ప్రతిపత్తి

షిల్లాంగ్, ఫిబ్రవరి 26:

మిజోరంకు త్వరలో రాష్ట్రప్రతిపత్తి లభిస్తుందని లెఫ్టినెంట్ గవర్నరు అడ్మిరల్ ఎస్. ఎస్. కోహ్లి చెప్పారు.

వచ్చేనెల 16 రాష్ట్రాలనుండి రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

16 రాష్ట్రాలనుండి రాజ్యసభలోని 68 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు మార్చి 19, 27, 29 తేదీలలో జరుగుతాయి.

ఎన్నికల సంఘం వారు చెప్పినదాన్ని బట్టి మార్చి 19న గుజరాత్‌నుండి మార్చి 27న అస్సాం, జమ్మూ—కాశ్మీర్, కర్నాటక, కేరళ, పశ్చిమ బెంగాల్‌నుండి, మార్చి 29న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పంజాబ్, రాజస్థాన్, యు.పి.ల నుండి రాజ్యసభకు ఎన్నికలు జరుగుతాయి.

ఆరు టరమ్ అయిపోయినందున కొందరు సభ్యులు రిటైర్ కావడంతో ఏప్రిల్ 2వ మొత్తం 73 సీట్లు రాజ్యసభలో ఖాళీ పడుతాయి. రిటైర్ అయ్యే రాజ్యసభ సభ్యులలో నలుగురు నామినేటెడ్ సభ్యులు. తత్ఫలితంగా రాజ్యసభ సీటులకు ద్వైవార్షిక ఎన్నిక ప్రస్తుతం జరుగుతుంది.

రాష్ట్రాల వారీగా ఖాళీపడే రాజ్యసభ సీట్లు : ఉత్తర ప్రదేశ్ 11, బీహార్—8, ఆంధ్రప్రదేశ్—6, మధ్య ప్రదేశ్—6, మహారాష్ట్ర—6, పశ్చిమ బెంగాల్—5, గుజరాత్—4, కర్నాటక—4, కేరళ—3, బిహార్—3, పంజాబ్—3, రాజస్థాన్—3, అస్సాం—2, జమ్మూ—కాశ్మీర్—2, హర్యానా—1, హిమాచల్ ప్రదేశ్—1.

గుజరాత్‌కు సంబంధించి సంవత్సరకు రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు నామినేషన్ పత్రాలు వేయడానికి ఆఖరు తేది మార్చి 8 : 9న పరిశీలన నామినేషన్ ఉపసంహరణకు ఆఖరుతేదీ 11. అవసరమైతే పోలింగ్ మార్చి 19:

అస్సాం, జమ్మూ—కాశ్మీర్, కర్నాటక, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించినంతవరకు నామినేషన్లు వేయడానికి ఆఖరుతేది మార్చి 17. పరిశీలన 18న. నామినేషన్ ఉప సంహరణకు ఆఖరుతేది 20. అవసరమైతే పోలింగ్ మార్చి 27.

ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, యు.పి.లకు సంబంధించినంతవరకు నామినేషన్లు వేయడానికి ఆఖరు తేదీ మార్చి 19. పరిశీలన—20. నామినేషన్ల ఉప సంహరణకు ఆఖరు తేది మార్చి 22. అవసరమైతే పోలింగ్ 29 న.

కరెన్సీనోట్లు, నాణేల కొరత నివారణకు చర్యలు: ప్రణబ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

కరెన్సీనోట్లు, నాణాల కొరతను పూరించడానికి కరెన్సీ, బంకునోట్ల కాగితతయారీ, వాటి ముద్రణా పామర్థ్యం పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి లోక్‌సభలో తెలియజేశారు.

కరెన్సీనోట్లు, నాణాల కొరత గురించి శ్రీ బి. డి. సింగ్, మరో 4 గురు సభ్యులు సావధాన తీర్మానం క్రింద చర్చకు తీసుకొని రాగా, డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ జనార్దన పూజారి లిఖితపూర్వక ప్రకటనలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికై నందరూపాయనోట్లు తప్ప ఇతర ఆన్నిరకాల నోట్ల అవసరం మొత్తం సంఖ్యలో 86 శాతం, వాటి విలువలో 94 శాతం పూరించినట్లు తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 10 నెలల్లోనందరూపాయనోట్లు సరఫరాలో కొరత ఏర్పడిందని, దీనికి కారణం టంకసాలలో ముద్రణాశక్తికి మించి డిమాండ్ రావడమేనని ఆయన తెలిపారు.

బారతీయ రిజర్వు బాంకు అవసరాలను తీర్చేటన్ని రూపాయినాణాలు లేవని, కాకపోతే నాణాల చలామణిలో ఏవిధమైన వత్తిగ్గడల సంభవించలేదని ఆయన అన్నారు.

కలకత్తా టంకసాలలో గత మూడు సంవత్సరాలుగా నాణాల ఉత్పాదన తగ్గిపోయిందని, హైదరాబాదు టంకసాల మినహా మిగతా దేశంలో నాణాలవసరం పెరిగినప్పుడు అటంకసాలను కనసాగించాలని నిర్ణయించామని శ్రీ పూజారి తెలిపారు.

రెండు కరెన్సీ ముద్రణ ప్రెస్‌లలో వాసిక్‌లోపం కలిగి, రాత్రి కూడా పనిచేస్తున్నదనీ, దేవాస్ ప్రెస్‌ను రెండవ సారి ప్రారంభించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన తెలిపారు.

నిరేజ్ విమానాల క్రయానికి ఒప్పందం

యుద్ధ విమానం మిరాజ్ 2000 కన్నా గలు చేయడానికి ప్రాథమిక ఒప్పందపత్రం పై సంతకాలు జరిగాయని రక్షణమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ లోక్‌సభలో తెలిపారు

మిరాజ్ 2000 విమానాలను కొనుగోలు చేయడానికై ఫ్రెంచ్‌తో చర్చలు జరుగుతున్నాయనీ, ఇంతవరకు తుది ఒప్పందం కుదరలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మిరాజ్ విమానాన్ని ఆధునిక యుద్ధ విమానంగా పరిగణించామనీ, కానీ ప్రతి యుద్ధ విమానానికీ వాటి ప్రత్యేకత వాటి కుంటుందని రక్షణమంత్రి అన్నారు. ఫ్రాన్స్‌నుండి ఈ విమానాన్ని కొనగలు విషయంలో సోవియట్ ఇబ్బందులు కలుగచేస్తున్నదన్న ఆరోపణను మంత్రి ఖండించారు (హి స)

విషాహారం తిన్న 60 మంది ఆస్పత్రిపాలు

లండన్, ఫిబ్రవరి 26:

దక్షిణ లండన్‌లోని మహాలక్ష్మిదేవాలయం దగ్గర ఒక పెళ్లి విందులో, విషకలుషితమైన తిన్నవి 60 మంది ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో పిల్లలు, స్త్రీలుకూడా వున్నారు. అందరికీ గండం గడవనట్లేనని పోలీసులు చెప్పారు.

పశ్చిమ బెంగాల్ వోటర్ల జాబితా కేసు

సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంచే అప్పీలు విచారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

పశ్చిమ బెంగాల్ వోటర్ల లిస్టు విషయమై ఏర్పడిన వివాదాలన్నిటి కంటే ఉన్నతమైన బెంచికి అప్పగించవలసిందిగా త్రిసభ్య బెంచి సుప్రీంకోర్టుకు సూచించింది.

జస్టిస్ ఏ. దేశాయి, జస్టిస్ వి.పి.సేన్, జస్టిస్ బకరుద్ ఇన్లల బెంచి నేడు మధ్యాహ్నం సమావేశ ప్రారంభ సమయంలోనే ఈవిధంగా ఆదేశించింది.

అంతకుముందు ఈ విషయంపై జరిగిన వాద ప్రతివాదాలలో, ప్రత్యర్థిపక్షాల న్యాయవాదులు వోటర్ల లిస్టు విషయంపై విచారణ మరో బెంచికి అప్పగించాలని పట్టుబట్టారు. కాని వాదిభిన్నపు న్యాయవాది శ్రీ కె. కె. వేణుగోపాల్ మాత్రం దీన్ని తీవ్రంగా ఖండించారు.

పశ్చిమ బెంగాల్‌లో వోటర్ల తుది జాబితా ప్రకటనను నిలుపుదల చేస్తూ కలకత్తా హైకోర్టు యిచ్చిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ చేసుకున్న అప్పీలులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉదుగురులేదా అంతకుమించి వున్న రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుంది.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి జరుగనున్నవి ఎన్నికల వివాదాంశం పరిష్కారం అత్యవసరం గనుక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ వచ్చేవారాంతంలోనే రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయవచ్చు.

కేరళలో మధ్యంతర ఎన్నికలు తథ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

కేరళ శాసన సభకు మధ్యంతర ఎన్నికలు తప్పవనిపిస్తోంది. అయితే ఎన్నికలు ఎప్పుడు జరిపేది యింకా నిర్ణయించవలసివుంది.

కేరళముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ ప్రధాని శ్రీమతి గాంధిని, శ్రీయుతులు ప్రణబ్ ముఖర్జీ, ఎన్. డి. తివారీలను కలుసుకున్న దరిమిలా పై విషయం స్పష్టమైంది.

చటుక్కున అసెంబ్లీ ఎన్నికలు జరుపాలనియు. డి. ఎఫ్. అభిప్రాయపడుతోందని, పర్వబూలువుకు ముందే నైనో, అనగా మేలోగాని, సెప్టెంబరులోగాని ఎన్నికలు జరుగవచ్చని శ్రీ కరుణాకరన్ విలేకరులతో అన్నారు.

శ్రీమతిగాంధి మధ్యంతర ఎన్నికలను వ్యతిరేకించడం లేదని, రాష్ట్రపరిస్థితిని మదింపు చేసుకోండని అవే సలహా యిచ్చారనిఆయన అన్నారు.

పరిపాలన నడపడం కష్టం కాదని, అయితే పార్టీ నిజమైన బలం అసెంబ్లీలో ప్రతిబింబించడం లేదని,ఎన్నికలు జరుపడమే పార్టీకి ప్రయోజనకరమని,రాష్ట్ర పార్టీ నాయకులు భావిస్తున్నారని, ఎన్నికలు జరిపితేయు. డి. ఎఫ్. కు మంచి మెజారిటీ వస్తుందని తమ దృఢ విశ్వాసమని శ్రీ కరుణాకరన్ అన్నారు.

ప్రస్తుతానికి మంత్రివర్గాన్ని విస్తరించడం మరేటనిమార్చి 19నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు.

పోలీసు కాల్పులలో ఒకరి మృతి

అహ్మదాబాద్, ఫిబ్రవరి 26 :

జునాగడ్ జిల్లా, పోర్‌బందర్ పట్టణంలో నేటి మధ్యాహ్నం పోలీసులు ఆత్మరక్షణార్థం గుంపుపై కాల్పులు జరుపగా ఒకరు చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

అంతకుముందు ఒక రేవస్థుని అరెస్టు చేసినందుకు నిరసనగా గుంపు బలవంతంగా అంగళ్ళు మూయించేందుకు ప్రయత్నించింది. వారి ఆ ప్రయత్నాన్ని నిలోధించే నరికి పోలీసులపై గుంపులోని కొందరు పోలీసులపైకి కల్లులు కూడా జరిపారు.

పోలీసులు మూడు రౌండు కాల్పులు జరిపారు. పరిణామంగా గాయపడిన ముగ్గురిలో ఒకరు తరవాత చనిపోయారు.

రాళ్ళు తగిలి ముగ్గురు పోలీసులు కూడా గాయపడ్డారు.

నేరస్థుని మద్దతు దారులంటే కొందరు వాసులు. వారికి నిరసన ఆయుధాలుకూడా వున్నాయి.

జూనాగడ్, అహ్మదాబాద్‌లనుండి అదనపు బలాలను పోర్‌బందర్‌కు పంపారు.

పోర్‌బందర్‌లో 144వ సెక్షన్ ప్రకటించారు.

రాజ్యసభలో ప్రతిపక్షాల సమైక్యతకు నాంది

ఫాక్టరీలో 4 గురి మృతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 26:

ఇక్కడఆంధ్ర స్టీల్స్ కార్పొరేషన్ ఫాక్టరీలో సంభవించిన ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించారు. ఒక్కక్షణపాటే ఫాక్టరీలోనే చనిపోగా, మిగిలిన ముగ్గురు ఆస్పత్రిలో మృతి చెందారు.

ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

8 మంది మృతి

ఉదయపూర్, ఫిబ్రవరి 26:

డంగార్‌పూర్ జిల్లాలోని సాంకాలాలంబా దాసు దగ్గర 20 మంది కార్మికులు పట్టి క్రమ్యుతుండగా భారీ పాలాలుగాలోనికి కూలిపోయింది. ఆ గోలిలో పడినవారిపై మట్టిపడింది. వారు బూడిపోయారు. ఫలితంగా ఉదుగురు స్త్రీలతో సహా 8 మంది చనిపోయారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

రాజ్యసభలోని వివిధ ప్రతిపక్ష బృందాల సభ్యులు ప్రధానంగా యుక్కడ సమావేశమై, ధరల పెరుగుదల, ప్రజాస్వామ్య సంస్థలకు ముప్పువంటి ముఖ్య సమస్యలను లేవదీయడంపై తమ కృషిని పరచేందుకు నిర్ణయం తీసుకు.

బి. జె. పి, జనతా, లోక్‌దళ్, సి. పి. ఐ, సి. పి. ఎం, ఆర్. ఎస్. పి. సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల సమైక్యతను సాధించేందుకు లేదా ఒక ప్రయత్నం రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఆహ్వానించిన అన్నా డి. ఎం. కె, డి. ఎం. కె. సభ్యులు సమావేశానికి రాలేదు. అయితే ఆయా పక్షాల బాగోగులనుబట్టి సభలో పాల్గొంటామని వారు చెప్పారు.

ఏ. ఐ. సి. సి. (ఐ) సమావేశం హాయిదా

అఖిల భారత కాంగ్రెసు [ఐ] కమిటీ యుక్క మార్చి 6, 4 తేదీలలో జరుగవలసి వున్న సమావేశాలు వాయిదాపడినట్లు తెలిసి ఈ సమావేశాలను ఎప్పుడు నిర్వహిస్తారో తర్వాత తెలియపరుస్తారు. కాంగ్రెసు ఐ కార్యవర్గ సమావేశాలు మాత్రం ఇంతకుముందు నిర్ణయించిన విధంగా మార్చి 5 న జరుగుతాయి.

హోలీ పండుగ ఉన్నందున ఈ సమావేశాలు వాయిదా వేయాలని కార్యకర్తల నుండి వచ్చిన కారణంగా సమావేశాలు వాయిదా పడుతూ జరిగినదని కాంగ్రెసు (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రలాల్ చంద్రాకర్ నేడు తెలిపారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

ఆంధ్రప్రదేశ్‌లో కడప, రాజమండ్రి, వరంగల్ పట్టణాలకు విమానాశ్రయాల (విమాన) సర్వీసులు విస్తరించనున్నట్లు పౌర విమాన యాన శాఖ మంత్రి శ్రీ ఏ. సి. శర్మ లోక్‌సభలో చెప్పారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌వారు వసూలు చేసే చార్జీలు సమానమైన చార్జీలనే వారు వసూలు చేస్తుందని ఆయన చెప్పారు.

బడ్జెట్ పై ఐ. ఎం. ఎఫ్. బృందంతో చర్చించలేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను ఇటీవల ఢిల్లీని సందర్శించిన అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ. ఎం. ఎఫ్) బృందంలో చర్చించిందన్న ఆరోపణను లోక్‌సభలో ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తిరస్కరించారు.

ఎం. ఎఫ్. బృందం నాయకుడు సూర్యుడు కోనం తమను కలుసుకున్నమాట నిజమేనని, అయితే ఆ బృందంతోనే కాదు మరే బృందంతోనూ, బయటి వారెవరితోనూ బడ్జెట్ ప్రతిపాదనల గురించి చర్చించడమన్న ప్రశ్నలేదని ప్రొఫెసర్ రూపచంద్‌పాల్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి రుణం తీసుకోటప్పుడు జాతీయ శ్రేయస్సుకు భంగం వాటిల్లే లేదా పార్లమెంటరీ విధానాలకు వ్యతిరేకమైన నిరతలేవీ అమోదించలేదని ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ ముఖర్జీ ప్రత్యేకత్రాల సమయంలో ప్రొఫెసర్ రూపచంద్‌పాల్‌కు ఈ విషయం తెలియ జేస్తూ, అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి ఇంతవరకు 30 కోట్ల రూపాయల రెండు కిస్తీలు అభించాయనీ, ద్రవ్యనిధిలో చేసుకున్న ఒప్పందం మేరకు 1982 జూన్ 30 న తేదీ నాటికి 90 కోట్ల రూపాయలు, 1982 జూన్ నాటికి మొత్తం 2700 కోట్ల రూపాయలు తీసుకోనవచ్చునని మిగిలిన భాగం 1983 జూన్ తర్వాత లభిస్తుందని తెలిపారు.

ద్రవ్యనిధి ప్రతినిధి వర్గం ఒకటి పలుదేశాలలో పర్యటించిందనీ, వారితో వివిధ విషయాలపై విస్తృతంగా చర్చలు జరిగాయనీ, ఈ విధంగా చర్చలు జరగడమన్నది సాధారణమైన విషయమైనప్పటికీ వారి సూచించిన సలహాలన్నిటినీ పాటించాల్సిన అవసరం లేదని శ్రీ ముఖర్జీ అన్నారు.

1982—83 సంవత్సరం బడ్జెట్‌ను ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ శనివారం సాయంత్రం 5 గంటలకు లోక్‌సభకు సమర్పిస్తారు.

లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశమవుతుంది. ప్రశ్నోత్తరాల సమయం వుండదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ 5 లోపల పూర్తి కావలసి వుంటుంది.

కేంద్ర మంత్రిమండలి బడ్జెట్‌ను ఆమోదించడానికి సాయంత్రం 4 గంటలకు సమావేశంకాగలదని తెలుస్తోంది.

బడ్జెట్ గురించి సాయంత్రం 6.30 నుండి ఇంగ్లీషులోనూ 6-45 నుండి హిందీలోనూ రేడియోలో బులెటిన్‌లు ప్రసారం అవుతాయి. ఢిల్లీ దూరదర్శన్ కేంద్రంకూడా బడ్జెట్ బులెటిన్‌లను ప్రసారం చేస్తుంది. మొదటిసారిగా ఇప్పుడు దేశమంతటా ఒకేసారి దూరదర్శన్‌లో బడ్జెట్ వార్తలు వస్తాయి. కలకత్తా, అహ్మదాబాద్‌లకు ఆపుల ఉపగ్రహం ద్వారాను, మద్రాసు, బొంబాయి, జలంధర్ కేంద్రాలకు తంతి తపాలా మైక్రోవేవ్ ద్వారానూ ప్రసారం చేస్తారు.



చమురు ధరలు తగ్గింపు తప్పదు

లండన్, ఫిబ్రవరి 26:

ఒపెక్ దేశాల ఒత్తిడికి లోనై సౌదీ అరేబియా తన చమురు ఉత్పత్తిని ఒక వేళ తగ్గించినా ఈ దేశాలు తమ చమురు ధరలను తగ్గించక తప్పని పరిస్థితి త్వరలో ఏర్పడబోగలదని నమాన కంపెనీలు భావిస్తున్నాయి. సటన ఉత్పత్తి అధికంగా వుండటమే దీనికు కారణం.

ఒపెక్ దేశాలు వచ్చేనెల ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉత్పత్తిలో కోత విధించే విషయం, పరిశీలించాలని అనుకుంటున్నాయి. ఆ తరువాత ఒపెక్ ధరలను దాదాపు రెండు డాలర్ల మేరకు తగ్గించే విషయాన్ని కూడ ఈ దేశాలు ఆలోచించవచ్చునని, ఒపెక్ దేశాల మధ్య ఈ విషయమై ఏకాభిప్రాయం అంటూ ప్రస్తుతం లేదనీ నమాన కంపెనీలు భావిస్తున్నాయి. సటన ఉత్పత్తి అధికంగా అభివృద్ధి అవుతున్నారు.

సౌదీ అరేబియాలో అయారయ్యే చౌకైన సూర్యకాంతి రకం క్రూడాయిల్ ఒపెక్ దేశాలు నిర్ణయించిన కాంట్రాక్టు ధరను అనుసరించి బ్రెంట్‌కు దాదాపు 34 డాలర్లు. అయితే కాంట్రాక్టులో నిమిత్తం లేని సందర్భాలలో, అంటే ఆపిరంగ మార్కెట్‌లో ఇదే సౌదీ ధర 30 డాలర్లు కన్న తక్కువగా ఉంది.

ఇంధనం పొదుపు వల్లనూ, బొగ్గు వాడకాన్ని ఎక్కువ చేయటం వల్లనూ ఒపెక్ దేశాలలో తయారవుతున్న మండి సౌదీకు గిరాకీ విపరీతంగా తగ్గిపోతున్నది.

1979 తరవాత ఒపెక్ దేశాల చమురు గిరాకీ అంతగా పడిపోవటం అదే ప్రథమం. క్రితంసేటు ఒపెక్ దేశాల నుండి వివిధ దేశాలు సగటున రోజుకు 225 లక్షల బారెల్ చొప్పున కొనుగోలు చేశాయి.

ఎమ్మెస్సై ప్రభుత్వోద్యోగి 27సం.లు వుండి 5 అడుగుల 9 అంగుళాల ఎత్తు గల అందమైన అమ్మాయికి 19 సం.ల లోపు వయస్సు గల అందమైన అబ్బాయి కావలెను. ఫోటో పంపగలరు. బాక్స్ నెం. 603, ఆంధ్రపత్రిక, విజయవాడ.

★ ★ ★

హిందీ మీడియంలో బియ్యే ప్యాసయిన 25సం. కాయస్థ నగ్రేతరులైన అమ్మాయికి వధువుకు వరుడు కావలెను. శాఖ పట్టింపు లేదు. యస్.వి. సత్యనారాయణ, రిటైర్డు పోస్టు మాస్టర్, జయపురం ఒరిస్సా 464001.

అవనిగడ్డ సబ్ జైలు

టెండరు నోటీసు

అవనిగడ్డ సబ్ జైలులో ఉండే ఖైదీలకు 1982—83 సంవత్సరములోరోజు వారీ రేషనులను సప్లయి చేయుటకు 8.3.82 వతేదీ సాయంత్రము 5 గంటలలోగా సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములు అవనిగడ్డ సబ్ జైలు సూపరింటెండెంట్ వారి కార్యాలయమందు పనివేళలు వేళలలో పనిచేయుదినములలో పొందవచ్చును.

సూపరింటెండెంటు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంవద్ద బ్రహ్మపురములో పైల్ ఫౌండేషన్ [Pile foundation] ఏర్పాటు చేయుటకై లగిసలగలికి చెందిన అమోదిత కాంట్రాక్టర్లు నుండి దరఖాస్తులు చీఫ్ ఇంజనీర్, డ్రై డాక్, 9 డబ్లు. యస్. డి. ఏరియా, విశాఖపట్నం—530008 చే తేది 4.3.1982 నాటికి కోరబడుచున్నవి. పని సుమారు విలువ 22.00 లక్షలు. టెండరుతో పాటు ధరావత్తు సొమ్మును ఎడ్వుట మినహాయించి బడినది. ఇతర వివరాలకు తేది 24.2.82 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 683 (1424) 81

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ & పవర్ డిపార్టుమెంటు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, ఐ&పిడి, సెంట్రల్ మెకానికల్ యూనిట్
కైరతాబాద్ హైదరాబాద్—500004

టెండరు రద్దు

టెండరు నోటీసు నెం. CMU—5/81—82 ను ఇందుమూలముగా రద్దు పర్చబడినది.

సి. ఎస్. ఎస్. రెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఐ&పిడి
సెంట్రల్ మెకానికల్ యూనిట్
హైదరాబాద్—4

DIPR No. 394/C2/Advt-II/82

పి. చింతకుంటలో పశువుల సంపిణీ

సంగ్యాల, ఫిబ్రవరి 26

ఆళ్లగడ్డ ఎం. వి. నగర్ పంచాయితీ సమితి లోని పి. చింతకుంట్ల గ్రామంలో 50 మంది హరిజన బలహీనవర్గాల వారికి బలిసిన వర్షాల దినోత్సవం ఇటీవల జరుపు కొన్న సందర్భంగా సమితి అభివృద్ధి అధికారి శ్రీ పి. హుస్సేన్ సాహెబ్ రు. 1,25,000 లు విలువ చేసే పాడి పశువులను పంపిణీ చేశారు.

ఇదే పంచాయితీ సమితిలోని పడకండ్ల గ్రామస్తులకు వివిధ స్థలాలు కేటాయించారు. ఇందిర్ల నిర్మించుకొన్నవారికి ఒక్కొక్కరికి రు. 1,000 ల ప్రకారం 54 మందికి సబ్సిడీని సమితి అధ్యక్షుడు శ్రీ సి. పుల్లారెడ్డి పంపిణీ చేశారు.

ఉచితనేత్ర చికిత్సాశిబిరం

నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. గుప్తా అధ్వర్యాన లయన్స్ క్లబ్ గత 15వ తేదీనుంచి 21వ తేదీ వరకు ఉచిత నేత్ర చికిత్స యస్. పి. జి. కాంపౌండులోని సెంట్ వెర్బర్స్ మిషన్ హాస్పిటల్‌లో నిర్వహించింది.

కంటిరోగులు 800 దాకా హాజరయ్యారు. కాంట్రాక్టు అవరేషన్‌నుకుగాను అందులోంచి 155 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేసి కరిబట్లలు యూనిట్ నేత్ర చికిత్స ప్రముఖ డాక్టరు లక్ష్మణ స్వామి రెడ్డి, మొబైల్ టీమ్ అస్పత్రిమెడికల్ యూనిట్ డాక్టరు గోపాల క్రిష్ణ ఆపరేషన్లు జయప్రదంగా జరిగించారు. డాక్టర్ దీరేంద్ర కుమార్ రెడ్డి చికిత్సానంతరం జాగ్రత్తలు చూశారు.

స్థానిక శ్రీ సత్యసాయి సేవాసమితి, వారు, ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు, యస్. ఎస్. ఎస్. కార్యకర్తలు సేవ చేశారు. కళ్లద్దాలు బహుకరణ నూనెపల్లి లైన్ మిల్స్ యజమాని శ్రీ కత్తి చిన అన్నయ్య ఉచితంగా రోగులకు పంచి పెట్టారు.

ఈ ఉచిత నేత్ర చికిత్సా కార్యక్రమం అన్ని విధాల జయప్రదం అవటానికి గాను దాదాపు రు. 35,000 లు ఖర్చు అయిందని అధ్యక్షుడు శ్రీ ఎం.ఏ. గుప్తా తెలిపారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

లక్ష్మీకొడుకుల అనుబంధం — శాంతి, అలంకార్, మీరా, విజయ్. నట్రం 70, శ్రీదేవి, కోనార్క్ 70.
బంగారుకొడుకు — సుజర్యన్ 35, రాజేశ్వర్
పంతులమ్మ — సంధ్య 35, ఏడిధర్మం
ఏది న్యాయం ? — సుజర్యన్ 70
వంశగౌరవం — వెంకటేశ 70, పారడైజ్
భలేకాపురం —సంధ్య 70, అజంతా, సుధారస్వప్నం — సంగం
ఏడంతస్తుల మేడ — శేష్మహాల్
ప్రేమాభిషేకం — దేవి 70
వాయుదూతగారబ్బాయి — అప్సర
మనవూరిపాండవులు — శ్రీలక్ష్మీ టాకీస్
వండే గండెలు —అంజలి, తారకరామా
నిప్పులాంటి మనిషి — చిత్రాణి
కిరాయిరౌడీలు — రాధిక
ఇ. ఏ. ఇ. ఎల్
పక్కింటిఅమ్మాయి — శారద
రాధాకల్యాణం — సాగర్
కండిషనింపాం — నోబుల్
చట్టాలనికళ్లుతెరవు — నర్తకి
మంచోళ్లుబాబు — స్పేస్ టాకీస్

హిందీ :

ప్రేమ్‌గీత్ — మహేశ్వరి 70, పంజా, అశా
రాస్తేప్యార్‌కే — రాయల్, ప్రశాంత్, సుధా డీలక్స్, గోకుల్
ఆన్‌లోవసినాతే — సుధా 35
ప్రేమ్ జాయే ఫర్ పచ్చ నా జాయే — నవరంగ్
వక్త్‌కీదీవార్ — లత
ఆంఖోమేలకిబెలా — అశోక్
రోటీకపడా ఔర్ మకాన్ — ప్రభాత్ 70
ఎక్‌దుజేకేలియె — శ్యామ్ శ్రీరమణ 70
హీరాపేరీ — శోభన
దిల్ సోఫర్‌యాద్‌కియా — బియా
మేరీ ఆవాజ్ సునో — రామ్‌థియేటర్
నసీబా — కల్పన
లక్ష్మి — సుభాష్
జమానేకో దిఖావాహై — నర్సింగ్ 70, ఆనంద్, అంబ, ప్రభాత్ 35, నూరజహాన్.
వాస్ బంది — పద్మావతి 35,
వై అవుర్ మేరాభాయి—వెంకటరమణ 70
యే నజదీకియా — దిల్‌షాద్
శ్రద్ధాంజలి — రాధాకృష్ణ 35, సత్యప్రీ సత్యా — జగన్, మనోహర్, హత్‌కడి — విక్రాంతి, నటరాజ
ప్రొఫెసర్ ప్యారేలాల్ — జగత్
శంకర్‌శంభు — విజయ్
ధరమ్‌వీర్ — కృష్ణ్
మెరీఆవాజ్‌సునో — రామ్‌థియేటర్
ఏక్‌హిఖూల్ — ప్రకాష్

ఇంగ్లీషు :

ఐస్‌లాండ్‌కారావార్స్ — మినీ పారిస్
కమాండోస్ — రామకృష్ణ 70
ఎబిస్ — రాజాపిక్స్
సిద్ధార్థ — లైట్‌హౌస్
దట్‌మాన్ ఫ్రమ్ టోక్యో — స్కై లైన్
ది వైల్డ్‌గీస్ — పరిస్
ది లాస్ట్ వోర్డ్‌మెన్ — టవోలి
హెవన్ కెన్ వెయిట్ — స్టెర్లింగ్
ది చాంప్ — లిబర్టీ
గాడ్ ఫాదర్ — ప్లాజా.
థండర్‌బాల్ — అమరావతి 70
టార్జాన్ ది ఏప్‌మాన్— కీర్తి
ది 36త్ చాంబర్ ఆఫ్ షాలిన్ — సంతోష్ 70
బార్‌సిట్ — సప్న 35
ది బ్యూలాగూన్ — పరమేశ్వరి
దిజంగిల్‌బుక్ — సంగీత్ 70
కింగ్ ఆఫ్ ది స్క్వేర్ రింగ్ — డ్రీంలాండ్
ది ఫ్రెంచ్ ప్లాట్ ఆఫ్ దాన్‌పుమాంచు — శ్రీనివాస 35

ఉదయం సినిమాలు

తెలుగు :

లక్ష్మీకొడుకుల అనుబంధం — విక్రాంతి
అభినందేఘనుడు — సుధాకర్
పూజాఫలం — శ్రీదేవి 35
జగనాథిస్తా — కల్పన
చిల్డ్రన్‌కొట్టా
పొట్టమ్మ — వెంకటరమణ 70
మంగోడులపు — నటరాజ
ఏది ధర్మం ఏది న్యాయం? — పారడైజ్
వంశగౌరవం — అత
భలేకాపురం — అమరావతి 70
రాధాకల్యాణం — అంబిక, శాంతి.
శ్వేతకటాక్షం—సుజర్యన్ 70, అజంతా
భక్తి విజయం — సంగం, రాజేశ్వర్
పాండవనవనాం — వెంకటేశ 70
మంచివాళ్లకు మంచివాడు - దేవి 70
చట్టంతోచెలగాటం — సంధ్య 35
వాగ్దానం — శ్రీలక్ష్మీ టాకీస్
శ్రీ ఆంజనేయచరిత్ర — అంబ 70
కాంభోజరాజకథ — సంధ్య 70
కెప్టెన్ కృష్ణ — ప్రభాత్ 70
జ్వాల — బసంత్
వెలుగునీడలు — సుభాష్
అమరదీపం — రాజాపిక్స్
అగ్నిపిడుగు — సుజర్యన్ 35
అరేబియా 40దొంగలు — కిషోర్

హిందీ :

సరస్వతీచంద్ర — ప్రభాత్ 35.
దోఝన్ — లిబర్టీ
యుహాది — జుబ్లీ
శ్రద్ధాంజలి — ప్రశాంత్
ఎస్ ఈవెనింగ్ బన్ పారిస్ — షహీన్
ఆర్మాన్ — నవ్య 35
అపి స్తా అపిస్తా — ఫరీహన్ 70
బొంబై 405మైల్స్ — ఆనంద్
పాయల్ కీంకార్ — దిల్‌షాద్
యేనజదీకియా — సంగీత్ 70
గులాబిబెగంబాషా — లోక్
దిల్‌ఏక్‌సుందర్ — నవరంగ్

ఇంగ్లీషు :

సెవన్‌నైట్‌ఇన్‌జపాన్ — సంగీత్
మిస్టర్ పెబ్బిస్టిక్ — పరమేశ్వరి

తమిళం :

మీండుమ్ కోకిల — టవోలి
స్కై లైన్
కాశియాత్ర — ప్లాజా

చిన్న కోడూరులో కూరగాయల మార్కెట్‌కు ప్రారంభోత్సవం

సిద్దిపేట, ఫిబ్రవరి 26:

సిద్దిపేట తాలూకా చిన్న కోడూరు గ్రామంలో కూరగాయల మార్కెట్‌కు పశువుల సంతకు సిద్దిపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. బుచ్చిరాములు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి హరిజన కాలనీ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామ సర్పంచ్ శ్రీ కె. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ పశువుల సంత ప్రతి మంగళవారం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయితీకి భవన నిర్మాణం చేయాలని హరిజన కాలనీ నిర్మించాలని సమితి అధ్యక్షుని ఆయన కోరారు. ఉప సర్పంచ్ శ్రీ గణపతి వందన సమర్పణ చేశారు.

★ నలుసంత బంగారం కోసం

అక్షరాల ఎనభై ఒక్క రూపాయల విలువయిన బంగారం కోసం పదేండ్ల బాలుడిని అపహరించి, దారుణంగా చంపివేసిన ఉదంతం ఖంగ్‌లులో జరిగింది.

పోలీసుల కథనం ప్రకారం పాడుగు వీరాధనరావు అనే వ్యక్తి బొప్పా వెంకటస్వామి అనే వైద్యుని ఇంటి ప్రక్కన నివశిస్తున్నాడు. ఫిబ్రవరి 21న వీరాధనరావు వెంకటస్వామి పదేండ్ల కొడుకు పూర్ణచంద్రరావును అపహరించుకొని పోయాడు. వీరాధనరావు పూర్ణచంద్రరావును పల్లపాడు గ్రామానికి తీసుకొని వెళ్లి గొంతు నులిమి చంపి పారవేశాడు. పూర్ణచంద్రరావు చెవిరింగులను పూడిచేసి వాటిని 81 రూపాయలకు అమ్మివేశాడు.

పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. పట్టణంలో అపహరణలు, హత్యలు ఎక్కువ కావడంతో ప్రజలు తమ పిల్లలని పాఠశాలలకు పంపడానికి భయపడుతున్నట్లు సమాచార భారతి విలేకరి వ్రాస్తున్నారు.

★ దారి మార్చిన ఏరు

మధురై జిల్లాలోని పంయులా దుంపరాయి సమీపంలో ఒకవాగు తన దారి మార్చింది. దీనితో ఒక గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కొట్టుకొని పోయింది. ఎప్పుడూ ఆ గ్రామ ప్రజలు వెళ్లడానికి అవసరమైన సామాగ్రులను రవాణా చేసుకోడానికి రోడ్డు లేదు. తమిళనాడు స్థానికస్వపరిపాలనా శాఖమంత్రి స్వయంగా వెళ్లి వాగు చేసిన నిర్వకాన్ని పరిశీలించి వచ్చారు. ఖర్చుకు 1.60 కక్షల రూపాయల అర్థంతో కొత్తరోడ్డు వేయాలనుకొంటున్నారు

రాడికల్ విద్యార్థి యూనియన్ ఖండన

హైదరాబాద్ ఫిబ్రవరి 26

కరీంనగర్‌చెల్లా ఖిల వనపట్ల గ్రామంలో ఎన్‌కౌంటర్లపేరుతో సి. పి. ఐ.(ఎం.ఎల్) పీపుల్స్‌వార్‌కు చెందిన బయ్యన్న దేవేందర్ రెడ్డిని పోలీసులు చంపడాన్ని ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి యూనియన్ జంటనగరాలశాఖ ఒక ప్రకటనలో ఖండించింది. దేవేందర్ రెడ్డి వ్యక్తులపై న్యాయ విచారణ జరుపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దేవేందర్ రెడ్డి వ్యక్తిని నిరసనగా రాడికల్ విద్యార్థి యూనియన్ సిలబస్సు పునర్వ్యవస్థీకరించుకుని ఉన్నతవిద్యా విద్యార్థులు అరణంలోని విద్యార్థులు తరగతులను అభ్యసించాలని ప్రజాస్వామ్య విద్యార్థి యూనియన్ వారు కూడా బహిష్కరించారు.

III అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టు

మద్రాసు

O S No. 7706 of 1981

అలవాల రామయ్య చెట్టి
(ప్రొప్రయిటర్ రామయ్యచెట్టి & కో—వాడి ఎర్పస్
కొండూరు రమణరాజు మరి ఇద్దరు — ప్రతివాదులు.

To కొండూరు రమణరాజు,
కొండూరు కృష్ణంరాజు,
కొండూరు వెంకట సుబ్బరాజు,
లింగ సముద్రం, గ్రామం,
అనంతపురంగు పోస్టు,
రాప్తాడుతాలూకా, నెల్లూరుజిల్లా (ఏ.పి.),

మీనుంచి రు. 10,616—00 లు రాబట్టు నిమిత్తం స. పి. సి. 34 ఉత్తర్వు క్రింద పై వాది దావా వేసిఉన్నారు. మీరు వాజ్యంపడి పేటట్లుగా ఉంటే 10 రోజులలోగా హాజరయి, మీ వాదనకు అనుమతి పొందేది. లేనిపక్షం మీ పరోక్షంలో విచారణజరిపి నిర్ణయం చేయబడును. పై దావా 3.3.82 తేదీ ఉ. 11 గంటలకు వాయిదా అయివున్నది.

బి వెంకటసుబ్బయ్య
వాది తరపు న్యాయవాది.

సెంట్రల్ వాటర్ కమీషన్

325 నుండి 1000 mm వ్యాసం గల రేడియల్ 1 జంబరు స్పెక్ట్రోఫోటోమీటర్ [SPECTO ROPHOTO METER] ను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కృష్ణా గోదావరి డివిజన్, సెంట్రల్ వాటర్ కమీషన్, హౌస్. నెం. 11—4—648, ఏ. సి. గార్డ్స్, లిబర్టీ మంజిల్, హైదరాబాద్—4 [ఏ.పి.] చే తేది 8.3.82 నాడు మధ్యాహ్నం 2 గం. లకు కోరబడుచున్నవి. సరఫరా టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3 గం. లకు తెరవబడును. సమాచార మొత్తము రు. 12,000. ధరావత్తు క్రింద రు. 300ను సీలువేసిన టెండరుతోపాటు డిపాజిట్ చేయవలయును. టెండరు ఫారములు, షరతులు, నిబంధనలను తేది 25.2.82నుండి 6.3.82 వరకు రు. 5 రోజంగా చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములను పోస్టు ద్వారా పొందగోరే సందర్భంలో రు. 2.95 అదనముగా పంపబడుతుంది.

davp 539 [327] 81

కిదిరి మునిసిపాలిటీ

నెం. 20/82 ఎ1
తేది : 23—2—82

పనకటన

1982—83వ సంవత్సరపు మునిసిపల్ మార్కెట్లు, చౌకువర్గగల కొట్లు, కమీలాలు, మాంసపు అంగళ్లు జంతువధశాల, దిన, వంత మార్కెట్లు ఎగైరాలు గుత్తపై అనుభవించు హక్కు 15.3.82వ తేది సోమవారము ఉదయం 11.00 గంటలకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలము కమీషనరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని వేయబడును.

వేలములో పాల్గొనదలచిన వారు మునిసిపాలిటీలో బాకీ ఉన్న యావస్తు బాకీలను, గుత్తలు, పన్నులు ఫీజులు ఎగైరాలు 10.3.82వ తేదీలోగా చెల్లించి పత్రికా సర్టిఫికేట్ పొంది డిపాజిట్టు మొత్తము కట్టవలెను.

(సం) జి. బూసన్న
తేది : 23.2.82 కమీషనరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు కార్యాలయము, కడప

తేది : 18—2—82.

వేలం ప్రకటన

విషయం : రసాయనిక ఎరువులు—ANP 24 : 24 : 0 — 1975 సం. లో దిగుమతి అయినవి బహిరంగ వేలములో స్టాకుల విక్రయమునకు ప్రకటన.

మాచిక :—
1. No. Fert. III [2] 44^0178 dt. 7-4-80 of the D.A. [AP] Hyderabad
2. D.A 's Telegram dt. 4-7-1980.
3. No. Fert. III [2] 4420/78 dt. 17-9-80 of the Director of Agricu ture [A.P] Hyderabad.
4. No. Fert. III,2) 2920/80 dt 14-5-81 of Director of Agriculture [A.P.] Hyderabad.
5. D. O. Lr. No. Fert. III [1] 2920/20 dt. 14-12-81 of the Dieector of Agriculture [A.P.] Hyderabad.

పైన తెలియజేసిన రిఫరెన్సులో జారీ చేసిన ఉత్తర్వులను పురస్కరించుకొని 1975 సం.లో స్వీకరించిన ఈ దిగువ తెలియజేసిన ANP 24 : 24 : 0 రసాయనిక ఎరువుల నిలువలను ఈ దిగువ తెలిపిన వ్యవసాయ డిపోల వద్ద బహిరంగ వేలములో విక్రయించబడునని తెలియచేయబడింది. ప్రతిడిపోకు ఎన్నారంగా తెలుపబడిన తేదీలలో, ప్రదేశములలో సాయంత్రము వాలుగు గంటలకు వేలము నిర్వహించబడును. ఆసక్తిగల పాటదారులు సలువలను అప్పటి పని రోజులలోపు ఆఫీసు పనివేళలో ఆయా వ్యవసాయ డిపోల వద్ద పరీక్షించుకొని ఈ క్రింది అనుబంధంలో తెలిపిన విధముగా ధరావత్తును చెల్లించవలెను.

వ. నెం.	వ్యవసాయ డిపో పేరు	వేలము ఏయే సరుకు పరిమాణం mts kgs	వేలములకు ముందు చెల్లించవలసిన ధరావత్తు	వేలము తేది	వేలము రికార్డులు స్థలము
1.	వ్యవసాయ డిపో కమలాపురం	37.421	రూ. 3,000	15.3.82	కమలాపురం స్టాకు నిలువచేసిన గడ్డివాము వద్ద

వేలము నిబంధనలు

1. ఆసక్తి గల పాటదారులు పైన [4]వ కాలములో తెలియజేసిన మొత్తమును, ధరావత్తుగా వేలమునకు ముందుగా వారిని వేలములో పాల్గొనుటకు అర్హులుగా ప్రకటించినపుడు డిపాజిట్ చేయవలెను. విజయము లభించని పాటదారులకు ఈ మొత్తములు అదేరోజు వేలము పూర్తి అయిన వెంటనే తిరిగి ఇవ్వబడును.
2. విజయము లభించిన పాటదారుని డిపాజిట్ మొత్తము పాట మొత్తమునకు జమచేసికొనబడును.
3. విజయము లభించిన పాటదారుడు, వేలము పూర్తి అయిన వెంటనే పాట మొత్తములో 50% చెల్లించవలెను. మిగతా 50% కడపజిల్లా కలెక్టరు వారి నుండి పాట అమోదించినట్లు పత్రమానబడిన వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు కడప వారు తెలియచేసిన 7 రోజులలోగా చెల్లించవలెను.
4. వేలము అమ్మకమును కడప జిల్లాకలెక్టరువారు ధృవీకరించవలెను. అమ్మకమును కడప జిల్లాకలెక్టరు వారు అమోదించినట్లయితే పాటదారుడు చెల్లించిన మొత్తం వాపసు ఇవ్వబడును.
5. హెచ్చు పాటదారుడు పైన [11]వ పేరులో తెలియచేసిన నిర్ణీత కాలములోగా 50% సొమ్మును జమ చేయలేకపోతే వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు సరఫరా అమ్మకమును రద్దుపరచి తిరిగి అమ్మకము జరిపించుటకు అధికారము కలిగి ఉంటారు. పాటదారుడు చెల్లించిన 50% శాతము సొమ్ము భుక్తపరచుకోబడును.
6. ఏ పాటనైనను ఏ కారణము చూపకుండా అనర్హము చేయుటకు లేదా వేలము వాయిదా వేయుటకు వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు వారికి హక్కు కలదు.
7. అర్హత లభించిన పాటదారుడు అదేరోజులో గల రేట్లను అనుసరించి పాట మొత్తమునకు అమ్మకమునను చెల్లించవలెను.
8. నిల్వలను యథాతథ స్థితిలో ఉన్నది ఉన్నట్లు వేలము వేయబడును.
9. అభిరు చెల్లింపు మరియు అమ్మకమునను చెల్లించిన తరువాత 3 రోజులలోగా డిపార్టుమెంటు వారి గోదామును నుండి నిల్వలను తరలించుకొని పోవలెను. లేనియెడల గోదామును అద్దె మరియు వాచ్‌మన్ వేతనమును పాటదారు భరించవలసి ఉండును.
10. ఆసక్తి గల పాటదారులు డిపార్టుమెంటు గిడ్డంగులలో పైన తెలిపిన అన్ని పని రోజులలోనూ ఆఫీసు పని వేళల్లో ఆయా వ్యవసాయ అధికారులను [గోదాము] ముందుగా సంప్రదించి నిల్వలను పరీక్షించుకోవలెను.
11. విజయము లభించిన పాటదారుడు అతని పేరును పాట కట్టవేసిన వెంటనే తాను సరఫరా ఎరువులను మీమ్మట ఏ అవరణములో నిల్వచేయబడినది తెలియచేస్తూ ఒక పత్రంద్వారా వెంటనే వ్రాసి ఇవ్వవలెను. మరియు F.C.O. చట్టము 1957 ను అనుసరించి వారికి సంబంధించిన రిజిస్ట్రేషను లారీ కాగితములనుంచి రిజిస్ట్రేషను సర్టిఫికేటును స్టాకులను కస్టడ ప్రదేశముల నుంచి తరలించుటకు వీలుగా లేనిస్తారు.

యం శంకరయ్య
వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు,
కడప.

DIPR No. 394/Advt/C2/82

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం — ట్రాన్స్‌పోర్ట్ (ఆర్ & బి) డిపార్ట్‌మెంట్

No. A 2/Tolls/4906/82 తేది: 10—2—82.

అమ్మకపు ప్రకటన నెం. 1

1982-83 సం॥నందు కొత్త హైదరాబాద్ - కరీంనగర్ చందా డైవర్షన్ రోడ్‌పై కి.మీ. 5/0 వద్ద మొహిదిమడ నదికి అడ్డముగా గల వంతెనవద్ద టోల్సు వసూలు చేసుకొను గుత్త యొక్క అమ్మకం ప్రకటన

రోడ్లు, మరియు భవనములు, ప్రత్యేక విభాగం, కరీంనగర్ యొక్క పరిధిలో గల కరీంనగర్ జిల్లాలోని లోపాదిగల తెలిపిన వంతెన టోలు స్పేస్ ఎద్ద 1—4—1982 నుండి 31—3—1983 ఆర్థిక సంవత్సరములో టోల్సును వసూలు చేసికొను హక్కును 1851 ఇండియన్ టోల్సు చట్టం కేంద్ర చట్టం నెం. 8/1851 యొక్క 9వ సెక్షన్‌లోని సబ్‌సెక్షన్ [1] ప్రకారం మరియు ఇండియన్ టోల్స్ నిబంధనలు ఆంధ్రప్రదేశ్ ఎక్సటెన్షను అండ్ అమెండ్మెంట్ యాక్టు 1975 యొక్క 2వ సెక్షన్ ప్రకారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ అండ్ బి, స్పెషల్ డివిజన్, కరీంనగర్ వారిచే వారి కార్యాలయపు ఆవరణలో, సూచించిన పద్ధతిలో ప్రచురించిన ప్రకారం 11—3—1982 నాడు ఉదయం 11 గం. లకు బహిరంగ వేలం ద్వారా అమ్మకమగును. నిబంధనలను టోలు రేట్లు కూడా సూచించిన అవ్యక్తిగల పాటదారులు వంతెనకు ఎదురుగా చూపిన మొత్తమునకు మోతాదులో సర్టిఫికేటును దాఖలుపర్చవలెను. సదరు మోతాదు సర్టిఫికేటు మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటులను వేలం నిర్వహించు అధికారికి ధరావత్తు సొమ్ము రు. 1000 లను రోజంలో సహా దాఖలు పర్చవలెను.

2. అమ్మకం మరియు గుత్తనకు సంబంధించిన నిబంధనలను పైన చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ అండ్ బి] స్పెషల్ డివిజన్, కరీంనగర్ వారి నుండి వారి కార్యాలయం పని చేయు రోజులలో ఆఫీసు వేళల యందు రు. 10.50 (అక్షరాల పది రూపాయలు ఏబది పైసలు మాత్రం) లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్ అండ్ బి] స్పెషల్ డివిజన్, కరీంనగర్ వారిపేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క సబ్ ట్రజరీ, లేదా ట్రజరీనందు చెల్లించి పొందవచ్చును. ఈ నిమ్మ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తగిన విధముగా తెలియజేయబడును.

Head of account:- "882 Cash Remittance and adjustment between Officer rendering accounts to the same Accountant General, Andhra Fradesh· III — Other Remittances' amount towards the conditions of 'ale and Lease of Bridge across river Mohidimada in K.M. 5/0 of new Hyderabad Karimnagar Chanda Diversion Road.

3. వేలం నిర్వహించు అధికారి పాటను అంగీకరించిన వెంటనే పాచ్చ పాటదారుడు అమ్మకం ఉత్తర్వు ఆగిన అధికారి యొక్క నిర్ధారణకు పంపబడినపుడు నిబంధనల సంతృప్తిపర్చడానికి సెక్యూరిటీ డిపాజిట్ క్రింద ఒకనెల అద్దె మొత్తాని మరియు ఆగిన అధికారిచే అమ్మకం జరుపబడిన తర్వాత మరొకనెల అద్దెను చెల్లించవలెను.

క్రమ సంఖ్య	వంతెన పేరు	అవసరమైన మొత్తము	వేలం జరుగు తేదీ & సమయం	వేలం జరుగు స్థలం	ధరావత్తు	వేలం నిర్వహించు అధికారి యొక్క హోదా	ప్రారంభ వేలం
1	2	3	4	5	6	7	8
1.	కరీంనగర్‌బిల్లా కొత్త హైదరాబాద్ కరీంనగర్ చందా డైవర్షన్ రోడ్డు యొక్క కి. మీ. 5/0వద్దగల మొహిదిమడనదికి అడ్డంగా వున్న వంతెన.	రు. 100000	11.3.82 ఉ.11 గం. లకు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్&బి] స్పెషల్‌డివిజన్ కరీంనగర్ వారి కార్యాలయం	రు. 1000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్&బి] స్పెషల్ డివిజన్ కరీంనగర్	రు. 1000000

టోల్సు వసూలునకు షెడ్యూలు

[ప్రతి వాహనమునకు విధించవలసిన టోల్సు వివరాలు లూప్ క్రింద యివ్వబడినవి]

క్రమ నెం.	వాహనం తరగతి	టోలు రేటు
1.	మోటారు సైకిల్ లేదా స్కూటర్	0.50
2.	ఆటోరిక్షా, మూడుచక్రాల వాహనము లేదా ట్రాక్టర్	1.00
3.	కారు, టాక్సీ, లేదా జీప్	2.00
4.	స్టేషన్ వ్యాగన్, లేదా వ్యాను	3.00
5.	బస్	5.00
6.	లారీ లేదా ఏదేని భారీవాహనం	5.00

గమనిక:—1. పైన వివరించిన వాహనమునకు ఏవైన ట్రయంలరు తగిలించబడినప్పుడు పైచార్జీను రెండింతలు వసూలు చేయవలెను.
2. ఏదైన ఒకవాహనం రోజునకు ఒకసారి కంటే ఎక్కువసార్లు ప్రయాణం చేయునపుడు పై రేట్లుపై 1½ రెట్లు వసూలు చేయుటకు వీలు కల్గించబడింది.
3. ఏ కారణం చేనైనా వాహనాల రద్దీ తగ్గిన పక్షంలో పాటదారునికి నష్టం వచ్చిన పక్షంలో లూప్ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.
4. ప్రభుత్వ వాహనాలు, లేదా డిప్లమాటిక్ వాహనాలు అని వ్రాయబడిన వాహనాలకు పైన చెప్పిన రుసుములు వసూలు చేయకూడదు.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి)
స్పెషల్ డివిజన్, కరీంనగర్.

DIPR No. 324/Advt/C2/82

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ వెల్ ఫేర్ వారి కార్యాలయం

హెచ్. నం. 5—8—591, కందాల కాంప్లెక్స్,
అబిడ్స్, హైదరాబాద్—500001.

ఆర్. సి. నెం. 15615/81—జి. 8 [2] తేది : 15—2—82

నోటిఫికేషన్

ప్రభుత్వమరియు యూనివర్సిటీ పరీక్షలన్నింటి స్థాయిలో అనగా ఎస్. ఎస్. సి ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల స్థాయిలో షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకు లాభం చేకూర్చుటానికి ప్రోత్సాహకరమైన స్కాలర్‌షిప్‌ల ఇవ్వడంపంటి ఒక క్రొత్త పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టింది. ఇది 1980—81 నుండి అమలు పరచబడి 1979—80 విదా సం. వాండి ఒక్కొక్క విద్యా సంవత్సరానికి ఒకే మొత్తంగా ఈ క్రింది రేటు ప్రకారం ఇవ్వబడుతాయి. 1979—80 మరియు 1980—81 విదా సం. రంలో జరిగిన పబ్లిక్ యూనివర్సిటి పరీక్షలలో 10కి మించిన స్థానములు [RANKS] పొందిన పైన తెలుపబడిన విద్యార్థులనుండి ప్రోత్సాహకరమైన స్కాలర్‌షిప్ ఇవ్వుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులతో మార్కుల మెమొరాండం, కులం, నివాస సర్టిఫికేటు, బోనఫైడ్ సర్టిఫికేటులు, డిగ్రీ సర్టిఫికేటులు జతపరిచి సంస్థల అధికారుల ద్వారా ఆయా జిల్లా గిరిజన సంక్షేమ అధికారులకు మరియు

కడప రంగస్థల వృత్తి కళాకారులకు ఇళ్ళస్థలాలపట్టాలకై జమున విజ్ఞప్తి

కడప, ఫిబ్రవరి 26:

పట్టణంలోని రంగస్థల వృత్తి కళాకారులకు ఇళ్ళస్థలాల పట్టాలు ఇవ్వాలని, వారి కోసం ఒక కాలనీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి జమున కలక్టరు శ్రీ కె. బంగర్ కవిజప్తి చేశారు. ఇక్కడ జరిగిన రంగస్థల వృత్తి కారుల సమాఖ్య జిల్లా శాఖ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆమె పైవిధంగా కోరారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని రంగస్థల వృత్తి కళాకారులకు ఇళ్ళస్థలాల పట్టాలు, వృద్ధాప్య పింఛనులు ఇప్పించేందుకు సమాఖ్య కృషి చేస్తున్నదన్నారు. ఇప్పటివరకు 20 మంది కళాకారులకు వృద్ధాప్య పింఛనులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. వాపిక్కున్న నెలసరి పింఛనును రు. 25 నుండి రు. 50 కి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మార్చి మాసాంతానికి ఈ పింఛను పెంచబడుతుందన్నారు.

కలెక్టరు శ్రీ కె. బంగర్ ప్రసంగిస్తూ సాంప్రదాయ కళలైన వీధి నాటకం, తోలుబొమ్మలాట కళలను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఉద్బోధించారు. సమాఖ్య జిల్లా శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన వీధి నాటకాన్ని ఆయన తిలకించారు. 1982—83 లో సంగీత పోటీలు కొనగలు చేసేందుకు వీధి నాటకం కళాకారులైన శ్రీ కోర్ల పెంచలయ్య, బృందానికి వెంయ్య రూపాయల గ్రాంటును ఆయన ప్రకటించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. గోపాలకృష్ణ గిళలే మాట్లాడుతూ రంగస్థలం వృత్తి కళాకారుల లేవన స్థితి గతులు మెరుగుపడటానికి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల అభివృద్ధికి మంచి భవిష్యత్తు కూడా కలదని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో కళల అభివృద్ధికి దృష్టి కేంద్రీకరించాలని, కడప జిల్లాలో కళాకారులకు సంక్షేమ పథకాలు అమలు పరచాలని రాయలసీమ ప్రాతికేయుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. గోపాల కృష్ణ కోరారు. కడప మున్సిపల్ చైర్మన్, జిల్లా సమాఖ్య సోకుడు శ్రీ మహమ్మద్ అజ్మతుల్లా మాట్లాడుతూ ఎమర్జెన్సీలోని బలహీన పర్వాలతో సమానంగా కళాకారులకు సంక్షేమ పథకాలు రూపొందించాల్సిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పారు.

అంతకుముందు పత్రికేయుల సంఘం వారు శ్రీమతి జమున సత్కరించారు. కార్యదర్శి శ్రీ ఉప్పల వెంకట్రావు అతిథులకు శాలువ కప్పి సన్మానించారు. సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కనుమూరి రామారావు తదితరులు మాట్లాడారు. జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ మునిరాజు రాజు వందన సమర్పణ చేశారు. (కం)

★ 38 భాషలు మాట్లాడే రష్యన్ ఇంజనీర్

యూజెన్ చెర్నియా పస్కీ అనే టెలిటెక్ ఇంజనీర్ 38 భాషలను అనర్గళంగా మాట్లాడుతారట. చెర్నియా పస్కీ చిన్నప్పటి నుంచే వివిధ భాషలను, మాండలికాలను నేర్చుకొనారంభించారు. ఆయనకు ఆంగ్లం, ఫ్రెంచి, జర్మన్, ఇటాలియన్ స్పానిష్, ఫినిష్ భాషలే కాకుండ సోవియట్ రిపబ్లిక్‌లలోని వివిధ మాండలికాలు భాషలుకూడ వచ్చు. ఈయన విదేశాలు రష్యా నుంచి బయటకు వెళ్లలేదు. అయితే 38 భాషలకు సంబంధించి వికసిత లక్షణాలతో, వాటి అర్థాలు తెలుసు.

★ పెళ్ళయిన ఆరో నెలకే బిడ్డ !

ప్రకాశం జిల్లాలోని పొద్దిపాడులో ఆరు నెలల క్రితం వివాహం జరిగిన ఒక యువతి ఫిబ్రవరి 4వ తేదీన ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండంటి బిడ్డనుకన్నది.

పెళ్లయిన ఆరు నెలలకే తనకు బిడ్డ పుట్టినందుకుభర్త తన శీలాన్ని శంకిస్తాడని భయపడిన ఆ యువతి (వయస్సు 18 సంవత్సరాలు) తన బిడ్డను ఫిబ్రవరి 20వ బావిలో పడేసింది. ఆ బిడ్డ ప్రాణాలుపోయాయి. బిడ్డ శవం మంగళారంవాడు బావిలో తేలినప్పుడు ఈ ఘోర కృత్యంగంగిలి బయట పడింది. గ్రామ మునసబు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

★ యింకీ జైలు జీవితం చాలు !

వెల్లూరులోని స్త్రీల జైలులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న వో 50మంది స్త్రీలు ఫిబ్రవరి 21వ తేదీన స్వర్ణోత్సవాల సందర్భంగా వచ్చిన మంత్రివర్యులకు ఏదో విన్నపం చేసుకొందామని ఆతురతతో ముందుకు వెడుతూ స్పృహ తప్పి పడిపోయింది.

తాను 14 సంవత్సరాలుగా జైలు శిక్ష అనుభవిస్తున్నానని, ఇకనయినా తనను విడుదల చేస్తే బయట ప్రపంచంలోకి పోయి బ్రతుకు తానని అనుకుంటూ తర్వాత మోర పెట్టుకొంది. అదే మొదట సంగతిని సానుభూతితో పరిశీలిస్తామని మంత్రిగారు, జైళ్ల శాఖ స్పెక్టర్ జనరల్‌తో చెప్పి పంపేశారు.

★ రాళ్ళు ఏరే యంత్రం

ఆహారం పదార్థాల నుండి రాళ్లు ఏరివేసే యంత్రాన్ని మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధన సంస్థవారు కనుగొన్నారు. ఈ యంత్రం రాళ్లనే కాకుండా గాజుముక్కలు, ఇనుప రేజులు మొదలయిన వాటిని కూడా ఏరి వేస్తుందట.

ఈ యంత్రాన్ని మామూలు మార్కెట్‌లు, పెద్ద హోటళ్లు మొదలయిన వాటిలో ఉపయోగించవచ్చునట. పట్టి గిడ్డలను ఏరడానికి కూడా ఇది ఉపయోగ పడితే బాగుంటుంది కదా.

హనుమంతరావు ఆరోపణ : శివరామరాజు ఖండన

హైదరాబాదు, ఫిబ్రవరి 26:

తాను కాంగ్రెసు [ఐ] పార్టీకి రాజీనామా ఇచ్చిన సందర్భంగా తాను ఏదో కార్పొరేషన్ పదవి ఆశించి, సఫలంకాలేని కారణంగా రాజీనామా చేసినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు [ఎం. ఎల్. సి.] చేసిన ప్రకటన పత్రికలలోచూసి ఆశ్చర్యపోయానని శ్రీ దండు శివరామరాజు [ఎం. ఎల్. సి.] అన్నారు. నేను పార్టీలో చేరినప్పుడు ఆనాటి ముఖ్యమంత్రిని లేదా పి. సి. సి. (ఐ) అధ్యక్షుని నేను ఎప్పుడూ సంప్రదించలేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అటువంటప్పుడు పదవి కోసమే తాను రాజీనామా చేసినట్లు ఆయన ఎలా అనుకుంటున్నారో ఆశ్చర్యంగా ఉన్నదని శ్రీ శివరామరాజు తెలిపారు.

కరీంనగర్‌లో సాహితీ సభ

కరీంనగర్, ఫిబ్రవరి 26:

కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖ రీడర్ డాక్టర్ ఎం. కుల శేఖరరావు ఆంధ్ర వచన వాఙ్మయం, గురించి ఉపన్యసించారు. ప్రారంభంలో ప్రిన్సిపాల్ శ్రీమతి పి. పార్వతి విద్యార్థినుల పక్షాన్నికి తమపక్షాన ముఖ్యఅతిథికి స్వాగతం చెప్పారు. కళాశాల ఆంధ్రశాఖ ఉపన్యాసకులు డాక్టర్ పాలిగొండ వీరేశలింగం ముఖ్య అతిథిని సభికులకు పరిచయం చేశారు డాక్టర్ కుల శేఖరరావు మాట్లాడుతూ స్వతంత్ర రచనలు చేయాలని, నేడు ఉభయమే లోపించటంవలన వచన రచనా రంగములో తీరని లోటు వైన దన్నారు. కుమారి సుచరిత వందన సమర్పణ చేశారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు పోలీసు ఉన్నతాధికారులతో కలసి తియించుకున్నప్పటి చిత్రం. పోలీసు డైరెక్టరుజనరల్ శ్రీ ఎం.వి. నారాయణరావు, డి.ఐ.జి. (ఇంటెలిజెన్స్) శ్రీ కె. విజయరామారావు, శ్రీ రంగయ్యనాయుడు, శ్రీ జి.సి. నల్గానా, శ్రీ శ్రీనివాసరావు కూడా చిత్రంలో ఉన్నారు.

మారుమూలలకు వ్యాపిస్తున్న ఆర్. ఎస్. ఎస్. కార్యక్రమాలు

నిజామాబాద్, ఫిబ్రవరి 26:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యక్రమాలు నేడు దేశంలో నలుమూలలకు వ్యాపించాయని ఆర్. ఎస్. ఎస్. అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేంద్రసింగ్ తెలియ జేశారు.

నిజామాబాద్ జిల్లా శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా కలెక్టర్ పైదా నంలో జరిగిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ సంఘ్ ప్రచారం చేసే హిందూ రాష్ట్రం, హిందూ భవన ఆనాటివి కాదని కన్నివేల సంవత్సరాలకు పూర్వం కూడా భారతదేశానికి హిందూ స్థాన్ అనేపేరు ఉన్నదనీ, ముస్లిం కవి శ్రీ ఇక్బాల్ కూడా "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా" అని గానం చేసలని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కూడా సంఘంలోని మొట్టమొదటి కార్యక్రమం క్రమశిక్షణ గురించి చెప్తేస్తున్నారనీ, క్రమశిక్షణ వలన దేశ సమైక్యత, సేవాభావం పెరుగుతుందని ఆయన ఉద్బోధించారు.

భారతదేశం బలంగా, శక్తివంతంగా రూపొందుతేనే ప్రపంచ దేశాలు మనం స్నేహహస్తం చూపుతాయనీ, అరబ్ దేశాల నుండి ప్రతి మాసం కోట్లాది రూపాయలు మన దేశానికి తరలి వస్తున్నాయనీ, డబ్బు ఎంతో హిందువులను ముస్లింలుగా మారుతున్నారనీ, కానీ దారిద్ర్యంతో అగ్గిపోతున్న ముస్లింలను మాత్రం ఈ పెద్దలు పట్టించుకోవడం లేదనీ ఆయన విమర్శించారు.

మీనాక్షిపురంలో 1200 మంది హరిజనులను ఇస్లాం మతం పుచ్చుకునే టట్లు చేసి దేశ విభజన కారకులై చిన్నాలాంటి పేర్లు పెడుతున్నారని శ్రీ సింగ్ విమర్శించారు.

హిందువుల సంఖ్య తగ్గి, ముస్లింల సంఖ్య హెచ్చితే ఈ దేశం విపత్కర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఏ పనిలేని నిరుద్యోగులు సినిమాలు చూసి నవలలు చదివి హింసా ప్రవృత్తుల అలవర్చుకుంటున్నారనీ, నేడు ఉత్తర ప్రదేశ్‌లో కొన్ని జిల్లాల్లో బందిపోటుల ప్రభుత్వమే నడుస్తోందనీ శ్రీ సింగ్ అన్నారు.

నిరుద్యోగాన్ని నిర్మూలించినంతకాలం దేశంలో శాంతిని స్థాపించలేమనీ, ప్రభుత్వం ఈ విషయంలో విఫలమయ్యిందనీ ఆయన విమర్శించారు.

మన దేశ ఆర్థికవ్యవస్థ కూడా చిన్నాభిన్నమై నదనీ, క్రమశిక్షణ, దేశభక్తి సేవాభావం అలవర్చుకొని దేశాన్ని సమైక్య, భావదేశంగా వుంచాలని శ్రీ సింగ్ విజ్ఞప్తి చేశారు.

తొలుత విభాగ సంచాలక శ్రీ ఎస్. ఎన్. మూర్తి పరిచయ కార్యక్రమాన్ని నడిపారు. శిబిరాధికారి శ్రీ శంకరరెడ్డి ప్రసంగించారు. సభానంతరం శిబిర కార్యవాహ శ్రీ లక్ష్మీరెడ్డి వందన సమర్పణ చేశారు. (హి. స)

మెదక్ జిల్లాలో ముడి చర్మాల సేకరణ కేంద్రాలు

మెదక్, ఫిబ్రవరి 26:

ముడి చర్మం సేకరణకై మెదక్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర చర్మ పరిశ్రమాభివృద్ధి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎస్. కె. భండార్కర్ తెలియ జేశారు.

చర్మ వస్తువుల తయారీకై సేకరణ కేంద్రాల స్థాపన విషయంలో ఈ జిల్లాను ఎన్నుకొన్నారనీ, ఈ ప్రాంతంలో సర్వే కూడా జరిపారనీ, జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రంలోనూ మన్నికల కేంద్రాలను తెరవడం ద్వారా చెప్పులు ఇతర చర్మపు తయారీ వస్తువులకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పిస్తామనీ, శిక్షణ పొందిన అభ్యర్థులు తయారు చేసిన ఉత్పత్తులను లిట్‌కాన్ కొనుగోలు చేస్తుందనీ, నంగారెడ్డిలో చెప్పులు, చర్మపు వస్తువుల తయారీలో రెండు నెలల శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ సమావేశంలో శ్రీ భండార్కర్ హామీ నిచ్చారు. (హి. స)

కేమ్లిన్ స్టేషనరీ



1931-81

ఈ కాంతిమయ స్వర్ణజయంతి సందర్భంలో . .

సాంస్కృతిక, సాహిత్య, విద్యా రంగాలలో ప్రజల ఆశయాల పరిపూర్ణతకు మేము మా ప్రయత్నాలను పునరాంకితం చేస్తున్నాము.



కేమ్లిన్ ప్రైవేట్ లిమిటెడ్
స్టేషనరీ డివిజన్ బొంబాయి-400 059.

గిరిజన సాంస్కృతిక సంఘం

హైదరాబాదు, ఫిబ్రవరి 26:

గిరిజన సాంస్కృతిక, విద్యా సంఘం గండిపేటలో సమావేశమైంది.

వేసవి సెలవులలో కొన్ని గిరిజన ప్రాంతాలలో ఒక నెల దినాంపాటు "సాంఘిక సేవ" నిర్వర్తిస్తూ ఆయాప్రాంతాలకు ప్రభుత్వం వెచ్చిస్తున్న ధన సహాయం అందుతుందా లేదా? అంటని యోచన తగు కారణాలు సేకరించి ఆయా గిరిజన ప్రాంతాలలో విద్యా విధానాలకు ప్రాముఖ్యం ఇచ్చి వారిని చైతన్యం చేయడమే ఈ సంఘం లక్ష్యమని తీర్మానించారు.

అనంతపురంలో టెలికమ్యూనికేషన్స్ సిబ్బంది సమాచార సంస్థను కలెక్టరు శ్రీ పి. రమాకాంత రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం.

ముద్దనూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపనకు యోచన

కడప, ఫిబ్రవరి 26:

భారత జనాభా ప్రాజెక్టు జిల్లా సలహా సంఘం సమావేశం కలెక్టరు శ్రీ కె. బంగర్ అధ్యక్షతన జరిగింది. ముద్దనూరులో ప్రజలకు వైద్య సహాయం అందడం లేదని, అందువల్ల ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది. ముద్దనూరు తాలూకాకు, సమీపానికి ప్రధాన కేంద్రం. జనాభా ప్రాజెక్టు క్రింద ఇప్పటివరకు జరిగిన ప్రగతిని ఈ సమావేశం సమీక్షించింది. [కం]

పాతబస్తీపట్ల విద్యుత్ బోర్డు అధికారుల చిన్నచూపు

హైదరాబాదు, ఫిబ్రవరి 26

నగర పురపాలక సంస్థ అధికారులు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధికారులు పాతబస్తీ పట్ల చిన్నచూపు, పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని చంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎస్. పాండురంగారావు ఒక ప్రకటనలో విమర్శించారు.

పాతబస్తీలోని గౌతులా, చత్రినాకా, కందికల్, బోయగూడ, ముర్గిపురా, ఉప్పుగూడా, లలితాబాగ్, నరహరినగర్, రవీంద్రనాయక్ నగర్‌లలో గత నాలుగు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని, దీనివలన పాతనగరంలో ప్రత్యేకించి పై ప్రాంతాలలో రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య నానాటికి పెరిగిపోతుందనీ, ఈ ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి కూడా అంతగా బాగులేకపోవడం వల్ల కూడా సైకిళ్ల మీద వెళ్లేవారు ప్రమాదానికిలోనుకావలసివస్తుందనిలయనలన్నారు.

పాతబస్తీలోని ప్రజలు ప్రత్యేకించి స్త్రీలు, పిల్లలు రాత్రి సమయాల్లో బయటకు రావడానికి బయపడుతున్నారనీ, వీధి దీపాలు వెలగకపోవడం వలన దొంగలు, సంఘ విద్రోహ శక్తులు దుర్బుద్ధిగా తమ కార్యక్రమాలు నడుపుకోవటానికి సదవకాశం ఏర్పడినదనీ, గత కొద్ది మాసాలుగా నగరం పరిసరాలలో జరిగిన దొంగతనాలు ప్రజలలో ఎంతో భయాందోళనలు సృష్టించాయనీ, అవి జరిగిన నాటినుండి ఇక్కడి ప్రజలు ఏ రాత్రి తమకు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని రాత్రులు నిద్రలేక గడుపుతున్నారని శ్రీ పాండురంగారావు తెలిపారు.

ఈ విషయాన్ని పలుమార్లు హైదరాబాదు నగరపాలక సంస్థ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చినప్పటికీ చెడిపోయిన వీధి దీపాలను మార్చడానికీ, మిర్యాలగూడ దీపాల ఏర్పాటుకు ఇప్పటివరకూ ఏలాంటి చర్యా లేకపోయిందని ఆయన ఆరోపించారు.

తక్షణమే చెడిపోయిన వీధి దీపాలను మార్చి, ముఖ్యమైన స్థలాలలో మెర్క్యురీ దీపాలను ఏర్పాటు చేయవలసిందనీ, ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆఖరు రోజు ఆఖరు రోజు ఆఖరు రోజు

నేడే ఆఖరు రోజు !

నేటి రాత్రి 7-30 గంటలకు స్టాకింగు చేసుకొనేందుకై ప్రవేశం ముగిస్తారు.

సమయం :- ఉదయం 10 గం॥ నుండి రాత్రి 7-30 గం. వరకు

ఒకటి కొని మరొకటి ఉచితముగా పొందండి

ఈ అవకాశం సూటింగ్స్, షర్టింగ్స్ మరియు శారీస్‌కు మాత్రమే.

	మార్కెట్ ధర	నిన్నటి ధర	నేటి బజారి ధర
ప్రింటింగు కేంబ్రిక్ చీరలు	రు. 52.00 (1) చీర	52.00 (2) చీరలు	48.00 (2) చీరలు
ప్యూర్ అమెరికన్ జార్జెట్ చీర	85.00 (1) చీర	85.00 (2) చీరలు	80.00 (2) చీరలు
విమల్ & గార్డెన్ మిల్స్ క్రీమ్ సిల్క్ చీర	220.00 (1) చీర	220.00 (2) చీరలు	210.00 (2) చీరలు

బాంబే డయింగ్ మిల్స్ దిండుగలేబు : రు. 4.00 ★ బాంబే డయింగ్ మిల్స్ క్లాత్ ప్రింటింగు బెడ్‌షీట్ : రు. 20.80 ★ బాంబే డయింగ్ మిల్స్ ప్లానెల్ బ్లాంకెట్ పీస్: రు. 24.80
బాంబే డయింగ్ మిల్స్ క్లాత్ ప్రింటెడ్ డబుల్ బెడ్‌షీటు : రు. 29.95

టాటా, అంబికా మిల్స్ డ్రెస్ మెటీరియల్స్	12.00 (1) మీటరు	12.00 (2) మీటర్లు	10.00 (2) మీటర్లు
కోహినూర్ టెరికాట్ షర్టింగ్ జె.కె., టి.టి.ఎస్, ఎక్స్‌రైడ్ షర్టింగు	36.00 (1) మీటరు	36.00 (2) మీటర్లు	34.00 (2) మీటర్లు

హోటల్ జయా ఇంటర్నేషనల్ 1వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాదు.

హోటల్ అప్సారా ఇంటర్నేషనల్ 2వ అంతస్తు, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్.

అఖరు రోజు అఖరు రోజు అఖరు రోజు అఖరు రోజు

నేడే ఆఖరి రోజు

ఖతాన్

అఫ్-సీజను ధరలతో కొనుటకు!

ఉరోజే యిచ్చట కొనండి

ఆంధ్రా ఎలెక్ట్రికల్ ఏజెన్సీస్

మెయిన్ బజారు, కదిరి, అనంతపురం జిల్లా.

అరీస్ బూస్-ఓ-మిల్క్ కాల్షియమ్ సప్లిమెంట్

ఈ క్రింది వాటిని మెరుగు పరుస్తుంది:
వెన్నలో కొవ్వు పదార్థం
పాల దిగుబడి
నోటికింపుతనం - లాభాలు



అరీస్ బూస్-ఓ-మిల్క్ ఈ క్రింది దినుసులతో బలపరచబడింది:

- 6 నాన్-హార్మోనల్ గాలక్టోగాగ్‌లు—పాల దిగుబడిని పెంచేందుకు; వాలటైల్ ఫ్యాటీ ఆసిడ్సు; బ్యూటిరేట్లు, ఆసిటేట్లు—వెన్నలో కొవ్వు పదార్థాన్ని పెంచేందుకు.
- ఖనిజాంశాలైన కాల్షియం, ఫాస్ఫరస్‌లు, విటమిన్ల బూస్టర్ డోసు.
- బూస్-ఓ-మిల్క్‌ను మీ పశువులకు నోటికింపుగాను, ఇష్టపడేలాను చేసే ఒక సువాసన.

శాస్త్రజ్ఞుల నిష్కర్ష :

* పంత్‌నగర్ విశ్వవిద్యాలయంలో - పాల దిగుబడిలో 18.33% పెరుగుదల.
* ఆరే మిల్క్ కాలనీలో - పాల దిగుబడిలో 16% పెరుగుదల.

డా. ఎన్. కె. శర్మ, కాలేజీ ఆఫ్ వెటరినరీ మెడిసిన్, మౌసుల్, ఇరాక్ :

"....పాలు మరింత చిక్కగాను, కొవ్వుపదార్థాలు ఎక్కువగా ఉన్నట్టుగాను కనిపించాయి.....కాచి చల్లార్చిన పాలపై మందమైన మీగడ పొర..."

అరీస్ అగ్రో-వెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్. లిమిటెడ్, పో. బాక్స్ నం. 9417, బొంబాయి 400093.

డిస్ట్రిబ్యూటర్స్ :

★ సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, చిప్పాడ వారి వీధి, భావనారాయణ స్ట్రీట్, విజయవాడ-1. (ఆం. ప్ర)

★ తిరుపతి మెడికల్ ఏజన్సీస్, ట్రంక్ రోడ్, నెల్లూరు-1. (ఆం. ప్ర)

ఆంధ్రపత్రిక

శ్రీవేంకటేశ్వర శంభుప్రసాది

సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుర్మతి నామ సం. ఫాల్గుణ శుద్ధ చవితి

1982 వ సం. ఫిబ్రవరి 27 శనివారం శుద్ధ చవితి రా. 10-28, రేవతి సా. 5-00 తే వర్జ్యం 6-57 కు.

1982 వ సం. ఫిబ్రవరి 28 ఆదివారం శుద్ధ పంచమి రా. 8 41 అశ్విని వ. 3-57 వర్జ్యం వ. 12-07 రా. 1-39 వరకు, వర్జ్యం రా. 1-05 ల 2-36 కు.

ఒరులేయవి యొనరించిన నరవరి యప్రియము తివి మనంబునకుతగు దానొరులకు పని సేయకువికి పరాయణము పరమ ధర్మపథము ల్ సుమీ.

(మహాభారతము)

శ్రీ దుర్మతి నామ సం॥ ఫాల్గుణ శుద్ధ చవితి శనివారం

నిర్యుద్ధసంధి చర్చలకు అవరోధం

కాశ్మీరుమీద పాకిస్తాన్ వైఖరి మారబోదని ఆదేశం అధ్యక్షుడు జనరల్ జియా-ఉల్-హక్ అన్నారు. భారతదేశం యొక్క విదేశాంగ కార్యదర్శి శ్రీ సాథే పాకిస్తాన్‌కి వెళ్ళటం జాయిదా వేసుకున్నారు. దీని గురించి మీ అభిప్రాయం ఏమిటి? అన్న ప్రశ్నకి సమాధానంగా జనరల్ జియా చెప్పినమాటలని రేడియో పాకిస్తాన్‌వారు తమ వార్తా ప్రసారంలో తెలియచేశారు. జెనీవాలో మానవహక్కుల సంఘం సమక్షంలో పాకిస్తాన్ ప్రతినిధి కాశ్మీరు విషయమయి మాట్లాడారు. దీనికి భారతదేశం తన అభ్యంతరం తెలిపింది. భారతదేశం యొక్క అభ్యంతరానికి సమాధానంగానే కావచ్చు పాకిస్తాన్ ప్రభుత్వంవారు ఒక ప్రకటన చేశారు. అందులోవారు తమ ప్రతినిధి వ్యాఖ్యలుచేసిన మాట నిజమేనని అంగీకరించారు కాని అవి పాకిస్తాన్ విధానానికి అనుగుణంగా ఉన్నాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, పాకిస్తాన్ ప్రభుత్వంవారు ఒక ఆరోపణ చేస్తున్నారు. జెనీవా సమావేశంలో భారతదేశం ప్రతినిధి దురుసుగా మాట్లాడారని వారు అంటున్నారు. అసలు భారతదేశం తెలిపిన అభ్యంతరానికి గాని, శ్రీ సాథే పర్యటన వాయిదాగాని జెనీవాలో జరిగిన సదస్సుతో సంబంధం లేదని పాకిస్తాన్ ప్రభుత్వంవారు వాదిస్తున్నారు. ఇస్లామాబాదులో అధికారంలో ఉన్నవారికి భారతదేశంతో స్నేహంగా ఉండటం ఇష్టంలేదని దీనంతటినీ పట్టి అనుకోవాలి. భారతదేశం—పాకిస్తాన్‌ల మధ్య సంబంధాల వెనుక కొన్నివందల సంవత్సరాల చరిత్ర ఉంది. భారతదేశంలో అన్నిరకాల వ్యక్తి స్వాతంత్ర్యాలూ కొనసాగుతున్నాయి. పాకిస్తాన్‌లో పరిస్థితి వేరు. అక్కడ అమలులో ఉన్న కొన్ని సంబంధినలు భారతదేశంలో అమలులోకి రావడం ఊహకి అందని విషయం. జనరల్ జియా-ఉల్-హక్ యొక్క ప్రభుత్వం మానవ హక్కులని గురించి మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇరాన్, ఇరాక్ మొదలయిన దేశాలలో జరుగుతున్నదంతా మానవులు సహేతుకంగా నిదానంగా ప్రవర్తిస్తారనే అభిప్రాయానికి వ్యతిరేకంగా ఉంటోంది. ఈ దేశాలని అనుకరించటానికి ప్రయత్నించే పాకిస్తాన్ పాలకులు పిడివాదపు ధోరణిని ప్రదర్శించటం సహజం అయితే, భారత ఉపఖండంమీద ఎంత ప్రశాంత పరిస్థితి ఏర్పడితే అందరికీ అంత మంచిది. పాకిస్తాన్ విషయంలో మొదటినుంచీ భారతదేశం ఓర్పుని చూపిస్తూవస్తోంది. ఇకనైనా కొంతకాలం పాటు అయినా భారతదేశం ఉదారంగా నడుచుకోవాలనిపిస్తుంది. తమని ఎదురుకుంటున్న అపాయాలని గుర్తించి పాకిస్తాన్‌ని పాలిస్తున్నవారు వాస్తవ దృష్టితో ప్రవర్తించగలరని ఆశించాలి.

ప్రాణులకై అన్వేషణ

డిసెంబరులో టూరిన్ అనే చోట ఒక వింత సమావేశం జరిగింది. టూరిన్ అనే ఊరు సోవియట్ యూనియన్‌లోని ఎస్తోనియాలో ఉంది. ఇక్కడ సమారు రెండువందల మంది శాస్త్రవేత్తలు సమావేశం అయి ఈ విశ్వంలో ఇంకా ఎక్కడెక్కడ ప్రాణులు ఉంటాయో తెలుసుకోవటానికి మరింత కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ సమావేశాన్ని ఇంగ్లీషులో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సర్చెస్ ఫార్ ఎక్స్‌ట్రా టెరెస్ట్రియల్ ఇంటెలిజెన్స్" అన్న పేరుతో పిలుస్తారు. దీనిని భూగోళాంతర్వివేక సంబంధ ప్రాణుల కోసం జరిగే అన్వేషణల అంతర్జాతీయ సమావేశం అనవచ్చునేమో॥ ఇంగ్లీషులో దీని "పెటిట్" అనే పేరు వాడుకలోకి వచ్చింది. ఇంగ్లీషు మాటల మొదటి అక్షరాలని కలిపి తయారు చేసిన పేరు ఇది.] అంతరిక్షంలో వివేకం ప్రదర్శించే ప్రాణుల కోసం వెతికే వారిలో జపాన్‌వారు, రష్యావారు ప్రథములనవచ్చు. టోక్యో విశ్వ విద్యాలయంవారు ఈ వేసవిలో 170 అడుగుల వ్యాసంకల ఒక్క రేడియో దూరదర్శిని సహాయంతో ఆకాశాన్ని పరిశీలించటం ప్రారంభిస్తారు. రష్యావారు 230 అడుగుల వ్యాసం లేదా ఆ మొత్తాలతో అంతరిక్షాన్ని గాలిస్తారు. కొన్ని నక్షత్ర మండలాలు పేలుతున్నాయని శాస్త్రవేత్తలు అంటారు. క్వాసార్ లనే నక్షత్రాలు ఎన్నో రకాల ఊహాకల్పనలకి కారణాలవుతున్నాయి. అసలు ఇదంతా చేయించేది వివేకంకల ప్రాణులేనేమో (అంతరిక్షంలో ఎక్కడో మారుమూలలో ఇటువంటి ప్రాణులు ఉండగలవని కొందరి అనుమానం) పేలే నక్షత్ర మండలాలని, క్వాసార్‌లని 230 అడుగుల అంటెన్నాతో పరిశీలించగలమని సోవియట్ శాస్త్రజ్ఞుడు శ్రీ కార్డేషేవ్ అంటున్నారు. నక్షత్ర మండలాలనే పేల్చగల ప్రాణులు ఎందుకు ఉండరాదని అయన ప్రశ్న. రష్యావారు ఇంతటితో ఆగటంలేదు వారు రెండు మైళ్ళ వ్యాసంకల అంటెన్నాలుకల యంత్రాలని భూగోళానికి 600000 మైళ్ళ దూరంలో కక్ష్యలలో ఉంచి వాటితో సంకేతాల కోసం వింటారుట. ఈ పథకాన్ని తయారుచేసిన శాస్త్రజ్ఞుడి పేరు శ్రీ ట్యూరెనీస్కీ. "మెరికా సంయుక్త రాష్ట్రాలలో ఇటువంటి పథకాలు తయారయ్యాయికాని ప్రభుత్వం వారు వాటిని బాగా అభివృద్ధి చేస్తున్నారు; అంతరిక్షంలో వివేకవంతంగా ప్రవర్తించకల ఇతర ప్రాణుల కోసం అన్వేషణ ఏమిటని దాని మీద కర్చుని అనవసరం నిలిపివేశారు భావనాశక్తికి ఎవరు ఎప్పుడు ఎక్కడ అడ్డుతగులుతూ ఉంటారో చెప్పటంకష్టం.

వినియోగదారులఉద్యమాలువర్ధిల్లాలి

భాగా అభివృద్ధి చెందిన రష్యా వంటి కార్మికవర్గనియంత్రణల ఆధారంగా ఏర్పడిన దేశాలలో ఆర్థిక వ్యవస్థలు అందుకు అనుకూలంగా వుంటాయి. అటువంటి సమాజాలలో ప్రతివ్యక్తికీ, 'శ్రామికుడి'కీ స్థానమూ ప్రాధాన్యమే ఉంటుంది.

అక్కడ విపణి[మార్కెట్]లుండవం దున వినియోగదారులూ యుండరు. అక్కడ వినియోగదారులు ఒకవ్యక్తిని గుర్తించరు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ చిత్రంలో మొత్తం అందరి ఉత్పత్తి, అవసరాల ప్రాతిపదికగా వినియోగదారుని అభిరుచులు నిర్ణయిస్తారు. వినియోగదారులుండవలసిన వినియోగదారుని సమస్యలుండవు. కేవలం స్వేచ్ఛా విపణి లోపాలవలన వినియోగదారుని సమస్యలు ఉత్పన్నమౌతాయి.

రష్యా వంటి దేశాలలో కూడా వినియోగదారులు బాలసమస్యలకు లోనవుతారు కాని వాటిని కార్మికులకు సైద్ధాంతిక, నిస్వార్థత్మకవిద్య, అవగాహన పరిజ్ఞాన లేకపోవడం నిర్వచించిన సమస్యలుగా పరిగణిస్తారు. సైద్ధాంతిక శిక్షణ లుటువంటి సమస్యలన్నింటిని పరిష్కరిస్తుంది.

మనం భారతదేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని స్వీకరించాము. స్వేచ్ఛా విపణితో గూడిన జీవనాన్ని రూపొందించుకొన్నాము కనుక ప్రజాస్వామ్యంలో ఆర్థిక వ్యవస్థ ఆశించిన ఫలితాలను లుచ్చి, సమర్థవంతముగా యుండ వలెనంటే వినియోగదారుల చైతన్యవంతమయిన, సంఘటితమయిన స్పందన అత్యవసరమని గుర్తించాలి.

వినియోగదారుల ప్రయోజనాలు అంటే కేవలం ఒక ముటాకుగాని, వర్గానికిగాని సంబంధించినవిగావు. ఆర్థిక జీవనంలోని అందు ప్రయోజనాలకు సంబంధించినవి. పుట్టిక మండి మరణం వరకూ ప్రతి వ్యక్తీ వినియోగదారుడే. ఆ స్థాయిని ఏవిధంగానూ పోగొట్టు కొనలేడు. ఒకరు ఒక దేశ పౌరునిగా అవకాశాలు కావచ్చు కాని ఒక వినియోగదారుడిగా అర్హతను కోల్పోలేరు.

మన రాజకీయ వ్యవస్థలో ప్రతి వ్యక్తీ ఒక పౌరునిగా స్థానం పొందుతున్నారు. ప్రతి పౌరునకు ఒక వోటును యిచ్చారు. తద్వారా జాతీయ వ్యవహారాలలో సమాన అవకాశాలను పొందుతున్నారు. అంతేకాక చట్టం ప్రకారం పౌరులందరూ సమానంగా పరిగణిస్తున్నారు. ప్రజాస్వామ్య సమాజంలో అధికారం చివరకి ప్రజలలోనే యుంటుంది.

నిర్ణీత సమయంలో తమ ప్రతినిధులను పిలుపులను నిమ్నకాలే అధికారాన్ని ప్రజలకూ యిచ్చాము. అదే విధంగా ఆర్థికరంగంలో అసంఖ్యాక అధికారం వినియోగదారునిచేతిలో యుంటుంది. ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో అతనే నిర్ణయాత్మక పాత్రను వహించవలసి యున్నది.

ఆర్థికంగా తన అభిష్టాలను నిర్వహించుకొని స్వేచ్ఛ వినియోగదారునికి యుండటే. చిట్ట చివరకి ఎటువంటి వస్తువులను ఉత్పత్తి చేయాలి? ఎటువంటి విటిని ఉత్పత్తి చేయరాదు అనేవి విషయాన్ని అతను నిర్ణయించాలి. ఎటువంటి నాణ్యత, రకం కల్గిన వస్తువులు తనకు సంతృప్తినీయు గలవు, సమాజ వనరులను ఏ విధంగా వినియోగించాలి అని గూడ అతనే నిర్ణయించాలి. తాను జీవిస్తున్న, ఇంకా జీవించాలను కొంటున్న పరిసరాలను రక్షించవలసిన బాధ్యత కూడ అతనిదే.

పౌరులకు విశేషమయిన సేవలను అందిస్తున్న వివిధ సామాజిక సంస్థలలో ప్రభుత్వము ఒకటి. వారి సేవలనుఅందుకొనే వినియోగదారులుగా, పౌరులకి తమ అందియ బడుతున్న సేవల ధరలను, నాణ్యతను, పనితీరును, పనితీరును నిర్ధారించుటలోఅధికారంగూడ యుంటుంది.

విజ్ఞానశాస్త్రము, సాంకేతిక నైపుణ్యము విశేషంగా పురోగతిని సాధిస్తున్నది. ప్రజాధనానికి తమ సహకారం అదిస్తున్నందున శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ఫలితాలను పొందే అర్హతగూడ వినియోగదారులకు యుంటుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల కార్యక్రమాలను, విధానాలను అందు సంపత్సరాల కొక్కసారి నిర్ణయిస్తాము. సర్కారు పనితీయుని పక్షాన్ని అధికారంనుండి దించివేస్తాము.

అదే విధంగా ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను, సంస్థలను పరిశీలించి, అవసరమయితే వాటిని మార్చే అధికారం వినియోగదారుల కుంటుంది. అదేవిధంగా వినియోగదారుల ఉద్యమం ఒకరాజకీయ సిద్ధాంతం కాదు. విలువల ఆధారంగా అన్ని రాజకీయ, ఆర్థిక కార్యకలాపాలను, సంస్థలను, వ్యవస్థలను, సిద్ధాంతాలను పరిశీలించడానికి ఉపకరించే జాతీయ ఉద్యమంగా గుర్తించాలి.

అన్ని ప్రజాస్వామ్య యుతఉద్యమాల వలెనే వినియోగదారుల ఉద్యమంగూడ స్వేచ్ఛాయుత సమాజంలో, సమాచారాన్ని— విజ్ఞానాన్ని పరస్పరం అందించుకోవడంలో సమన్వయం కలిగివుంది. 'ఆర్థిక విషయం నిర్దేశితలు వినియోగదారులకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కల్గిన వారు' అనే ఆలోచనతో ఈ ఉద్యమం విశ్వాసం కల్గియున్నది. వినియోగదారుల ఉద్యమాలు పైనికంగా, ప్రాంతీయంగా జాతీయపాత్రలు లోనూ వుంటాయి. సమాచారం, విద్య, సంయుక్త కార్యాచరణ వంటి పద్ధతుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తుంటాయి. ఈవిధంగా అమెరికా, ఇంగ్లాండు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫ్రాన్స్, జపాన్, ఇండియా వంటి దేశాలలో అనేక మయిన వినియోగదారుల ఉద్యమాలు పడుతున్నాయి.

నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వము శక్తి వంతమయిన సంస్థగా రూపొందుతున్నాయి. కనుక వినియోగదారుల ఉద్యమము సమర్థవంతంగా రూపొందుటకు తమ వివిధ పాలనా వ్యవస్థల ద్వారా ప్రభుత్వము సహకరించాలి. కేంద్రం, రాష్ట్రాలలో మంత్రివర్గాలలో వినియోగదారులకు తగినచోటిచ్చి ప్రత్యేక మంత్రులను, అధికారులను గూడ నియమించాలని, నేడు సర్వత్రా కోరబడుతున్నది.

అధికధరలు, కల్తీవస్తువులు, ప్రమాణాలు దిగజారుట, వస్తువులు మార్కెట్‌లో లభ్యం కాకపోవడం, తప్పుడు తూనికలు కొలతలు, ఉత్పాదిక వస్తువుల గురించిన సరయిన సమాచారం లభ్యం కాకపోవడం వంటి అనేకమయిన సమస్యలను నేడు వినియోగదారులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారుని యిష్టా యిష్టాలతో నిమిత్తం లేకుండా, అతని అభిరుచులను ఆలోచించకుండా వస్తువుల ఉత్పత్తి జరుగుతున్నది. విపరీతపు వ్యాపార ప్రకటనలు వస్తువుల నాణ్యత మన్నికలను గురించిన సరయిన సమాచారాన్ని అందియ లేని పరిస్థితులు ఉత్పన్నమవుతున్నవి. అవసరమయిన సరుకు లభ్యం కావడం లేదు.

ఇటువంటి పరిస్థితులలో మన ఆర్థిక వ్యవస్థఅస్థిత్వానికి ప్రమాదకారణమవుతున్నది. తద్వారా మన ప్రజాస్వామ్యానికి అర్థం లేని స్థితి కలుగుతున్నది. వినియోగదారులు చైతన్యవంతులై, తమ ప్రయోజనాలను తామే పరిరక్షించుకోగల్గినప్పుడు మాత్రమే మన ఆర్థికవ్యవస్థను, మన ప్రజాస్వామ్య జీవన విధానమూ ఆశించిన ప్రయోజనాలను అందజేయగలదు.

నేడు వినియోగదారులలో కానవస్తున్న నిర్లిప్తత, నిరాశా ధోరణులు వల్లన వారే అవ్యయానికి, కొరతలకు, అధిక ధరలకు లోనవుతున్నారు. వస్తువుల సక్రమమయిన పంపిణీ, అవసరమయినవస్తువులఉత్పత్తిజరగడం లేదు. వినియోగదారులు కనుక పంపుటిచివై, చైతన్య వంతమయితే పరిస్థితులు మారగలవు. మనం ఆశిస్తున్న శ్రేయో రాజ్య స్థాపనకు దారి సుగమం కాగలదు.

ఈలక్ష్య సాధనకయి వినియోగదారుల ఉద్యమాలను అన్ని స్థాయిలలో, వివిధ ప్రభుత్వ ఏజన్సీలు, రేడియో, టి. వి., వార్త పత్రికలు వంటి వార్త ప్రసార సంస్థలు, సామాజిక సేవా సంస్థలు ప్రోత్సహించాలి. ఈ ఉద్యమ ప్రాముఖ్యాన్ని ప్రజలకు సరయిన విధంగా వివరించాలి. ప్రాథమిక స్థాయినుండే విద్యా విధానంలో వినియోగదారుల ఉద్యమ స్వరూప స్వభావాలను, ఆశయాదార్శాలను విద్యార్థులకు వివేదించడానికి ప్రయత్నించాలి.

విత్తం జాగ్రత్త వంయిన వినియోగదారుల చైతన్య ప్రవాహం ఉద్యమిస్తే మన ప్రజాస్వామ్య జీవన విధానానికి అనువయిన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోగలము. నేడు ఆర్థికంగా మనం ఎదుర్కొంటున్న సమస్యలకు స్వేచ్ఛా విపణి లోపభూయిష్టంగా పని చేయుటమే. వినియోగదారుల ఉద్యమము తూలోపాలను సరిదిద్ద గలదు.

— చలసాని నరేంద్ర

గ్రామీణాభివృద్ధికి రు 35 కోటు ఖర్చు

కర్నూలు, ఫిబ్రవరి 26: రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కరకై 1982—83 ఆర్థిక సంవత్సరానికి 35 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని గ్రామీణాభివృద్ధి, పట్టు పరిశ్రమల శాఖామంత్రి శ్రీ రాజశేఖర రెడ్డి తెలిపారు.

అనావృష్టి పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం, నీటిపారుదల పరిశోధన, మరియు అభివృద్ధి పథకం, జాలీయ ఉపాధి పథకం క్రింద క్రిత 20 సూత్రాల కార్యక్రమంలో భాగంగా దారిద్ర్య రేఖకు దిగువన గల కుటుంబాలను ప్రతి బ్లాకునుండి 600 కుటుంబాలను ఎన్నిక చేసి, వారికి లాభదాయకంగా ఉండే విధంగా అమలుచేయడంలో జిల్లా కలెక్టర్లు కూడా పాలు పంచుకోవాలని అయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

ఆర్థిక, సాంఘిక ప్రణాళికలను నెరవేర్చడంతో పాటు ప్రజలకు దానికి తగ్గ లాభాలను చూపించడం జరుగుతుందని అయన చెప్పారు.

నీటి పారుదల పరిశోధన, మరియు అభివృద్ధి పథకంక్రింద 15 లక్షల రూపాయలు చొప్పున 46 బ్లాకులకు అనావృష్టి పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం క్రింద సబ్సిడీ అందజేస్తామని అయన తెలిపారు.

కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప, ప్రకాశం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో పర్యటించి వచ్చిన శ్రీ రాజశేఖర రెడ్డి ఆయా ప్రాంతాలలో ఉపాధి కాంక్షి పనిగా అనులు జరుగుతున్నాయని, 1980—85 కాలంలో మూడి సరుల అభివృద్ధి, పట్టుపరిశ్రమ అభివృద్ధి కరకై అనంతపూర్ జిల్లాలోను, అన్ని జిల్లాలలోనూ సెరికల్చర్ పథకం అమలుగురించి ప్రణాళి తయారు చేయడం జరిగిందని అయన తెలిపారు.

రెండు హెక్టార్ల భూమిని కలిగిఉన్న చిన్న రైతులకు సబ్సిడీ క్రింద 2వేల రూపాయలను అందజేస్తామని అయన చెప్పారు.

ధన దుర్వినియోగం జరుగకేదివి, అయిన చెప్పు అభివృద్ధి పథకాలమలు సంతృప్తి కరంగా ఉందని చెప్పారు. (వా. వ.)

నాటు బాంబులు, తుపాకులు స్వాధీనం

హైదరాబాదు, ఫిబ్రవరి 26: కర్నూలు జిల్లా బనగాన పల్లి, కవుకి, చెన్నంపల్లి, ఉప్పలపాడు, కొండుమడయాని పల్లె గ్రామాలపై పోలీసుల దాడులు జరిపి అయుధాలు, మందుగుండు, నాటు బాంబులు స్వాధీన పరచు కున్నారు. బనగాన పల్లిలో ఒక పోలీసును అటకాయించగా అతనివద్ద నాటు బాంబులు దొరికాయి. పీదన అతని యజమాని ఇంటిని సోదా చేయగా తుపాకి, 22 తూటాలు, బాంబులు, వేటకు వాడే కడుపుళ్లు, బల్లెములు దొరికాయి. ఉప్పలపాడులో రైఫిల్, మందుగుండు లభించాయి. ఇద్దరు అరెస్టయారు.

తిరుపతి హుండీలో నకిలీ రూపాయినోట్లు

తిరుపతి, ఫిబ్రవరి 26: ఈ రోజుల్లో అలరికి దేవుడికికూడా నకిలీ నోట్ల బాధ తప్పలేదు.

తిరుమల తిరుపతి దేవస్థానంహుండీలో మంగళవారం 100 రూపాయల నోట్లు లాగానే వున్న 146 వంద రూపాయల నోట్లు వుండటాన్ని లభికారులు కనుగొన్నారు. సినిమా షూటింగ్ కోసం ఈ వంద రూపాయనోట్లు ముద్రించబడినవాయని తెలిసింది.

ఎన్.టి.సి నిర్వహణలోని 109 జవళి మిల్లులో లాభం తీసేవి 20

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ [జాతీయ జవళి సంస్థ] ఆధ్వర్యంలో పనిచేస్తున్న 109 జవళి మిల్లులలో 20 మిల్లులు లాభాలను ఆర్జిస్తున్నాయి. గత సంవత్సరంలో ఏప్రిల్ — సెప్టెంబరు మధ్యకాలంలో అవి చేసిన పనిని బట్టి ఈ సంగతి తెలిసింది.

లోక్‌సభకు వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఎ. సంగ్మా ఈ సంగతి తెలియచేశారు.

సుబ్రహ్మణ్యంచెట్టి మృతి

చిత్తూరు, ఫిబ్రవరి 26: పురప్రముఖులు శ్రీ బి. సుబ్రహ్మణ్యం చెట్టి 24 న స్వర్గస్థులైనారు. అయిన వయస్సు 70 ఏండ్లు. అయిన మృతి పట్ల విచార సూచకంగా విద్యా సంస్థలను మూసివేశారు.

వివాహం

తిరుపతి వాస్తవ్యులు శ్రీ బి. పాపయ్యంత్రావు కమారుడు చి. డా. బి. రమేష్ ఒంగోలు గుంటూరు వాస్తవ్యులు శ్రీ కె. జి. కృష్ణారావు కుమార్తె చి. సౌ. కె. వసంతలక్ష్మికి శుక్రవారం ఉదయం తిరుచానూరులోని తొలప్ప గార్డన్స్‌లో వైభవంగా వివాహం జరిగింది. బంధు మిత్రులు, పలువురు పెద్దలు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

క్రత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు

గుత్తి, ఫిబ్రవరి 26: గుత్తి తాలూకాలో మేలురకం పశువుల ఉత్పత్తికి కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసేట్లు స్థానిక పశు వైద్యశాల డాక్టర్ శ్రీ ఎ. వెంగల రెడ్డి తెలియ చేశారు. కేవలం రెండు రూపాయల ఖర్చుతో పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి జరిపించవచ్చునని అయిన తెలిపారు. గుత్తి పశు వైద్యశాలయందు 172 పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి మూలల చేయబడినవని కూడా అయిన అన్నారు. గుత్తి తోలకోని, గుత్తి, గుంతకల్లు, పామిడి, ఎర్రంపల్లి, పెద్ద వడుగూరు, జక్కుల చెరువు, వాగమనుద్రం, క్లిష్టిపాడు గ్రామాలలోని పశు వైద్యశాలలలో కూడ ఈ కార్యం కల్పించబడినట్లు అయిన వెల్లడించారు.

అమ్మాయి అపహరణ

యాడికి ఫిర్కా బొగసముద్రం మజరా గ్రామం అయిన గొకువారిపల్లెలో 14 ఏండ్ల అమ్మాయిని ఎవరో ఎత్తుకొని పోయినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసున్నది. అడ్డమైకలపల్లిపుండ్లి వరకు ఎవరు తీసుకుని వచ్చి బంధువులను కొట్టి అమ్మాయిని అపహరించుకొని పోయినట్లు తెలిసింది. గుత్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వీరన్న పర్యవేక్షణలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రంగస్వామి రథోత్సవం

గుత్తికి 10 కిలోమీటర్ల దూరాన గల తొండపాడు దగ్గర శ్రీ బోలికొండ రంగస్వామి రథోత్సవం వభాడు రోజుల పాటు జరిగింది. రాయలసీమ ప్రాంతమంతటి నుండి వేలాది భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకుంటారు. శ్రీ బోలికొండ రంగనాథస్వామికి మాఘ శుద్ధ చతుర్దశి నాడు కల్యాణోత్సవం, పౌర్ణమి రోజున బ్రహ్మోత్సవం జరిగాయి. దాదాపు లక్ష మందివరకు ప్రజలు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్లు అంచనా, కోలాట బృందాలు, భజన బృందాలు విష్ణు సంకీర్తనలో పాల్గొని యాత్రికులకు ఆనందం చేకూర్చాయి.

డ్రైవరు పట్ల అమానుష ప్రవర్తనకు నిరసన

ఇస్లామాబాదులో భారత రాయబార కార్యాలయానికి చెందిన ఒక డ్రైవరు పట్ల కిరాతకంగా, అమానవీయంగా ప్రవర్తించినందుకు భారత్ పాకిస్థాన్‌కు తీవ్రమైన లిఖితపూర్వక నిరసన తెలియజేసింది.

దర్యాప్తు జరిపి వివరాలు తెలియజేస్తామని పాకిస్థాన్ అధికారులు వాగ్దానం చేశారని, వారి వద్దనుండి ఇంకా వివరణ రాలేదని విదేశాంగ మంత్రి చెప్పారు.

పశువులకు కృత్రిమ గర్భదానం: ప్రగతి

(గతసంచిక తరువాయి)

ఈ పద్ధతి వల్ల లాభములు

1. మంచి పాలధార గల విత్తనపు ఆబోతు మన గ్రామములో పెంచాలంటే చాల ఖర్చు క్రమంతోకూడిన కృత్రిమ గర్భోత్పత్తి విధానము యీ క్రమ ఖర్చు లేకుండ చేస్తుంది.

2. ఒక ఆబోతు, ఒకసారి దాటితే విడుదలయే వీర్యము సుమారు 100 ఆవులకు పైనే, గర్భోత్పత్తి చేయడానికి ఉపయోగపడుతుందికనుక, కొన్ని వేల ఆవు పెయ్యలు పుడతాయి కనుక వాటి పాలధారమువల్లగిగ విషయములుపరిశీలించి అతికొద్ద కాలములో ఆబోతు ఉపయోగము నిర్ధారించవచ్చు. దీనినే "ప్రోజనీ టెస్టింగు అంటారు. తద్వారా ఏ జాతి ఆబోతు ఏ ఏ వాతావరణ పరిస్థితులలో మంచి దూడలనిస్తుంది అన్న విషయము పరిశీలించవచ్చు. యీ పరిశీలన వలన సంప్రదాయము, వాతావరణముల సంయోగ నివియోగములనిర్ధారించవచ్చు.

3. ఆబోతు ఉత్పాదకశక్తి పెరుగుతుంది. మాటికి 95వంతులు వీర్యము వినియోగిపడుతుంది.

4. ఈ పద్ధతివల్ల ఎక్కువ కలము వీర్యము విలువ యుంటుంది. కనుక ఆబోతు ఏ కారణము చేతనైన చనిపోయినను, దాని వీర్యము మనకు చాలకాలము వరకు లభిస్తుంది.

5. ఈ పద్ధతి వల్ల, ఆవులకు, గేదెలకు, ఆబోతులవల్ల సంక్రమించేవంధ్యత్వ వ్యాధులు అంటు వ్యాధులు నివారింపవచ్చు.

6. ఘనీభవించిన వీర్యము దూర ప్రదేశములకు చెడిపోకుండ తరలించడము తేలిక.

ఇన్ని లాభములున్నప్పటికి రైతు సోదరులు తమ ఆవులనుగాని, గేదెలనుగాని, పరిపోషణ చేయకపోతే, యీ పద్ధతివల్ల అంతగా ఉపయోగము కలగదు. అంటే రైతు సోదరులు తమ ఆవులకు, గేదెలకు, పరిపోషణ పరిపుష్టి నివ్వగల వీరు, నవనీతి, వాతావరణము లోగోవుల నుండి పశువులలో రక్షణ, యివ్వబోతే వాటి శరీరతత్వములో లోపములుకలిగి, పరిపోషణ లేక పశువులలో కాక చూడుకట్టని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యముగా ఈకృత్రిమ గర్భోత్పత్తి విధానము, పశువులు పరిపోషణ యోదలో వున్నప్పుడే సత్ఫలితాలనిస్తుంది. అంటే వాటి యెదలక్షణాలు రైతు సోదరులు కన్నుగ్రంగా తెలిసికొని పశులలో పరిశీలించాలి.

ఏడ లక్షణములు

1. ఏడలోనున్న పశువులు, ఆవర పశువుల పీద దాటుట తమపై యితర పశువులు దాటిన నిలిచియుండుట.

2. అన్నమాను, చిరుచ్చు పోయుట, యీ లక్షణము గేదెలలో ఎక్కువగా కనిపిస్తుంది.

3. మానము కొద్దిగా ఉబ్బి, తడిగా ఉంటుంది.

4. మానము నుండి కడిగ్రుడ్డు తెల్లసొనవంటి జిగట పదార్థము తీగ వలె పడుతూ ఉంటుంది.

5. కొన్ని పశువులు ఏడలో ఉన్నప్పుడు ఒకమాదిరిగా అరుస్తాయి. కన్నుతెంపుక వి పరుగెడతాయి. ఈలక్షణము ఆవులలో ఎక్కువగా కనిపిస్తుంది.

6. కొన్ని పశువులు అరవవు, కాని పై లక్షణాలన్ని ముఖ్యంగా మానము నుండి జిగట పదార్థము తీగలవలె పడుట ఉంటుంది దీనినే "మూగ ఏడ" అంటారు.

పై లక్షణములు ఆవులనిగాని, గేదెలనుగాని, లక్షణములు ఉదయము కనిపిస్తే మధ్య వ్యాపము, మధ్యాహ్నము కనిపిస్తే ఉదయము, పశువుల ఆస్పత్రికి తీసికొని వెళ్లి కృత్రిమ గర్భోత్పత్తి చేయించాలి. ఎందుచేతంటే ఈ ఏడ 24 గం॥ కాలము కన్న ఎక్కువ ఉండదు.

ఈ విధంగా ఆవులకు, గేదెలకు కృత్రిమ గర్భోత్పత్తి చేయిస్తే, మంచి పాలధారగల పెయ్యలుపుట్ట అధిక పాల దిగుబడి రైతుకి సిద్ధిస్తుంది.

(అయిపోయింది)

—బి.డి.బి. ప్రసాదరావు

లేఖలు

అక్షర దోషం

ఆర్యా ఇటీవల ప్రకాశం జిల్లాలో ప్రారంభించ బడిన తొలూకాలలో బేస్తవారపు పేట తాలూకా ఒకటి. కాని ఆంధ్రపత్రిక దిన పత్రికలో బెస్తవారి పేట తాలూకా అని ప్రచురించ బడినది. దీని అర్థము బెస్తవారు అనగా చెపలు పట్టువారు అధిక సంఖ్యాకులు గలవారిపేట అని అర్థము స్ఫురించుచున్నది. వాస్తవముగా యింకొక ఒక్క బెస్తవాడు కూడలేడు. సోమవారపుపేట, బుధవారపుపేట, బెస్తవారపుపేట యిత్యాది పేర్లుగల వూర్లు, యీ ప్రాంతములో గలవు. అందులో బేస్తవారపు పేట ఒకటి. దాని పేరిట ఇటీవల తాలూకా ఏర్పడినది. ఈతాలూకాప్రధాన కార్యాలయం 'కందుకూరు'లో ఏర్పాటు చేసిరి. యిది కూడ అక్షర దోషము వలన కందుకూరు అని అచ్చు పడినది. కావున యీకాపై అక్షర దోషం లేకుండ బెస్తవారిపేటను బేస్తవారపుపేట'గాను కందుకూరు'ను కంబిం'గాను ప్రచురించ వలసినదిగా కోరుచున్నాను.

చెరెడ్డి శ్రీరామిరెడ్డి, భారతీయజన తాపార్టీ, పాదలకొండపల్లె, గిద్దలూరు తాలూకా (ప్రకాశం).

"మనిషికి ఒకటి"

ఆర్యా, యింటువింటు ప్రతి పట్టణంలోనూ చాలా ధియేటర్లలో "మనిషికి ఒక్క టికెట్టు మాత్రమే" అన్న పద్ధతి పై టికెట్లు అమ్మడం జరుగుతోంది.

దీని వల్ల జంటగా

చిత్తగించండి

ఏడ్వగలిగితే రైలెక్కు!

పవిత్ర భరతదేశంలో అధికాంశం నాళ విమానంలోఎక్కితే వాంతులంటే తెలియకుండానే దేవుడుపంపించిన విమానం మీద పైకిపోతూ వుంటారు. పుస్తకాల పెట్టెలు, చల్లగావుండే "డబ్బా"లు వగైరాలు రైలు బండ్లలో "డబ్బా"గా 'ఉద్యోగ ధర్మంగా' దొరికితేనే ప్రయాణం చెయ్యడానికి ఉపకరిస్తూ వుంటారు ఆ మాత్రం అయినా మాత్రంవున్నవాళ్లకూడా. దేశంలో చాలా ప్రాంతాల్లో అయితే రైలు పట్టాలు, రైళ్లు అన్నవి ఎట్లా వుంటాయో తెలియకుండానే ఉన్నారు భరతీయులు.

రైళ్లు, బస్సులు, రోడ్డు, ఇంతి తపాలా సౌకర్యాలు దేశంలో జనాలకి అవసరమైన 'లక్షుపరి' సుఖప్రదాయకమైన వస్తువు, వస్త్రేతర జాలాన్ని మోసుకు అటూ యిటూ తిరగటానికి కావాలని, గవర్నమెంటు గోలెడుతూనే ఉంది.

జనంర్థయాత్రలకి మాత్రంఅటూ యిటూ తిరిగే ఎంగా దేశంలో, ఎన్నో భవనాలు,వసతులు,పుతాలు,ఉన్నాయి. ఎవరన్నర అవగాహనకి అటూ యిటూ ఆ సేతు హిమవన్నగా సర్వత్రం ప్రజా ధీరం తిరుగుతూంటేతప్ప దేశసమైక్యత, సమాజీవన సౌభాగ్య సంపద తెరవనీ గోల పెడుతున్నా నివర్నస్తుంటు, యీ దేశంలో "పార్టిస్తావ్యు" వ్యవస్థ మాత్రం వున్న అంటూ పెరోసారి ప్రజల వెన్ను మీద దెబ్బ కొట్టి వారి రుజా చేసింది. దేశంలో జనాలు "చలో ఢిల్లీ" అని రైలెక్కి కండా చేస్తున్నది.

పెద్దాళ్ల పనకందు ముక్కిమ్ వసలివి ఫార్జి వసూలు చేస్తానంది. రైలు బండి ఎక్కాలంటే "పస్తా"పేమోన్న భయం జనంలో ప్రవేశబెట్టి, అటువంటి 'సమర్థత' యింకావలదన్నట్లు ప్రయాణీకుల పార్టీలని యువ్వం పచ్చినట్లు పెంచేసింది.

"పరుపుల పెట్టెలిచ్చాడు పెకండు క్లాసుకి, స్లీపరు కోచిలో చక్కగా నిద్ర పోనిచ్చాడు జనతా గవర్నమెంటోడు" అ దండవతేగారెంతో పొంచోడు" అని యిప్పటికి రైలు బండ్లలో ప్రయాణరచు వింటున్న మాట యిప్పుడు ఇంకాఇంకో ఎక్కువగా వినపడుతుంది అదే మాట. కాని ఈ రాజకీయ ప్రమాదంకూడా తెలియని యిందిరమ్మ ప్రభుత్వం తంతి తపాలా రేట్లు విపరీతంగా ముంచే పెంచి పారేసింది. దానికి తోడుగా రైలు చార్జీలు పెంచారు. పిటో గోశంలో విపం"ఖర్చు కూడా పెరిగి తీరుతుంది (అది కూడా రైల్లోసేరవాణా కావాలి కదా) చావాలంటే కూడా ఖర్చు జాస్తీ అవుతుంది. .

బస్సుల రేట్లు పెరుగుతూనే ఉన్నాయి, గేశంలో ప్రత్యక్షంగా పెరిగే రేట్లులాగే ఎంతోక్షంగా పెరిగే రేట్లున్నాయి. అని మామూళ్ళు" రేట్లు 'కండెక్టర్ల" మామూళ్ళు రేట్లు. "చిల్లర మిగుల్చుకునే మామూళ్ల రేట్లు", రైస్పెన్సు కూలీల దబాయింపు రేట్లుతో కలుపుకుని అలోచిస్తే పొమాన్నుడు చావుకి పెళ్లికీ కూడా రైలెక్కి ఎక్కడికి వెళ్లరేడు ? జనం అటూ ఇటూ తిరిగితేకదా! తిరుగుబాటుకి స్కోపు!

ఎయిరేటు వ్యాపారి రేట్లు పెంచితే డిపెన్సు ఆఫ్‌ఇండియారూల్సుంటారు, "బ్లాక్కులో తోసేస్తాం" అంటారు, దేశద్రోహం అంటారు. కాని ఏరిసివారు చేసే పీటిని ఇస్తుంటారు ? ప్రజలకి దేశద్రోహం చేసే హక్కులేదు సరే— ప్రభుత్వానికి ప్రజాద్రోహం చేసేహక్కెక్కడది ?

బైదిబైదె అన్నీ రకాల రైల్లో దబాయించి తిరిగే "కమ్యూటర్"ల వూసెత్తలేదెందుకంటారు? —రైళ్లను తిరగబోసే శక్తి వాళ్లకి మాత్రం వుంది కనుక— అవి పోటుక్కడు సత్యవాక్కును చెప్పుతాన్నారోక్కిగా అన్నాడు. మామూలు జనానికి "!దేవదంతప్పు" యింకేంరొదు కదా యీ దేశంలో.

[వీ రా జీ]

[నిన్నటి సంచిక తరువాయి]

54

రంగడెళ్ళిన రెండేళ్ళకు పేరికాలం పూర్తోకి బస్సుపడింది. దానితో పడవల వాళ్ళకు రద్దీ తగ్గిపోయి పూర్తిగా తీసేశారు ఆ యేడు కార్తీక పౌర్ణమికి యాటా వచ్చే వెంకయ్యగారు ఎందుకనో రాలేదు ఆ రోజంతా పూజలూ, భజనలూ వంటలు చెయ్యటంతోనే సరిపోయింది. పార్వతి వెళ్ళి రేవులో కూర్చోటానికి పడవలు లేవుగా ? అందుకని వెళ్ళలేదు. ఆయన రామాలయం దగ్గర బస్సుదిగి, వంతెన ఎక్కగానున్న దారివెంట నడిచొస్తారేమోనని ఏదే ఏదే అటువైపు చూస్తూ అందరికీ వడ్డన చెయ్యసాగింది మాశిమ్మగారు. అంతా భోజనాలుచేసి లేచినా అయన రానేలేదు

కోడలు "అత్తయ్యా! మీరు కూర్చోండి నేను వడిస్తా"నంటే భోజనం చెయ్యాలనిపించకపోయినా తనతోపాటు పార్వతి కూడ ఉదయం నుండి పువ్వాసం వున్నదని తప్పనిసరై కూగ్గుని తిన్నాననిపించి లేచింది ఒళ్ళంతా ఎక్కడలేని నీరసం ఆవరించగా పుస్తరంటూ నిట్టూర్చి పక్కమీద వాలింది. కళ్ళు పొడుచుకు పోతున్నాయి గాని నిద్రరావటంలేదు. చేతికి రను అనరాగా నడుస్తూ టక్కు టక్కు శబ్దంతో ఆయన నడిచి వస్తున్నట్టే అలవాన కలుగుతోంది. చూస్తుండగానే తెల్లవారింది. ఎందుకని రాలేదో ? ఏకవేళ నిన్న చేరుకోలేకపోయినా ఇవాళ వస్తారేమోనని ఆ రోజంతా కూడ ఆయనకోసం అలా ఎదురుచూస్తూనేవుంది. ఆ రోజూ గడిచిందిగాని ఆయన మాత్రం రాలేదు. మరో రెండు రోజులు వస్తారన్న ఆశతో ఎదురుచూసి, ఇక మళ్ళీ యాదాదివరకూ ఆయన రారని నిర్ధారణ చేసుకుని మనసును గట్టిపరచుకుంది.

కాలచక్రం గిర్రున తిరిగి మళ్ళీ కార్తీక పౌర్ణమి వచ్చింది. మాశిమ్మగారు అంత హడావిడితోను, అన్నీచేసి ఆయనకోసం ఒడలంతా కళ్ళు చేసుకుని ఎదురు చూసింది కాని ఆయనగారు రానేలేదు. దానితో ఆవిడకు సగం నడుం విరిగినట్టయింది. ఇది ఇట్లా వుండగా అనుకోకుండా కనకమ్మగారి భర్త కన్నుమూశారు. దానితో ఆవిడకు పూర్తి నడుమే విరిగినట్టయింది.

సుబ్బయ్యగారి దివవారాలయ్యాక కొడుకులిద్దరూ ఇల్లు అమ్మేసి తల్లిని తమ వెంట రమ్మన్నారు. పన్నెండేళ్ళ పిల్లప్పుడు ఆ ఇంట అడుగుపెట్టిన కనకమ్మగారికి ఆ యింటినీ, వాకిట్నీ విడిచి కొడుకుల ఇళ్ళకు వెళ్ళాలనిపించలేదు. కాలూ, చెయ్యీ గట్టిగా వున్నన్ని రోజులూ తనకు తానుగా కారెడు కాసుకుని ఆయన తిరిగిన ఇంట్లో, ఆయన తోడులో గడిపిన జీవితాన్ని తల్చుకుంటూ ఆ ఇంట్లో వుంటేనే తనకు మనశ్శాంతిగా వుంటుందని కొడుకులతో రానని చెప్పింది. దానితో వాళ్ళు వెళ్ళిపోయారు.

కనకమ్మగారిల్లు మూడుదారుల కూడలిలో మలుపులో వున్నందున వసార్లో కూర్చుంటే ఎదురుగుండా తూరుపాళ్ళ బజారంతాను, అటు గండికోడు డొంకంతా కనపడుతుంది. పొద్దున్న కాస్త వండుకుని తిని వసారో కూర్చుంటే దారిన పొయ్యేవాళ్ళంతా పలకరించి మాట్లాడుతుంటే వాళ్ళ కబుర్లు వింటూ ఆవిడ కిట్టే పొద్దుగడిచిపోయేది. రాతి మాత్రం ఆయన జ్ఞాపకానికొచ్చి భగవంతుడా ఆయన్ని తీసుకుపోయి జోడాలిన పక్షిలా నన్ను పడుండమన్నావా ? ఈ మొండి బతుకు ఇంకెన్నాళ్ళు బతకాలి ? నన్నుకూడ త్వరగా తీసుకెళ్ళు తండ్రీ! అని భగవంతుడ్ని ప్రార్థించేది.

మాశిమ్మగారికి భర్త సమాధి రెండు సంవత్సరాలవటంతో ఏలా వున్నారో ఏమిటో? ఎందుకు రాలేదోనన్న ఆరాటం ఎక్కువైంది. మనసులో అలా ఆరాటం చోటు చేసుకున్నప్పటినుండి కంటినిండా నిద్రా, కడుపునిండా తిండీ రెండూ దూరమై మనిషి చాలా నీరసించిపోయింది. తెల్లవారుఝామునలేచి స్నానంచేసి మడితో స్వామివారికి నైవేద్యంవండి ఆరగింపు ఇచ్చి తీర్థం తీసుకుని ఇంట్లోకొచ్చి ఎక్కడో ఆలోచిస్తూ పరధ్యానంగా కూర్చునేది.

పార్వతే గబ గబ పొయ్యి వెలిగించి పాలుకాచి గ్లాసునిండా కలిపి ఒద్దంటున్నా బలవంతానా తాగించేది. వంటకూడ తనే చేయడం, వేళకు భోజనం పెట్టటం, ఆవిడ తినవంటే తినేదాకా వూరుకోకుండా బలవంతంచేసేది. దానితో ఆవిడ ఇంటి బాధ్యతంతా పార్వతి నీద ఒదిలి దిగులుతో ఎక్కడబడితే అక్కడే కూర్చుండిపోయేది.

ఆవిడ పరిస్థితి చూస్తే కృష్ణమూర్తిగారికి, సరసత్తమ్మకు బాధపడిం చింది. "ఎందుకని రాలేదో, వస్తార్లే అమ్మా!" అని ఆయనెంతగా నచ్చచెప్పి ధైర్యం చెప్పినాఆవిడలో మార్పురాలేదు. చేసేదిలేక ఆయనబయలు దేరి పుట్టపర్తి వెళ్ళివచ్చారు. రాగానే "ఆయనకూడ బాగానే వున్నట్టూ మునుపటిలా ఒంటో ఓపికలేనందున అంతదూరం ప్రయాణం చెయ్యలేక రాలేకపోయినట్టూ, ఇప్పట్లో ఇంక అటు రాలేనని అవసాన దశలో తప్పక ఆవిడ దగ్గరకే వస్తానని" చెప్పారని చెప్పి "అమ్మా! సర్వం త్యజించిన నాన్నగారికి అక్కడ మఠం అన్నివిధాల ఆయనకు బాగుందమ్మా! అక్కడికి రాలేకపోయినా తోటి భక్తులతో ఆయనెంతో కులాసాగా వున్నారమ్మా! పూజ, జపం, పురాణ పఠనంతో పూర్తిగా దైవ ధ్యానంలో మునిగిపోయారమ్మా అన్నివిధాల ఆయన మనసుకు వచ్చినట్టే క్షేమంగా వున్నప్పుడు నాన్నకోసం నువ్వెందుకమ్మా! ఇలా బెంబేలుపడతావు ?" అని ధైర్యం చెప్పి, ఆవిడ్ని మామూలు మనిషయ్యేలా చేశారు.

ఆయన దర్శన భాగ్యం కలగకపోయినా ఆయనక్కడ క్షేమంగా వున్నారు, తనకంతేచాలు. ఆయనలా క్షేమంగా వుండగానే తను పుట్టెడు పనుపూ, కుంకుమతో తరలివెళ్ళాలి ఇదే తన ఆఖరి కోరిక. ఆ కోరిక మాత్రం తీర్చు తండ్రీ! అని మనసులో అనునిత్యం భగవంతుడ్ని వేడుకుంటూ హుషారుగా మళ్ళీ మామూలు మనిషి కాగలిగింది.

[ఇంకా వుంది.]

కొల్లేరు సహజ స్వరూపం రక్షణకు తక్షణ చర్యలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 : కొల్లేరు చిన్న పేరరు మిల్లులు ఇతర రసాయనిక పరిశ్రమలనుకు గల ప్రకృతిసిద్ధమైన స్వరూపం పరిరక్షించబడేందుకు వీలుగా, అక్కడి వ్యవసాయాన్ని, రోడ్లు నిర్మాణాన్ని, చేపలపట్ట దొరువుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించాలని కొల్లేరు ప్రకృతి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ టి. శివాజీరావు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు పరిస్థు సమగ్రాభివృద్ధికి రు 50 కోట్లు ఖర్చుపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినదని, ఈ పథకాలను చేపట్టే ముందు శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, తదితరులు లోతుగా శాస్త్రీయ పరిశోధన జరుపడం అవసరమని శ్రీ శివాజీరావు ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

కొల్లేరులో రోడ్లు వేయడంవల్ల, వ్యవసాయం చేయడంవల్ల, చేపల పెంపకం పరుపుల నిర్మాణంవల్ల కొల్లేరు ప్రకృతిసిద్ధమైన స్వరూపం ఎలా దెబ్బతినబడి ఆయన ఫొటోల ద్వారా పత్రికలవారికి చూపించారు.

ఉయ్యూరు, భీమడోలు, పెనుమాడ్ జంక్షన్‌లలోని ఎక్కిర ఫ్యాక్టరీల నుంచి విడుదలయ్యే రసాయనాలు కొల్లేరులో కలవడంవల్ల కొల్లేటి నీరు కలుషితమై పోతున్నదని ఆయన తెలిపారు. కొత్తగా ఎద్ద బ్యాంకు నిర్మించాలని, దీని ద్వారా పరస్పులో నీటివట్టం అయిదు అడుగులలోను కన్పిత్తగ్గకుండ చూడాలని శ్రీ రావుకోరారు.

కిష్కింధా కాండ

యామిలోల పద్మనాభ స్వామి

63 వ సర్గ

:— ముని ప్రభావం :—

ఋషేర్విశ్రా కరస్యేవ
ప్రభావాద మితాత్మనః 10
ఆదిత్యరశ్మి భర్గాద్వా
పక్షౌస్మే పునరుత్తిదౌ
యౌవనే వర్తమానస్య
మమాసీద్యః పరాక్రమః 11
తమేవాద్యా నుగచ్ఛామి
బలం పౌరుషమేవ చ
చూశారా! ఆ మహానుభావుడు నితాకర మహామునిప్రభావం! సూర్యరశ్మికి దగ్గ ముల్లైపోయిన రెక్కలు మళ్ళీ నిగనిగలాడుతూ రిలాపుట్టాయో! అంతేకాదు. యౌవనములో ఉన్నపుడు నాకుఉండే బలపరాక్రమాలూ, శౌర్య సాహసాలూ నాలో గంతులువేస్తున్నాయి ఇప్పుడు.

పరాక్రమ కియతాం యత్నః
సీతామధి గమిష్యథ 12
చెయ్యడంమంచిది. అన్నివిధాలా ప్రయత్నం. తప్పక సీతనమాచారం మీకు తెలుస్తుంది.

పక్షిలాభో మహాయం వ,
సిద్ధి వత్య యకారక,
ఇత్యుక్త్వాస హరీన్ సర్వాన్
సంపాతి, పతగోత్తమః 13
ఉత్పపాత గిరేశ్శృంగాత్
జిజ్ఞాసుః ఖగమోగతిం
ఇదిగో నాకు రెక్కలురావడం మీ పని సిద్ధిస్తుందని నమ్మకం చెప్తూంది అని పక్షిరాజు సంపాతి కొండశిఖరం మీంచి రివ్వున పైకెగిరిపోయాడు పక్షి గమనం ఎలాగుంటుందో తెలుసుకోవాలన్నట్టు.

తస్య తద్వచనం శ్రుత్వా
ప్రీతిసంహృష్ట మానసాః
బభూవుర్హరి శార్దూలాః
విక్రమాభ్య దయోన్ముఖాః 14
సంపాతి మాటలువిని వానరులంతా ఆనందపూర్ణ మనస్కులయినారు. తమ పరాక్రమం ప్రకటించడానికి సిద్ధపడ్డారు.

అథవనన సమానవిక్రమాః
సర్వవానరాః ప్రతిలబ్ధ పౌరుషాః
అభిజిదభిముఖాం దిశంయ యు
ర్వనకనుతా పరిమార్గ లోన్ముఖాః 15
వాయువులాగా వేగ పరాక్రమాలు కల వానర వీరులందరూ జాలిన పౌరుషాన్ని కుదుటపట్టి సీతాన్వేషణకై దక్షిణదిశాభిముఖంగా పయనించారు.

ఇది 63 — సర.

(సశేషం)

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ చెస్ చాంపియన్ షిప్

విజయవాడ, ఫిబ్రవరి 26 : డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు స్మారక ఆంధ్రప్రదేశ్ హోమ్ శాఖ ఛాంపియన్‌షిప్ పోటీలు మార్చి 18 నుండి 26 వరకు స్థానిక కృష్ణాబిల్డింగ్ క్రీడామందిరి హాలులోజరుగుతాయి.

రాష్ట్రంలోని చదరంగం క్రీడాకారులందరూ ఇందులో పాల్గొనవచ్చు. ఎంట్రీ ఫీజు రు. 10. ఎంట్రీలు మార్చి 17 లోగా శ్రీ ఎ. సాంబమూర్తి, ఆఫీసర్ ఇండస్ట్రియల్ బ్యాంకు మెయిన్ బ్రాంచి, విజయవాడ—1 అనే చిరునామాకు పంపించగలరు.

మనసినిమాలు

సార్... చెప్పులు తీసేశా! ఇంకా... పాట్టిగానేవున్నారు... కాస్త... వంగమంటారా

బూటు డోటు

మన సినిమాలలో హీరో హీరోయిన్‌లు కలసి డ్యూయెట్టు పాడి డాన్స్ చేస్తున్నప్పుడు హీరోకి బూటు ఉంటుంది. హీరోయిన్ ఖరీదయిన చీర కడుతుంది గాని కనీసం స్లిప్పరు కూడా వేసుకోదు. మన తెలుగు నటీమణులు తోడుపోకొని డాన్స్ చెయ్యలేరేమో?

శంటా ఉమాశంకర్ రెడ్డి, బరంపురం.



27-2-1982 శనివారం
శ్రీ సం. 1903 ఫాల్గుణం-8

దినఫలం

* మేషం : అనుకొన్నప్రకారం కార్యసాధన చేయగలరు. అధికారుల మూలాన జరుగదగిన పనులుంటే, కోర్టువ్యవహారాలుంటే, అప్పులవసూలు కావాలంటే అనుకూలదినం.
* వృషభం : పదిమందిలో ప్రతిష్ఠ తెచ్చుకొంటారు. ప్రజాహిత రంగంలో క్రమంలో పాల్గొను అవకాశం కలగటం, రాజకీయపుచిక్కులు కలగటం గమనించాలి.
* కర్కాటకం : పేరు అధికమయ్యే అవకాశమున్నది. దూరప్రాంతాలకు కొందరు పోయే అవకాశమున్నది. నూతన మిత్ర సందర్శనం, నూతనవ్యవహారజయం గల దినం.
* సింహం : మీ సహనం, పట్టుదల, చాకచక్యంవలన అనేకపనులు నెరవేరగల సమయం. రాజకీయవాదులకు సదవకాశములు లభించగల దినం.
* కన్య : చిత్రనిర్మాణ కార్యక్రమంలో విమర్శలయిన వారికి సదవకాశములు విచిత్రమైనవి, అమూల్యవస్తు సేకరణకు అవకాశంగల దినం.
* తుల : ఆదాయమున్నది. అవకాశాలు అనేకం చిక్కగలవను శుభవార్త శ్రవణమున్నది. దూరబంధువులు యింటికి రాగలరు. రాజకీయవాదులకు శుభదినం.
* వృశ్చికం : అనుకోకుండా ఒకానొక విషయంలో మీకు మేలుసంబవించేదినం. నూతనవ్యవహారాలు విజయవంతం కాగలవు. క్రీడారంగంలో కొందరకు సదవకాశాలుంటాయి
* ధనుస్సు : కళారంగంలో అనుభవం గడించినవారికి సదవకాశాలు, ధనాదాయం నాలు రంగాలలో ప్రగతికి, కొందరకు అప్పులువసూలు అయ్యేదినం.
* మకరం : నూతన వ్యవహారాలు టాయి. కొందరకు రాజకీయంగా మేలు సంభవించేదినం. ప్రయత్నాలకు దిగటం న్యాయం. ఉద్యోగస్థులకు, వైద్య వృత్తిలో మీకు మేలుంటుంది.
* కుంభం : వివాదపడవలసి వస్తుంది, మిత్రులతోనో, బంధువర్గీయులతోనో, అనేకాంశం సాయంకాలానికి అనుభవానికి రావచ్చు. ధనాదాయంగల దినం. ఆరోగ్యలోపం రానిదినం
* మీనం సంభాషణలో, పరులతో ప్రేమం చేయటంలో, బంధువులతో ముచ్చటించటంలో, రాజకీయరంగంలో ప్రయత్నాలు చేయటంలో, ఎంతో జాగ్రత్త వహించాలని గ్రహించాలి. వయసుమీరినవారు ఆరోగ్యవిషయంలో శ్రద్ధ వహించాలి.

విద్వాన్ కొటునత్యరంగయ్యశాస్త్రి

ఆంధ్రచిత్రవారపత్రిక

12-3-82 సంచిక

ముఖచిత్రం
నటి రాజ్యలక్ష్మి

కథలు :
5 సంగమం
ఒకరికోసం ఒకరు
తెగిన చెప్పు
గుడ్‌బై
అగుదాం ఆలోచించుకుందాం

సీరియల్స్ :
2 మనసు కథ
తార

వ్యాసాలు — శీర్షికలు : భగవదర్పణ | ధర్మ పథం |, వంటలు, డాక్టరు సలహాలు, బొమ్మల మహాభారతం, సినిమా, గేయాలు, కార్టూన్లు మొదలగునవి

మాడుగుసమస్య

(తూ. కింది మాదూరి సమస్య పంపిన వారందరికీ ఒక నెలరోజులపాటు 'ఆంధ్రపత్రిక' పంపుతాము. శాకర్యాస్ ఇట్ విజయవాడ, హైదరాబాద్ ఏడి కన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. సమస్య పూరించారు అప్పై మాత్రమే వాసి పంపాలి.)

మిడిదొడ్డి
ఇక్కడ ప్రాథమికబడికి భవనం లేదు
కలికి కిషన్, మిడిదొడ్డి, దుర్వాక తాలూకా, (మెదకు) 502115

సోమన్‌దేపల్లి
మాఊరిలో పాఠశాలా సదుపాయం లేదు.
ఎన్. రఘురాములు, సోమన్‌దేపల్లి, పెనుకొండ తాలూకా, (అనంతపురం) 515122

కోనేటిపురం
మాఊరిలో గ్రంథాలయం లేదు
జిల్లి ముసలయ్య, వెంకటస్వామి కుమారుడు, కోనేటిపురం, రేపల్లె తాలూకా (గుంటూరు)

మహిళావాణి

* పరకట్నం పరకట్నం నిషేధించాలంటూ నినాదాలు చేస్తూ ఆచరణలో పెట్టలేని యువకుల పాలిటి మృత్యుడు.
* వర్ణాంతర వివాహాలు ఈ వివాహాలకు ప్రస్తుతం నున్న సమాజంలో గౌరవం లేదు. మాటలలో తప్ప చేతలలో ముందుకు రాలేవ్వరూ.
* ప్రేమ వివాహాలు ప్రేమవివాహం పరస్పరావగాహనకు ఒకరొకరు అర్థం చేసుకొనుటకు వీలు అవుతుంది. పెద్దల అనుమతితో చేసుకుంటే మరీ మంచిది.
* నేటి వేలలు సామాన్య ప్రజలు తలుచుకోవడానికి కూడా భయపడేలా ఉన్నాయి నేటి వేలలు.
* నేటి విద్య: చదువుదామా వద్దా అన్న సందిగ్ధంలో పడేస్తుంది నేటి విద్య విధానం.

—ఎం. జేసి. విజయవాడ.

* పరకట్నం పరకట్నం నిషేధించబడేందుకు వీలుగా, అక్కడి వ్యవసాయాన్ని, రోడ్లు నిర్మాణాన్ని, చేపలపట్ట దొరువుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించాలని కొల్లేరు ప్రకృతి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ టి. శివాజీరావు విజ్ఞప్తి చేశారు.
* వర్ణాంతర వివాహాలు వర్ణాంతర వివాహాలు జరుగుట వల్ల సమాజములో కుల వ్యవస్థ నశించిపోవచ్చు.
* ప్రేమ వివాహాలు కేవలం ఎదుటివ్వు ఆకర్షణకు లోబడిన ప్రేమ వివాహాలు పరిపక్వతనుంటలేదు.
* నేటిసినిమాలు కేవలం వ్యాపారధోరణితో కొనసాగు చున్నవి.
* నేటి రాజకీయాలు సమాజంలో అశాంతిని రేపుతున్నవి.
* నేటి వేలలు సమాజం కంటే అతివేగముగా పరుగెడుచున్నవి
* నేటి విద్య నేటి విద్య సరిగా లేదు. కొన్ని సంస్కరణలు చేయుట వుంచిది.

—పి. మాణిక్యాంబ, పుండ్లపేట

హరిజనుల భూములు స్వాధీనం: ప్రతిపక్షాల ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలోని ధన్యాగ్రామంలో 20 హరిజన కుటుంబాలకు చెందిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు రాజ్యసభలో ప్రతిపక్షాల వారు ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు.

ఎర్రగుడా నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జీవ్నారాయన్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యకలాపాలకు భూమిని సేకరించేటప్పుడు నీ, నా అనే తేడా ఉండవని. అది హరిజనుడి భూమైనప్పటికీ, హరిజనేతరుడి భూమైనా సరే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని వివరించారు.

"బలహీన వర్గాలకు" చెందిన భూమిని, వారికి జీవనోపాధికిగాను స్వాధీనం చేసుకోవడానికి వేరే భూమి చూపించకుండా, ప్రభుత్వం తీసుకోవడంలోని అవుచిత్యాన్ని శ్రీయుతులు సత్యపాల్ మాలిక్, [illegible] షా, ఎన్.పి. నందా, కె. మహా[illegible], షాబుద్దీన్, ఇంకా అనేకులు ప్రశ్నించారు.

భూమి ఈ 20 హరిజన కుటుంబాలకు చెందినట్టు పట్టాలలో స్పష్టంగా లేదని, అందువల్ల ప్రభుత్వం ఎవరికీ పరిహారం చెల్లించాలని మంత్రి అడిగారు.

బలహీన వర్గాలకు చెందిన వారి భూమిని స్వాధీనం చేసుకునేటప్పుడు ప్రభుత్వం మానవీయ దృక్పథాన్ని అవలంబిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

భూమి ఎవరిదో మంత్రిత్వశాఖ రికార్డులను చూసి ఎంటుకు తెలుసుకోరాదని ప్రశ్నించగా మంత్రిత్వ శాఖ వద్ద ఆ వివరాలు లేవని మంత్రి చెప్పారు.

ఈ కుటుంబాలకు పరిహారం ఇవ్వకపోతే, స్వేచ్ఛగా చేసుకోవడానికి వేరే భూమి లేకుండా వారు ఎలా జీవించగలరని శ్రీ షాబుద్దీన్ ప్రశ్నించారు.

ఈ విషయాన్ని పరిశీలించుతానని మంత్రి హామీ ఇచ్చారు. కాని భూమిని సేకరించడం తప్పనిసరైతే నివారణ నిమిత్తం దానిని వ్యయం చేసుకోవడం ఎప్పుడో జరిగిందని, ఈ విషయం అక్కడితో ముగిసిందని ఆయన చెప్పారు.

మరో వేతన సంఘం ప్రశ్న లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
మరో వేతన సంఘం ఏర్పాటు అవసరం లేదని ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ లోక్‌సభలో శ్రీ రాం విలాస్ పాస్వాన్ తదితరులకు తెలియజేశారు. కేంద్ర ఉద్యోగుల ప్రతినిధులతో డి.ఏ. వాయిదాల చెల్లింపు పద్ధతి గురించి సంప్రతింపులు జరుగుతున్నాయన్నారు. శుక్రవారానికి 4 వాయిదాలు బకాయి [illegible] వేతన వ్యవస్థ మూడవ వేతన సంఘం సిఫార్సుల ప్రాతిపదికపై రూపొందించబడి వుందని తెలియజేశారు. ధరలస్థాయి 12 పాయింట్ల నగలు 272 పాయింట్లు (1960—100) దాటితే ప్రభుత్వం పునఃపరిశీలించి డి.ఏ. పథకం విస్తరింపచేయాలా లేక వేతనాల స్కేళ్ళను సవరించాలా అనే విషయమై నిర్ణయం చేయవలసి వుంటుందని వివరించారు. అయితే 272 పాయింట్లు దాటాక వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేయలేదన్నారు.

2——

హైజాకింగ్ నిరోధానికి ఎలక్ట్రానిక్ పరికరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
విమానాలను బలవంతంగా దారి మళ్ళించకుండా నిరోధించడానికి ప్రభుత్వం ఎలక్ట్రానిక్ సాధనాలను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ ఎ.పి. శర్మ లోక్‌సభలో తెలియజేశారు.

ఆయన శ్రీ హరిహర్ సోరెన్ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రయాణికులు చేతి సంచుల్లో తెచ్చే సామానులను ప్రయాణికులను సోదాచేసే వారి వద్ద ఏవైనా ఆయుధాలు ఉన్నాయేమో కనిపెట్టగల అధునాతనమైన ఎలక్ట్రానిక్ పరికరాలను సమకూర్చాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి చెప్పారు. ఆయుధాలను కనిపెట్టే ఇటువంటి [illegible], ఒకటి కాని అంతకన్నా ఎక్కువ [illegible] 83 ఆళ్ళరుకు దేశంలోని విమానాశ్రయాలన్నిటిలో అమర్చాలని సంకల్పించినట్టు ఆయన తెల్పారు.

ప్రయాణికులు వెంట తీసుకువెళ్ళే సామానులను బాగా సోదా చేయడం, విమానం ఎక్కడానికి ముందు ప్రయాణికుల వద్ద ఆయుధాలేవైనా ఉన్నాయేమో సోదా చేయడం, గోటికి గుర్తింపుకారుల సహాయంతో విమానాశ్రయాలలోని కీలక ప్రాంతాలలో ప్రవేశాన్ని అదుపు చేయడం వంటి రక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి వివరించారు.

చక్కెర దిగుమతి ఉండదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
చక్కెరను దిగుమతి చేసుకునే ప్రతిపాదనేదీ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఎ. సంగ్మా లోక్‌సభలో తెలియజేశారు.

దేశవ్యాప్తం తాలూకా ప్రస్తుత పంపిణీ విధానంలో ఎటువంటి మార్పు చేయాలనుకోవడం లేదని మంత్రి తెల్పారు.

సహకారరంగం, పౌర సప్లయీస్ కార్పొరేషన్ల చిల్లర దుకాణాల ద్వారా, దేశీయ ధరల దుకాణాల ద్వారా కంట్రోలువస్త్రాన్ని ప్రజలకు సప్లయీ చేయడం కొనసాగుతుందని శ్రీ సంగ్మా తెలియజేశారు.

ఒక్క బొంబాయిలోనే కాకుండా దేశం అంతటా పత్తి మిల్లులలో నిల్వలు పేరుకుపోయాయని, అవసరాలు తగ్గడమే ఇందుకు ప్రధాన కారణమని మంత్రి చెప్పారు.

ప్రభుత్వం ఈ విషయాలను రిజర్వు బాంకు దృష్టికి తెచ్చినట్లు ఆయన తెల్పారు.

మార్చి నెలకు 4.21 లక్షల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25
మార్చి నెలకు, వినియోగదారులకై, కేంద్ర ప్రభుత్వం 4.21 లక్షల టన్నుల చక్కెరను విడుదల చేసింది.

ఇందులో 2.71 లక్షల టన్నులు తొలి కోటా. 1.5 లక్షల టన్నులు స్వేచ్ఛా విక్రయానికి విడుదల చేస్తారు.

ఉమర్‌కోటలో పోలీసుల అత్యాచారాలు: పట్నాయక్ ఒప్పుకోలు

భువనేశ్వర్, ఫిబ్రవరి 26
కొరాపుట్ జిల్లా ఉమర్‌కోటలో ఫిబ్రవరి 1వ తేదీన దురదృష్టకర సంఘటనలు జరిగిన సమయంలో అక్కడ 40 నుండి 50 కుటుంబాలపై పోలీసులు వివిధ స్థాయిలలో అత్యాచారాలు సాగించిన మాట నిజమేనని ఒరిస్సా శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ అంగీకరించారు.

కాని పోలీసు అత్యాచారాలపై న్యాయ విచారణ జరిపించాలన్న ప్రతిపక్షాలు, పాలక పక్షమైన కాంగ్రెస్ (ఐ)కి చెందిన ఒక సభ్యుడు చేసిన విజ్ఞప్తిని ఆయన తిరస్కరించారు. న్యాయ విచారణ వల్ల కాలహరణ సంభవిస్తుందని. ఈ సంఘటనలపై దర్యాప్తు జరిపి మార్చి 31 నాటికి నివేదిక సమర్పించవలసిందిగా ప్రభుత్వం ఈ వరకే దక్షిణ ప్రాంత రెవిన్యూ డివిజనల్ కమిషనరును ఆదేశించిందని ఆయన చెప్పారు.

దోషులపై చర్య తీసుకుంటామని ఆయన తెల్పారు. ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలపై కాంగ్రెస్ (ఐ) సభ్యుల సావధాన తీర్మాన నోటీసులపై శ్రీ పట్నాయక్ ఈ ప్రకటన చేశారు.

చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ రు. 14,267 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
జనవరి 29 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ రూ. 14,267 కోట్లు. లోక్‌సభకు ఈ విషయం తెలియచేయబడింది.

వీటిలో రూపాయినోట్లు నాణాల విలువ 1981 డిశంబరు 25 నాటికి రు. 363 కోట్లు. గత మే 31 నాటికి చిల్లర నాణాల విలువ రు. 291 కోట్లు. శ్రీ మాధవరావు సిందియాకు ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ ఈ సంగతి తెలియజేశారు.

చలామణిలో ఉన్న కరెన్సీ విలువ రు. 14,267 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
జనవరి 29 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ రూ. 14,267 కోట్లు. లోక్‌సభకు ఈ విషయం తెలియచేయబడింది.

వీటిలో రూపాయినోట్లు నాణాల విలువ 1981 డిశంబరు 25 నాటికి రు. 363 కోట్లు. గత మే 31 నాటికి చిల్లర నాణాల విలువ రు. 291 కోట్లు. శ్రీ మాధవరావు సిందియాకు ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ ఈ సంగతి తెలియజేశారు.

ఫిలిప్ రాకుమారుని భారత్ సందర్శన

బొంబాయి, ఫిబ్రవరి 26:
ఎడింబర్ డ్యూక్, ఫిలిప్ రాకుమారుడు జయపురానికి 28 న వస్తారు. మూడు రోజులు పాటు భారత్‌లో వుంటారు.

గత వారంలో ఈయన ప్రపంచ వన్యప్రాణి నిధి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. తొలిసారిగా భారత్ వస్తున్నారు. ప్రకృతి— ప్రకృతి సంపదల పరిరక్షణ విషయాల అంతర్జాతీయ సంస్థ సమావేశాలకు హాజరవుతారు. ఆసియా ఏనుగుల గురించిన అధ్యయన బృందం వారికి— ఏనుగుకు మధ్య ఘర్షణగురించి వివరించి పరిశీలన జరపవుతుంది. ఏనుగులు అంతరిక్షణకుతగుసిఫార్సులుచేస్తుంది.

హెలికాప్టర్ కూలి 11 మంది మృతి

కువాలాలంపూర్, ఫిబ్రవరి 26:
హెలికాప్టరు కూలి గురువారం సాయంత్రం 11 మంది మరణించారు. మరణించిన వారిలో నలుగురు ఫిలిప్పీన్లు అయిదు గురు మలేసియన్లు ఇద్దరు సింగ్కపూర్ వాసు ఉన్నారు. పోలీసులు ఈ సంగతి తెలియచేశారు.

ఐయిలు దేరిన వెంటనే ఆ హెలికాప్టర్ టెంటింగ్ హై లాండ్సులో ఒక కొండ మీద కూలిపోగా ఈ ప్రమాదం సంభవించింది. హెలికాప్టర్‌లోని 11 మందిలో ఆరుగురు మహిళలు.

వాతావరణకాలుష్యనిరోధం: అంటార్కిటికా ప్రాధాన్యత

బొంబాయి, ఫిబ్రవరి 26:
ప్రపంచంలో వాతావరణ కాలుష్య నిరోధానికి జరిగే పరిశోధనలన్నింటికీ అంటార్కిటికా అధ్యయన కేంద్రంగా ఉపయోగపడుతుందని అంటార్కిటికా యాత్ర సాగించిన లౌరి భారతీయ బృందం నాయకుడు డాక్టర్ ఎస్. జడ్. కాశీం తెల్పారు.

ఇత్కడి కేంద్ర మత్స్య విజ్ఞాన సంస్థలో జరిగిన అభినందన సభలో మాట్లాడుతూ ఆయన తన అనుభవాలను వివరించారు. ప్రపంచంలో వాతావరణ కాలుష్యం లేని ప్రాంతం ఒక్క దక్షిణ ధృవప్రాంతం మాత్రమేనని ఆయన చెప్పారు. అక్కడ సహజ వనరులను కలుషితము చేయటానికి డి. డి. టి. రేణువులుగాని క్రిమిసంహారక మందుల రేణువులు గాని లేవని చెప్పారు. వాతావరణ స్థితిగతులపై సమాచారాన్ని సెకరించడానికి దక్షిణధృవ ప్రాంతం సహజ సిద్ధమైన ప్రయోగశాలలాగా ఉపయోగపడుతుందని భారత్ అభిప్రాయపడుతున్నట్టు ఆయన చెప్పారు. తుపానులు ఋతుపవనాలు ఉద్భవించేది అక్కడనేనని ఆయన చెప్పారు.

అంటార్కిటికాలో భారత బృందం నెలకొల్పిన మనుష్యులు లేని కేంద్రం "దక్షిణ్‌గంగోత్రి" శాస్త్రీయ మ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా ఈ సమాచారాన్ని [illegible] జేస్తున్నట్టు తెలియజేశారు.

ఆ ప్రాంతానికి విశ్రాంతి [illegible] తప్పిపోతే అతడికి కనీసం ఐదు రోజులకు సరిపడే పదార్థాలతో ఒక శరణార్థి శాల ఈ కేంద్రంలో ఏర్పాటు చేయబడి [illegible] తెల్పారు.

భారత శాస్త్రజ్ఞబృందం దేశంలోని వివిధ పరిశోధన సంస్థలకు సరఫరా చేయడానికి కిలోమీటరుకు కొన్ని శాంపుల్సు తెచ్చిందని, వాటిలో గాలి మంచు, రాళ్లు పురుగులు, గడ్డి మున్నగునవి ఉన్నాయని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26.
ఆసియా క్రీడల సంబంధంగా కేంద్ర ప్రజాపనుల విభాగం ఇంటివరకు 21120 టన్నుల సిమెంట్‌ను ఉపయోగించిందనీ మరో 4480 టన్నుల సిమెంట్ ఉపయోగించే అవకాశం ఉందని విద్యాసహాయ మంత్రి శ్రీమతి షీలా కౌల్ రాజ్యసభలో తెలియజేశారు.

ఇదిగాక ప్రజాపనుల విభాగం వలెనే ఇతర నిర్మాణ ఏజెన్సీల ద్వారా వస్తున్న సిమెంట్ కేంద్ర పంపిణీ లోదని అమె తెలిపారు.

[హి. స.]

సిద్దిపేట గణేశ్ వ్యాయామశాల నూతన కార్యవర్గం

సిద్దిపేట, ఫిబ్రవరి 26:
మెదక్ జిల్లా సిద్దిపేటలోని శ్రీగణేష్ వ్యాయామశాల సంఘం నూతన కార్యవర్గానికి ఎన్నికయిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ జి. క్రిష్ణాగౌడు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఎల్లాగౌడు, కార్యదర్శి శ్రీ ఎస్. మల్లయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ కె. అంజయ్య, శ్రీ బి. కిష్టయ్య, కోశాధికారులు : శ్రీ బి. ప్రకాశ్, బి. అంజయ్య, సలహా దారులు శ్రీయుతులు ఎం. నరేష్, ఎం. సత్యనారాయణ, బి. రమేష్, కె. సత్యయ్య క్రీడల కార్యదర్శి : ఎస్. లక్ష్మణ్. [కం].

— ం —

సమ్మె విరమణకు ప్రాగా టూల్స్ అధ్యక్షుని విజ్ఞప్తి

[ఆంధ్రప్రభ ప్రతినిధి]
హైదరాబాద్, ఫిబ్రవరి 26:
సమ్మె విరమించి, తక్షణం పనిలో చేరవలసిందిగా ప్రాగాటూల్స్ కంపెనీ అధ్యక్షుడు బ్రిగేడియర్ టి. ఎ. అబ్రహాం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వేతన సవరణ, ఇతర కోరికలకు సంబంధించి ప్రాగా కార్మికులు 2000 మంది పదిరోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.

సమ్మె విరమిస్తేనే వారి కోర్కెలను పరిశీలిస్తామని శ్రీ అబ్రహాం గురువారం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ఫ్యాక్టరీ చాలా ఏళ్ళుగా నష్టాలతో నడుస్తున్నది. కొన్నేళ్ళక్రితం రు. 438 లక్షల నష్టం ఉండగా, ఆ నష్టాన్ని గత ఏడాది రు. 136 లక్షలకు తగ్గించామనిచెప్పారు.

మరో ప్రభుత్వరంగ పరిశ్రమలో ఉన్నంత స్థాయిలో ప్రాగాలో జీతాలు ఉన్నాయనిచెప్పారు. తాత్కాలికంగాజీతంపై అదనంగా తలా రు. 60 ఇస్తామని, మరో రు. 20 కూడా ఇస్తామని చెప్పామని, దాని కార్మికులు సమ్మెకు తలపడ్డారని తెలిపారు.

చర్చలలో ప్రస్తావించిన విషయాలను వక్రీకరించి, కార్మికులను నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంటీన్, రవాణా చార్జీల విషయంలో కూడా ఎక్కువ లాభం లేదని కాంటీన్ నష్టాలను కూడా యాజమాన్యం భరిస్తున్నదని చెప్పారు.

గుడుపల్లిలో హరిజన బాలుర హాస్టల్‌కు శంఖుస్థాపనోత్సవం

నల్గొండ, ఫిబ్రవరి 26:
నల్గొండ జిల్లా చౌటకొండ తాలూకాలోని గుడుపల్లి గ్రామంలో హరిజన బాలుర వసతిగృహానికి గ్రామ సర్పంచి శ్రీ కృష్ణమూర్తి శిలాఫలక ప్రారంభోత్సవం చేశారు.

ఈ వసతి గృహంలో దాదాపు 100 మంది హరిజన బాలురకు వసతి సౌకర్యం కలుగుతుంది.

ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సర్పంచ్ శ్రీ కృష్ణమూర్తి, మాట్లాడుతూ గ్రామంలోని హరిజనులు తదితర బలహీనవర్గాల వారికి అభ్యున్నతి కొరకు శాయశక్తుల కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

ఈ హాస్టలు నిర్మాణాన్ని సత్వరంగా పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కోదేరు రంగారావుకి శ్రీ కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

కర్నూలు కల్పలతా సూపర్ బజార్

కర్నూలు, ఫిబ్రవరి 26:
ఇటీవల ఎన్నికలలో కర్నూలు కల్పలతా సూపర్ బజార్‌కు నూతన అధ్యక్షులుగా శ్రీ డి. స్వేచ్ఛా కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీ జంపాల తిమయ్య, ఎన్నిక అయ్యారు. డైరెక్టర్లు శ్రీ యం. డి. గౌసు శ్రీ ఇ. డేవిడ్, శ్రీ టి. రవిప్రకాశ్, శ్రీ సి. దాదావియ్యా, శ్రీ యస్. ఎల్లా రెడ్డి, శ్రీ యస్. నీరంజనేయ కుమార్, శ్రీ కె. నూర్యనారాయణ రెడ్డి.

అక్రమ గర్భవిచ్ఛిత్తి నరికట్టేందుకు తిరిగి చట్టం అమల కు యోచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
అక్రమ గర్భవిచ్ఛిత్తి సంబంధిత చట్టాన్ని అమలుపరచడానికి ఆలస్యమైన 1971 లో అమలు పరచిన గర్భవైఫల్య చట్టం విషయమై సమగ్ర పరిశీలన చేయవలసిన అవసరం ఉందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి శ్రీ బి. శంకరానంద్ రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీయుతులు కమలాపతి త్రిపాఠి, సలుగురు సభ్యుల సవరణ తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశంలో ప్రతి సంవత్సరం అక్రమ గర్భవిచ్ఛిత్తి వల్ల సుమారు అరు లక్షలమంది స్త్రీలు మరణిస్తున్నారని వారు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రాగా మంత్రి సమాధానమిస్తూ, ఈ సమస్య లక్ష్యం సాంఘిక, వైద్యక ప్రయోజనాలు మరుగుపడి ఉన్నాయి, అక్రమ సంబంధాల వల్ల గర్భవిచ్ఛిత్తి స్త్రీలు నిమిత్తం గర్భవిచ్ఛిత్తి పాల్పడుతారని, కాని ఒక్కరికి మరణ సంభవించిందని అన్నారు.

దేశంలో 1972లో 24 వేల గర్భవిచ్ఛిత్తి వ్యాయామాలు జరిగాయనీ, 1981 లోపటి సంఖ్య రెండు లక్షల 55 వేలకు పెరిగిందనీ తేలింది, గర్భనిరోధకాలను కన్న స్త్రీలు సక్రమమైన పద్ధతి విధానాలు అవలంబిస్తున్నట్లు పూర్తిగా పెరిగిందని శ్రీ శంకరానంద్ తెలిపారు.

గర్భవిచ్ఛిత్తికి కుటుంబ నియంత్రణకార్యక్రమానికి సంబంధం లేదనీ, ఈ చట్టాన్ని సమాజవ్యవస్థ, ఆరోగ్యపరిస్థితుల కనుగుణంగా పరిష్కరించిన గర్భాన్ని తొలగించుకోడానికి మహిళలకు అనుమతి గర్భవిచ్ఛిత్తి పాల్పడుతారనీ, కాని ఒక్కరికి మరణ సంభవించిందనీ మంత్రి శ్రీ శంకరానంద్ రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీయుతులు కమలాపతి త్రిపాఠి, సలుగురు సభ్యుల సవరణ తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశంలో 1972లో 24 వేల గర్భవిచ్ఛిత్తి వ్యాయామాలు జరిగాయనీ, 1981 లోపటి సంఖ్య రెండు లక్షల 55 వేలకు పెరిగిందనీ తేలింది, గర్భనిరోధకాలను కన్న స్త్రీలు సక్రమమైన పద్ధతి విధానాలు అవలంబిస్తున్నట్లు పూర్తిగా పెరిగిందని శ్రీ శంకరానంద్ తెలిపారు.

త్వరలో మంత్రివర్గం విస్తరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ప్రస్తుతానికి 50 మంది సభ్యులు ఉంటారు

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ, పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి. తివారీలతో సమావేశమైన పిమ్మట మంత్రివర్గం ఖరారు చేయబడింది.

తర్వాత తాను మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతానికి మంత్రివర్గం రెండందేలుగా వుంటుంది. మంత్రివర్గంలో మంత్రులు సహాయ మంత్రులు వుంటారని ఆయన చెప్పారు.

తమ మంత్రివర్గం అవిభాజ్యం హైదరాబాదులో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తుందని శ్రీ వెంకట్రామ్ తెలియజేశారు.

మంత్రులు తమ శాఖల కేటాయింపులు తరువాత చేయడానికి తాను ఢిల్లీలోనే వుంటానని ఆయన చెప్పారు.

రేపు ఉదయం ఆయన తిరిగి హైదరాబాదు వెళ్తున్నారు.

మంత్రివర్గం సంఖ్య మాత్రమే ముఖ్యమంత్రి చెప్పారు కాని ఎవరికి మంత్రి పదవులు లభించేదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

మంత్రి వర్గం సభ్యుల జాబితా బయటకు అయిపోయింది కనుక. ఇక్కడికి వచ్చిన శాసన సభ్యులు పలువురు నేడు తిరుగు ప్రయాణం సన్నాహాలలో ఉన్నారు. అయితే ఇంకా పెక్కుమంది శ్రీ మూపనార్. పి.వి. ప్రభృతులను కలిసి కొంటున్నారు.

మంత్రివర్గంలో పదిమంది సహాయ మంత్రులు వుంటారని శ్రీ వెంకట్రామ్ చెప్పారు. బలహీన వర్గాలకు, స్త్రీలకు ఇతర వరాలకు తగు ప్రాతినిధ్యమిస్తామన్నారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలకు ప్రాతినిధ్యం నిష్పత్తిని (3:2) నిర్దేశించే పెద్దమనుషుల ఒప్పందాన్ని పాటిస్తామని ఆయన చెప్పారు.

పార్టీ ఫిరాయింపుదార్లకు మంత్రివర్గంలో స్థానం వుంటుందా అని ప్రశ్నించగా వారిని పార్టీలో చేర్చుకున్నాం ఇప్పుడు పటిష్ఠంచేసే కార్యక్రమంలో వారు కూడా పాల్గొనేట్లు చేయడానికి కృషి చేస్తాను వారిలో పార్టీకి, ప్రభుత్వానికి ప్రజలకు సేవచేయగలిగినవారు వుంటే, తప్పకుండా తీసుకుంటాను అని ముఖ్యమంత్రి చెప్పారు.

మంత్రుల జాబితాను బయట చేసేలోపల శ్రీ వెంకట్రామ్ ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీని, పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. డి. తివారీని కలుసుకున్నారు. ఆయన రేపు ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామ్ నేటి మధ్యాహ్నం ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మూపనార్‌తోను, విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతోను సంప్రదింపులు జరిపారు.

ఏ మంత్రివర్గంలో శ్రీయుతులు కోన ప్రభాకరరావు, ఎన్. జనార్దన రెడ్డి, సంతోష వెంకటరెడ్డి, కొండయ్య చౌదరి, నాదెళ్ల భాస్కరరావు, అమరనాథ రెడ్డి, పి. వి. చౌదరి, మాగంటి రాజారావు, నరోజినీ పుల్లారెడ్డి, వెంకటస్వామి, జగారెడ్డి, వెంకటేశ్వరరావు, కేశవరావు, పాయగ్రీవాచారి, రాజశేఖర రెడ్డి, చంద్రబాబునాయుడు తప్పక ఉంటారని విన్నారు.

పశ్చిమ [illegible] జిల్లాలో శ్రీ వి. ఏ. అజీజుల్‌పాటు శ్రీ కృష్ణరాజు రాజకుమారి, శ్రీ సత్య నారాయణరాజుకు గాని అవకాశం ఉండ వచ్చునని తెలుస్తోంది.

హైదరాబాదులో

(ఆంధ్రప్రతిక ప్రతినిధి)
హైదరాబాదు, ఫిబ్రవరి 26:
మంత్రివర్గ జాబితా తయారీ ఒక కొలిక్కి రావడంలో హైరానీకం వెళ్లిన నలుగురు మాజీ మంత్రులు, శాసన సభ్యులు శుక్రవారం ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు.

మాజీ మంత్రులు శ్రీయుతులు టి. పాయగ్రీవాచారి, ఎడ్లపాటి వెంకట్రావు, నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంటు సభ్యుడు ఎం. రాంగోపాల్ రెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు ముఖ్య సిరీషా, యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు శ్రీ వి. హనుమంతరావు తదితరులు ఈ రోజు ఉదయం విమానంలో హైదరాబాదు చేరుకున్నారు.

మంత్రివర్గం తుది జాబితా తయారయ్యే వరకు వేచి వుండడం కోసం ఇంకా చాలా మంది శాసనసభ్యులు, మంత్రులు ఢిల్లీలోనే వున్నారు. ఈ రోజు సాయంత్రం ముఖ్యమంత్రితో పాటు అదే విమానంలో హైదరాబాద్ తిరిగి రాడానికి అనేక మంది ఢిల్లీలోని (బ్రూబెల్) ఏజన్సీలతో హైరానీలు నడిపినట్లు తెలిసింది.

రైళ్లలో కూడా అనేక మంది హైదరాబాద్‌కు తిరుగు ముఖం పట్టినట్లు తెలియ వచ్చింది.

అప్రెంటిస్‌ల స్టయిపెండ్ పెంచిందెవరు?

హైదరాబాదు, ఫిబ్రవరి 26:
కేంద్ర ప్రభుత్వం అప్రెంటిస్‌ల స్టయిపండు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వగా ఈ ఉత్తర్వులు రాష్ట్రప్రభుత్వం కృషి వల్లనే వచ్చిందని మాజీమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర అప్రెంటిస్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జగన్మోహనరావు విమర్శించారు.

అఖిల భారత అప్రెంటిస్ కౌన్సిల్ సమావేశంలో 1980 డిసెంబరు 23 వ తేదీన స్టయిపండు పెంచాలని నిర్ణయించగా ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ కనబరచకపోవడం వల్ల సంవత్సరం అనవసరమైనదని, ఇప్పటికైనా అప్రెంటిస్‌లు తమ ఉద్యమాన్ని నెలరోజులు కొనసాగించినందుకే ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చినాయని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు ఆంధ్రప్రదేశ్ 1982 ఫిబ్రవరి 9 వ తేదీ ప్రకారం 1961 చట్టం క్రింద అప్రెంటిసులుగా చేరిన వారందరికీ ప్రభుత్వ స్టైపేటు యాజమాన్యాలు మొదటి సంవత్సరం 230 రూపాయలు, రెండవ సంవత్సరం 260, మూడవ సంవత్సరం ఐ టి ఐ ప్యాస్ అయిన వారికి 300, నాలుగవ సంవత్సరం 350 రూపాయలు జనవరి 26 నుండి చెల్లిస్తారు.

అప్రెంటిస్‌ల స్టయిపండ్ పెంచినందువల్ల కొన్ని స్టైపేటు సంస్థలు అప్రెంటిస్‌లను తొలగించే అవకాశముందనీ, ఇక ముందుకూడా తీసుకోవడానికి వెనుకాడవచ్చుననీ, కాని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి పరిశ్రమలో 1:7 అనుపాతంతో సాంకేతిక అప్రెంటిస్‌లను, 1:3 అనుపాతంతో వాణిజ్య అప్రెంటిసులను తీసుకోవాల్సి ఉన్నందున ప్రభుత్వం ఈ అనుపాతం సక్రమంగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో 25 శాతం వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వు వచ్చిందనీ, జనవరి 7న. గత సంవత్సరం డిసెంబరు 16 న జరిగిన చర్చలలో మాజీమంత్రి శ్రీ వి. జనార్దన రెడ్డి, అధికారులు పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న సిబంధనలు ఐ. టి. ఐ. ప్యాస్ అయిన విద్యార్థులకు వర్తింపకుండా చేస్తామని అన్నారనీ సాధారణ లెక్చరులు, కంపార్ట్ మెంబర్‌గా ప్యాస్ అయినవారికి కూడా ప్రవేశం ఉంటుందన్నారు. సాయం కళాశాలలో కూడా 25 శాతం వెయిటేజీ ఇస్తామని, దీని కనుకూలంగా నిబంధనలు సడలిస్తామని అన్నారనీ, కాని ఉత్తర్వులు 25 శాతం ఉదయం కళాశాలలో వెయిటేజీ ఇచ్చారనీ, నిబంధనలు కూడా తొలగించలేదని ఆయన అన్నారు.

50 శాతం ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను కఠినంగా అమలు పరుచుతామని అల్విన్స్, ప్రాగాటూల్స్ ఇతర సంస్థలలో ఉన్న ట్రయినీస్‌లను పర్మనెంట్ చేస్తామని చెప్పారనీ, కాని అల్విన్‌లో ఉన్న 400 మందిని ఇంతవరకు పర్మనెంట్ చేయలేదనీ, అంటూ అల్విన్స్ యాజమాన్యం మొండి వైఖరి వహించితే తీవ్ర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

తక్షణం వారిని పర్మనెంట్ చేసి మిగతా కంపెనీలలో ఇచ్చే గ్రేడ్ ఇవ్వాలని శ్రీ రావు విజ్ఞప్తి చేశారు.

మిగిలిన కోర్కెలను త్వరలో పరిష్కరించుతామని చెప్పినప్పటికీ ప్రస్తుతం వాటినిగురించి ఆలోచించే వారులేరనీ, తక్షణం ప్రభుత్వ ఉత్తర్వులు అమలు పరచాలనీ, అప్రెంటిస్‌లపై పెట్టిన తప్పుడు కేసులను కొట్టివేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. (హి. స.)

సభలు-సమావేశాలు

సాయంత్రం 6 గంటలకు: రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక వ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

ఇందు మూలముగా తెలియపరచడమేమనగా తేది 1—4—1982 నుండి 31—3—1983 వరకు అనగా ఒక సంవత్సరము డిప్యూటి డైరక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ (గవర్నమెంట్ గార్డన్స్) ఉద్యానవనములు సర్కారి నీరడా, హైదరాబాదుకు తదిగువ ప్రకటింపబడిన వస్తువుల సరఫరా చేయుటకు తేది 24—3—1982వ రోజున మధ్యాహ్నము 2 గంటల వరకు డిప్యూటి డైరక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ గవర్నమెంటు గార్డన్సు (ఉద్యాన వనములు) గారిచే సీలు చేయబడిన టెండర్లు స్వీకరింపబడును. దగువ నంతకందారుని కార్యాలయములో అదేరోజున మధ్యాహ్నము 3 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరు దారు గాని వారి తరపువారు గాని హాజరుకావచ్చును.

సంఖ్య.	వస్తువులు.	డిపాజిట్టు. రు.	టెండరుపారం ఖరీదు. రు.
1.	ఎరువులు.	3635	5—20
2.	చీపుర్లు, తట్టలు.	221	5—20
3.	వివిధరకములైన లోట్లు	1820	5—20
4.	జంతువుల మేత ఎండుగడ్డి మరియు పచ్చిగడ్డి.	280	5—20
5.	చున్నీ, ఎరువు నూకలు మొదలగునవి.	105	5—20

వస్తువుల సంవత్సర అంచనా పట్టికలు ఈదిగువ సంతకదారుని కార్యాలయములో పనిచేయు దినములలో ఏ సమయమునందైనను పరిశీలించవచ్చును.

టెండరు దారులు హద్దు సంతకదారుని కార్యాలయములో తేది 16—3—82 నుండి 22—3—1982 వరకు పనిచేయు దినములలో ఏ సమయమునందైనను పైన పుదహరించిన రేట్ల ప్రకారము ధర చెల్లించి టెండరు ఫారము పొందవచ్చును.

ఇ. యం. డి. డబ్బును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు నందు కె. డిపాజిట్సు అండ్ అడ్వాన్సు, బి. డిపాజిట్సు నెట్ విదౌరింగ్ ఇంటరెస్టు 843 సివిల్ డిపాజిట్సు 06 సెక్యూరిటి డిపాజిట్సు జమ కట్టి ఒరిజినల్ చలానా, ఇన్‌కమ్ మరియు సేల్సు టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను టెండరు ఫారంతో పంపవలెను.

నిరంజన్ లాల్ షా

డ్యూటి డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్
(గవర్నమెంట్ గార్డన్స్
ఉద్యాన వనములు, హైదరాబాదు. (అం.ప్ర.)

DIPR No. 299/Advt/C2/82

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయము (ప్రాజక్టు) సర్కిల్,) పి. సి. కాంప్లెక్స్ బిల్డింగ్, 5వ అంతస్తు, హెచ్. ఎస్. లేక్ వద్ద, టాంక్‌బండ్, హైదరాబాద్—500029.

No. 131/PRS/82

షారు టెండరు నోటీసు

No. 13 SE/(P)DB/MCH/81 — తేది : 20—2—82

ఈ క్రిందివివరములచొప్పున డిపార్టుమెంటువారి ఎన్నుకుంటేయబడిన నిర్ణీత పారమున లో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (ప్రాజక్టు సర్కిల్,) మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు ధాని సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్, బిల్డింగ్, 5వ అంతస్తు, హెచ్. ఎస్. లేక్ వద్ద, టాంక్‌బండ్, హైదరాబాద్—500029 నందు గల తమ కార్యాలయములో 17—3—1982 తేదీన మ. 3గం. వరకు తీసుకోబడును.

పదరు టెండర్లు అదేరోజు మ. 3—30 గం. కు తెరువబడును.

2. మునిసిపల్ కార్పొరేషన్‌ఆఫ్ హైదరాబాదులో క్రొత్తనిబంధనల ప్రకారం ఇదివరకు రిజిస్టర్డు కాకుండు కాంట్రాక్టర్లు మరియు ఒక వేళ రిజిస్టరై వుండి రెన్యూవల్ చేయించుకోకుండువున్న కాంట్రాక్టర్లు టెండరు పెట్టకూడదు పే క్రొత్త నిబంధనల ప్రకారం రిజిస్టరు కావలెను. లేదా రిజిస్టరై వుంటే రెన్యూవల్ చేయించుకోవలెను. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి వరిస్థితులలోను వాపసు చేయబడదు. ఒకవేళ కారణమేమి టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. పోస్టల్ ఖర్చులకయ్యే డబ్బు అడగంగారు. 15 లేదా పైన పట్టిన చోటనే వుండును. పోస్టల్ అలస్యం జరిగినా లేదా డాక్యుమెంట్లు పోయినను ఆ డిపార్టుమెంటుకు ఎట్టి బాధ్యత లేదు.

3. (ఎ) టెండరు డాక్యుమెంట్లు ఖరీదును స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు పేర్మనుమునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు (ప్రాజక్టులో చలాను రూపములో చెల్లించవలెను. మరియు పై పొందిన చలానా టెండర్లకై పంపుదరఖాస్తులో జతపర్చి దరఖాస్తు దారునిపూర్తి పోస్టల్ చిరునామా వ్రాసి పంపవలెను.

(బి) రాష్ట్రంలోపలగల టెండరుదారుల విషయంలో ధరవత్తు సొమ్ము చలాను రూపంలో తప్పనిసరిగా టెండరు దారుల ధరవత్తు సొమ్ము చలాను లేదా షెడ్యూల్డు బ్యాంకులు లేదా స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియాసూండి పొందిన డిమాండు డ్రాఫ్టుల రూపంలో చెల్లించవచ్చును. చలాను లేదా డిమాండు డ్రాఫ్టు టెండరుతో తప్పక జతపరుపవలెను. ధరవత్తు సొమ్ము లేకుండ దాఖలుపర్చిన టెండర్లు అచ్చితంగా తిరస్కరించబడును. ధరవత్తు సొమ్మును టెండరు నోటీసులో నిర్దేశించిన విధంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిటీబ్రాంచి, పత్తర్‌ఘట్టి, హైదరాబాదు—500002 అం. ప్ర.లో. **G. Deposits and Advances (1) Personal Deposits** అను హెడ్ ఆఫ్ అకౌంటుక్రింద స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు పేర్న మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు ఖాతాకు జమకట్టవలెను.

4. ఏకారణములు తెలుపకుండగనే టెండర్లను పాక్షికంగా పూర్తిగా లేదా అన్నిటెండర్లను తిరస్కరించు అధికారం టెండరు అంగీకరించు అధికారికిగలదు.

టెండర్లకై దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది : 11—3—1982 మ. 4గం. వరకు.

షెడ్యూళ్లు లభించు తేది : 12—3—1982 నుండి 15—3—1982 వరకు (ఆఫీసు పనివేళలలో)

ఇతర వివరాలు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజక్టు) సర్కిల్ ఆఫీసు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్ బిల్డింగ్, 5వ, అంతస్తు, హెచ్. ఎస్. లేక్ వద్ద టాంక్‌బండ్ రోడ్, హైదరాబాదు 500029 లోగల తమ కార్యాలయములో ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

వరుస నెం.	పనిపేరు.	ధరవత్తు సొమ్ము.	అమ్మకపు వస్తువులోసహా టెండరు డాక్యుమెంటు ఖరీదు.	పని పూర్తికి గడువు.	కాంట్రాక్టర్ల తరగతి.
1	2	3	4	5	6
1.	మసాబ్‌ట్యాంక్‌బండ్ రోడ్డు [తూర్పువైపున] మీద వెడల్పు చేసి భాగంపైన డబ్ల్యు బి ఎం రోడ్డునిర్మించు కాలిబాటను ఏర్పాటుచేయుట.	రు. 3000	రు. 55—00	2 నెలలు.	III వ తరగతి ఆపైన.

(సం) యస్. పి. లక్ష్మణాచార్యులు,
బి ఎస్ సి, బి. ఇ. ఎం. ఇ. (పి. హెచ్.) ఎం. ఐ. ఇ.,
A/C సూపరింటెండింగ్ ఇంజనీర్,
(ప్రాజక్టు సర్కిల్) ఎం.సి. హెచ్.

పటాన్‌చెరులో పారిశ్రామిక శిక్షణ కేంద్రం త్వరలో ప్రారంభం

సంగారెడ్డి, ఫిబ్రవరి 26:

పటాన్‌చెరులో నిర్మిస్తున్న పారిశ్రామిక శిక్షణ కేంద్రం త్వరలోనే ప్రారంభించబడుతుందని కలెక్టరు కె.మోహన్ సి. గాయత్రి రాజుచంద్రన్ తెలిపారు. ఈ కేంద్రంలో విద్యావంతులైన నిరుద్యోగులకు వివిధ వృత్తులలో శిక్షణ ఇస్తారని, శిక్షణాకాలంలో స్టైపెండ్ ఇస్తారని, ఎవరికి తోచిన వృత్తిని వారి ఇష్టానుసారం ఎంచుకోవచ్చునని అదనపు కలెక్టరు తెలిపారు.

పటాంచెరు సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ అదనపు బిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, స్పెషల్ కాంపోనెంట్ స్కీం క్రింద మంజూరైన బావులకు విద్యుత్ కనెక్షన్లు ఇప్పుడుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. గ్రామసభలు తమకు చేర్చిన నిర్మాణ పనులకు అవసరమైన సిమెంట్‌ను కలెక్టరు దగ్గరున్న పరిధిలో సిమెంట్ కోటాలోనుండి సరఫరా చేస్తామని అదనపు కలెక్టరు హామీ ఇచ్చారు.

గ్రామాలలోని సమస్యలను గురించి పట్టణములు చేసిన విజ్ఞప్తులకు సమాధానమిస్తూ అదనపు కలెక్టరు గ్రామ సభలు తీర్మానించి ఒక బృహత్ పథకం రూపొందించి ఒకదాని తర్వాత మరొకటి పరిష్కరించాలన్నారు. సమస్యలన్నింటినీ అన్ని గ్రామాలలో ఒకేసారి పరిష్కరించడం ఎవరికీ సాధ్యపడదన్నారు.

బి. డి. వో. శ్రీ టి. ఆర్. నటరాజన్ మాట్లాడుతూ రు. 16.87 లక్షల అంచనా ఖర్చుతో సమితి ప్రాంతంలో గ్రామీణ ఉపాధి కల్పన పథకం క్రింద 136 పనులు చేపట్టబడినా యన్నారు. ఇప్పూర్, చిట్కుల్ గ్రామాలలో బలహీన వర్గాల అభ్యున్నతికై కేటాయించిన నిధుల నుండి రెండు కమ్యూనిటిహాళ్ల నిర్మిస్తున్నట్టు, ఒక్కొక్క మందిరం నిర్మాణానికి రు. 25 వేలు ఖర్చు అవుతుందన్నారు.

సభకు అధ్యక్షత వహించిన సమితి అధ్యక్షుడు శ్రీ కె. సదాశివరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యల పట్ల కలెక్టరు అసక్తి చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు.

సిమెంట్ పంపిణీలో అవకతవకలు: నల్లొండ విజిలెన్స్ ఆరా

నల్గొండ, ఫిబ్రవరి 26 :

పటమర్రులోని కె. సి. పి. సిమెంటి కర్మాగారంలో రాష్ట్ర పరిశ్రమల డైరెక్టరు కార్యాలయం నుండి సక్రమమైన పర్మిట్లు పొందినవారికి సిమెంట్ ఇవ్వండ లేదనీ, సిమెంట్ ఉత్పాదన లేదని చెప్పున్నారనీ నల్గొండ జిల్లా సిమెంట్ వినియోగదారులు ఆరోపించారు.

ఇటీవల నల్గొండకు చెందిన కర్షక్ సిమెంట్ పైప్ కంపెనీ మెనేజింగ్ పార్టనర్ తనకు పరిశ్రమల డైరెక్టరు కార్యాలయం నుండి వచ్చిన అప్రూవ్‌డ్ పత్రంతో పర్మిట్‌కు సరిపడ డ్రాఫ్టు కట్టి సిమెంట్‌కోసం మామిళ్ల సిమెంట్ కర్మాగారానికి వెళ్లగా అతనికి సిమెంట్ ఇవ్వకపోగా నానా దూర్భాషలాడారని తెలిసింది. సిమెంట్ ముడి వస్తువుగా ఉపకర్మాగారం పడుతున్నదని సిమెంట్ లెక పోతే తమ కర్మాగారం మూత పడగలదని చెప్పినా వినిపించుకోలేదని ఆరోపించారు తెలిపారు.

ఇటీవల ప్రభుత్వం ఖర్చులో టన్ను సిమెంట్‌ను 130 రూపాయలకు పెంచ గలమనీ, దానితో పాటు 25 శాతం సిమెంట్‌ను బహిరంగమార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పిస్తామని ప్రకటించింది.

బడ్జెట్ తర్వాత అధిక ధరకు సిమెంటును అమ్ముకోవడానికి సిమెంటు కర్మాగారంవారు నిర్వస్త చేసుకుంటున్నారని ఆరోపించారు.

ప్రభుత్వం తక్షణం సిమెంటుకావలసిన వాంకి సిమెంటు సరఫరా చెయాలనీ, సిమెంటు కర్మాగారాలలో ఇటువంటి అక్రమాలు జరుగకుండా మాడ వలసిందని ఆయన కోరారు. [పి. స.]

భక్తి గీతాల రికార్డుల విడుదల

నల్లగొండ జిల్లా యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామిపై డాక్టర్ సి. నారాయణరెడ్డి రచించిన భక్తిగీతాల రికార్డులను దేవాలయ శాఖ మంత్రి శ్రీ. సి. వి. నాథరెడ్డి చేతిస్థానంలో ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

భూగర్భ జల వనరుల శాఖ మంత్రి శ్రీ వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి మంత్రి చంద్రబాబు నాయుడు పిడివర్గీ మాభి వృద్ధిసంస్థ చైర్మన్ శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎ. వెంకట్రామిరెడ్డి డాక్టర్ పి. నారాయణ రెడ్డి జిల్లాకలెక్టర్ శ్రీ లక్ష్మీనారాయణ భువనగిరి సమితి అధ్యక్షుడు శ్రీ ఎ మాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జానపద సాహిత్య పరిషత్తు

నల్గొండ జానపద సాహిత్య పరిషత్తు సాంస్కృతికకార్యక్రమం ఇటీవల నల్గొండ జానపద సాహిత్య పరిషత్తు వారు స్థానిక గీతాంజలి కేంద్ర కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ ఎస్. ప్రసన్నవంత కుమార్ అధ్యక్షత వహించారు.

జానపదంలో ఎయిడ్స్ విద్య గురించి శ్రీ. రంగాచార్యులు ప్రసంగించారు. జానపద అనియత విద్య గూర్చి శ్రీనివాసరాయణ శర్మ ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణ బృందంచే "దానకర్ణ" బుర్రకథ ప్రదర్శించారు.

వికారాబాద్‌లో ఉచిత బోధనా తరగతులు

వికారాబాదు, ఫిబ్రవరి 26 :

విద్యార్థులకు పాఠశాలలో బోధిస్తున్న విద్యతో బాటు పరీక్షలు దగ్గర పడుతున్న కారణంగా ప్రత్యేక బోధన అవసరమనే ఉద్దేశంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వికారాబాదు శాఖ 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బోధన తరగతులను నిర్వహిస్తోంది.

10వ తరగతి విద్యార్థులకు ఈ తరగతులను గత వారంలో ప్రారంభించామని, ఈనెల 25వ తేదీనుండి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు కూడా తరగతులను ప్రారంభించనున్నామని జనరల్ కన్వీనర్ శ్రీ అశోక్ కుమార్ తెలిపారు.

విద్యార్థులందరూ ఈ ఉచిత బోధనా తరగతుల ద్వారా లాభం పొంది పరీక్షలలో ప్రథమములుగా ఉత్తీర్ణులు కావలసిందిగా వారు కోరారు. [హి. స.]

సంగీతసామగ్రి ఉత్పత్తిదారుకు ప్రోత్సాహం

హైదరాబాదు, ఫిబ్రవరి 26 :

స్వరయం ఉపాధి పథకం క్రిందసంగీత సామగ్రిని ఉత్పత్తి చేయుడంలో ప్రోత్సాహిస్తామని ఆంధ్రప్రదేశ్ సంగీతలకాడమీ విశ్వసించింది.

సంగీత సామగ్రి ఉత్పాదనకై రుణాలను హామీలు చేస్తామని, ఈ రుణాలను వాయిదాల పద్ధతిలో తిరిగిచెల్లించవలసి వుంటుందని, సంగీత పరికరాల మార్కెటింగ్ విషయంలోకూడా అకాడమీ సహకారమందిస్తుందని కార్యదర్శి శ్రీ ఆనందం ఒక ప్రకటనలో తెలిపారు.

అభిరుచిగల అభ్యర్థులు ప్రాఫెషనల్ కోర్సుకు గాను 80 పైసల స్టాంపులు అంటించిన కవరుతో పాటు అభ్యర్థన పత్రాలను కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ, కళాభవన్, పైగాబాద్, హైదరాబాద్—4కు పంప వచ్చునని ఆయన తెలిపారు. [హి. స.]

దూడల ప్రదర్శన

నంద్యాల, ఫిబ్రవరి 26

కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ యం. వి. నగర్ పంచాయితీ సమితిలోని యూలాల్పూరు గ్రామం పంచాయితీ పశువైద్య శాల ఆవరణయందు ఇటీవల చంట దూడల ప్రదర్శనం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సమావేశమునకు ఆళ్లగడ్డ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టరు డా. నాగరాజరావు, స్థానిక పశు వైద్యశాల వైద్యాధికారి డా. బాలిరెడ్డి ఆళ్లగడ్డ పశు వైద్యశాల వైద్యాధికారి డా. పి. సి. చెన్నారెడి, పశువుల ఉత్పత్తి, మేలుజాతి పశువుల అభివృద్ధి అవసరాన్ని, పశుగ్రాసాభివృద్ధి గురించి, రైతులకు ఈ సందర్భంలో సూచించారు.

దూడల ప్రదర్శనలో ఎన్నికైన ఉత్తమ చంట దూడలకు డా. నాగరాజరావు బహుమతి ప్రదానం గావించారు.

నల్ల పశువులలో ఖిల్లం సాహిత్యకు చెందిన చంట దూడకు తెల్ల పశువులలో శ్రీ తిమ్మారెడ్డికి చెందిన దూడకు బహుమతులు లభించాయి.

"విశాఖ ఉక్కుఫ్యాక్టరీ పరికరాలకై విదేశీ వప్పందాల యోచన లేదు"

ఆంధ్రపత్రిక ప్రతినిధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి విదేశీ పరికరాలసరఫరాకు సలహా సంప్రదింపులకు విదేశాలలో వప్పందం కుదుర్చుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కేంద్ర ఉక్కు గనుల శాఖసహాయ మంత్రి శ్రీ చంద్రజిత్‌జనానా అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీకి జనరల్ అండ్‌కంపెనీ ప్రధాన సలహాదారని ఆయన చెప్పారు. పరికరాలు దేశంలోనుండి రష్యానుండి సంపాదించబడతాయని ఆయన లోక్ సభలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి 68 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తి గల అలాగే మిన ప్లాంటు ఏర్పాటుకు సోవియట్‌కన్సల్టెంటు పథకం రూపొందించారని శ్రీ అబ్దుల్ సుబాన్ చంద్రదోస్‌కు ఉక్కు గనుల మహాయమంత్రిణి శ్రీమతి రావు దులారి సింగ్ తెలిపారు. దీనికిఅయిఖర్చులో అధిక భాగం రష్యా భరించాలని, ఉత్పత్తి మొత్తం లేదా ఎక్కువ భాగం రష్యా కొనాలని ప్రతిపాదించ బడిందని, ఈ విషయం చర్చలో ఉందని ఆయన తెప్పారు.

రేపల్లె ప్రకతి సౌందర్య పరిరక్షణకు గాను పథకాల చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని వైజ్ఞానిక సాంకేతిక శాఖ సహాయమంత్రి శ్రీ చంద్రప్రతాప్ నారాయణసింగ్ చెప్పారు

జగన్నాథరావు నియామకంపట్ల హర్షం

హైదరాబాదు, ఫిబ్రవరి 26:

ఉపముఖ్యమంత్రిగా శ్రీ సి. జగన్నాథరావును నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు [ఐ] వెనుకబడిన తరగతుల అసెంబ్లీటర్ల అసోసియేషన్ హర్షం ప్రకటించింది.

వెనుకబడిన తరగతులకు చెందిన శ్రీ జగన్నాథరావును ఉపముఖ్యమంత్రిగా నియమించినందుకు వారు ఒక ప్రకటనలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డునుఅటకాయించిన లారీలు స్వాధీనం: డ్రైవర్లకు శిక్ష

చౌటుప్పల్, ఫిబ్రవరి 26:

ప్రాగిలారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టి రాకపోకలకు అంతరాయం కలిగించిన లారీ డ్రైవర్లకు భువనగిరి మునిసిఫ్ మేజిస్ట్రేటు తలోవంద రూపాయల జరిమానా, రెండ్రోజుల జైలు శిక్ష విధించారు.

ఫిబ్రవరి 14వ తేదీరాత్రి చౌటుప్పల్ పరిధిలోని పంగుండపల్లి గ్రామంవద్ద 9వ నంబరుజాతీయరహదారి అక్కడ నున్న ఒక హోటల్ వద్ద ఈ డ్రైవర్లు బాగా తప్పతాగి లారీలను రోడ్డుకు అడ్డంగా నిలబెట్టటంతో చాలా సేపు రాకపోకలు నిలిచి పోయాయి. ఈవిషయం తెలిసి చౌటుప్పల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అక్కడికివెళ్లి వారిని అరెస్ట్ చేసి, లారీలను స్వాధీనపరచుకున్నారు.

ఎయిర్ బస్‌ల కొనుగోలుకు విదేశీ బాంకు సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:

రెండు ఎయిర్ బస్ విమానాలను స్పేర్ యింజన్‌లు, తదితర పరికరాలను కొనుగోలు చేసే నిమిత్తం విదేశీ బాంక్ కన్సార్టియం నుండి రెండు రుణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పౌరవిమాన యాన శాఖమంత్రి శ్రీ పి. పి. శర్మ లోక్ సభలో వెల్లడించారు.

శ్రీ అల్లూరి సుభాష్ చంద్రబోస్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ బ్రిటిష్, ఫ్రెంచ్, జర్మన్ బాంక్‌ల కన్సార్టియం 770 లక్షల డాలర్లు అప్పుగా యివ్వటానికి అంగీకరించాయని మంత్రిఅన్నారు.

ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి ఇండియన్ ఎయిర్ లైన్స్ అదనంగా రెండు ఎయిర్ బస్‌లను, నాలుగు బి 737 విమానాలనూ సేకరించగలదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రికి కర్నూలు జిల్లా ప్రముఖుల విజ్ఞప్తి

కర్నూలు, ఫిబ్రవరి 26 :

నూతన ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్, ఉప ముఖ్యమంత్రిగా వెనుకబడిన వర్గాల అభ్యర్థి శ్రీ పి. జగన్నాథరావును నియమించి నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఆంధ్రప్రదేశ్ యూత్ సంఘం తరపున ఉపాధ్యక్షులుగా శ్రీ బి. జి. ఎల్లయ్య అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలో 60 లక్షల మంది యాదవులు వున్నారనీ, కాబట్టి రాయలసీమ ప్రాంతంలు ప్రాధాన్యమివ్వాలనీ మాజీ మంత్రి శ్రీ కె. బి. నరసప్పకు మంత్రి పదవి ఇవ్వాలనీ అయన కోరారు.

మరో ప్రకటనలో కౌన్సిలర్ మహ్మద్ గౌస్, ముస్లిం విద్యావారి టిలిరపున కర్నూలు శాసనసభ్యుడు మహమ్మద్ ఇబ్రహీంఖాన్‌కి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని మాజీ మంత్రి శ్రీదామోదరం సంజీవయ్యకి పి. సి. సి. అధ్యక్ష పదవి ఇవ్వాలనీ కోరారు. రాయల సీమ తరపున శ్రీ సంజీవయ్యకి మంచి పేరు ఉందనీ, ఆ ప్రకటనలో తెలియ జేశారు.

లోజా యువజన కాంగ్రెస్ [ఐ] అధ్యక్షుడు శ్రీ నారాజ ఒక ప్రకటనచేస్తూ, మాజీ మంత్రులు సర్వశ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, అయ్యపురెడ్డి, దామోదరం సంజీవయ్య, కె. బి. నరసప్ప, శాసనసభ్యులు శ్రీ ఎం. డి. ఇబ్రహీంఖాన్, పందికొట్కూర్ శాసనసభ్యుడు శ్రీ శేషయ్యరెడ్డి, మంత్రాలయం నుండి ఎన్నికైన శాసన సభ్యుడు శ్రీ సదాశివరావుకు కొత్త మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు. (కం)

పాల ధర హెచ్చింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 :

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ సహకార సమాఖ్య విక్రయించే పాలధర మార్చి 1వ తేదీనుండి పెరుగుతోంది.

ప్రస్తుతం లీటరు పాలపాకెట్ రు 2.80కి అమ్ముతున్నారు. ఇది సహజపు రూపాయలు అవుతోంది. అర్ధ లీటరు పాకెట్‌ధర రు. 1.50కి పెరుగుతుంది. విడిగా అమ్మేపాల ధర మార్చి 1వ తేదీ నుండి లీటరు. రు.2.80కి అర్ధలీటరు 1.40కి అవుతాయని సమాఖ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

దూక విలువ 21.74 పైసలే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :

1981 డిసెంబర్ ఆఖరుకు రూపాయి విలువ 21.74 పైసలకు పడిపోయింది. ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఈవిషయాన్ని లోక్‌సభలో వెల్లడించారు.

వివిధ సంవత్సరాల ఆఖరు నెలలో రూక విలువ ఈ క్రింది విధంగా వుంది:

1970 డిసెంబరు—53.76 పైసలు
1977—30.30 పై. 1978—29. 85 పై. 1979—26. 74 పై.
1980—24. 51 పై. 1981—21. 74 పైసలు.

నిజామాబాదు విద్యార్థుల ఊరేగింపు

నిజామాబాదు ఫిబ్రవరి 26

ఇ. టి. ఐ. విద్యార్థులు తమ కోర్కెల సాధనకై వూరేగింపు జరిపారు. వీరు పెండ్రు రు. 45 నుంచి రు. 70 లకు పెంచాలని నినాదాలు చేశారు.

UPSC — Advt. No. 9

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Surgeon, Regional Leprosy Trg Institute, Aska (Orisse), Health & F.W. Min. *(Post temp, likely to continue indef) (Resvd for ST).*
Pay : Rs. 1100-50-1500-EB-60-1800 plus NPA on the following rates : 1 to 3 stages Rs. 300, 4 to 6 steges Rs. 350, 7 to 9 stages Rs. 400, 10 to 12 stages Rs. 450, 13 to 14 stages Rs. 500 p.m. Age : Not exceeding 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Surgery-General e.g. M.S., F.R.C.S., F.A.C.S. or eqv. (iii) 3 yrs work in a respons position in the concerned speciality.

2. One Pathologist, Regional Leprosy Trg Institute, Aska (Orissa), Health & F.W. Min. *(Post temp, likely to continue indef) (Resvd for SC), failing for ST).*
Pay. NPA & Age : Same as in item 1 above. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Pathology e.g. M.D. (Path), M.D. (Path & Bact), M.Sc. (Path), M.Sc. (Path & Bact), Ph.D. (Path & Bact), D.Sc. (Path & Bact), M.D. (Micro), M.Sc. (Bacteriology), Ph.D. (Microbiology), M.Sc. (Microbiology), D.C.R., D.P.B., D. (Bact), or eqv. (iii) 3/5 yrs work in a respons position for post-grad deg/dip holders respectively.

3. One Orthopaedic Surgeon, A & N Islands, Health & F.W. Min. *(Post temp, likely to continue indef).*
Pay & NPA : Same as in item 1 above. Age : Not exceeding 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Orthopaedic e.g. M.S., M.C.H. (Ortho) (Liverpool), F.R.C.S., Dip in Orthopaedics or eqv. (iii) 3/5 work in a respons position connected with the speciality for post-grad deg/dip holders respectively. *Other Special Allowances :* (i) Andaman special allowance @ 25% subject to a maximum of Rs. 300 p.m. when posted to South Andaman, 30% subject to a maximum of Rs. 350 p.m. for Middle North Andaman and 35% subject to a maximum of Rs. 400 p.m. for Nicobar Groups. (ii) Compensatory allowance @ 12.5% subject to a maximum of Rs. 150 p.m. (iii) Deamess allowance at Central Govt. Rates.

4. One Sr Environmental Offcr (Human Settlement), Deptt of Environment. *(Post pmt, apptt initially on temp basis).*
Pay : Rs. 1300-50-1700. Age : Not exceeding 45 yrs. EQ : (i) Deg in Architecture/Town & Country Planning or eqv. (ii) 6 yrs pract exp or exp in res, design & dev in Architecture/Town & Country Planning.

5. One Dy Tech Adviser, Food & Nutrition Board, Agri Min. *(Post temp, likely to continue indef).*
Pay : Rs. 1100-50-1600. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Organic Chemistry/Bio-Chemistry or Deg in Food Tech/Chemical Engg or eqv. (ii) About 5 yrs res &/or pract exp in the field of Food Processing, Food Tech, Nutrition & Applied Nutrition in a respons post under Govt or in a commercial firm of repute.

6. One Asstt Mineral Economist (Intelligence), I.B.M., Steel & Mines Min. *(Post temp, likely to continue indef) (Resvd for SC, failing for ST).*
Pay : Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age : Not exceeding 35 yrs EQ : (i) Master's deg in Geology or Applied Geology or eqv. (ii) 3 yrs exp in resources appraisal, market survey & investigation of economic aspect of mineral resources & production & utilisation of minerals.

7. One Electrical & Mechanical Offcr, D.G.C.A., Tourism & C.A. Min. *(Post pmt, apptt initially on temp basis).*
Pay : Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age : Not exceeding 35 yrs. EQ : (i) Deg in Elect or Mech Engg or eqv. (ii) About 3 yrs exp in an automobile repair workshop of repute & in the running, maintenance, repairs & testing of mech equipments such as Motor Vehicles of all types : Crash Fire Tenders, Mobile Floodlight etc. (iii) Familiarity with the design, installation, running, maintenance, repairs & testing of elect machinery & equipment.

8. One Asstt Technical Offcr (Chemistry), Intelligence Bureau, Home Min. *(Post pmt, apptt initially on temp basis).*
Pay : Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) 2nd Cl M.Sc. Deg in Chemistry or eqv. (ii) 2 yrs exp in a Scientific/Chemistry Lab.

9. One Asstt Technical Offcr (Photo), Home Min. *(Post pmt, apptt initially on temp basis).*
Pay : Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) 2nd Cl M.Sc. Deg in Physics or eqv. (ii) 2 yrs exp in a Photographic Lab or in the field of optics or opto electronics.

10. One Asstt Editor (Urdu), Central Reference Library, Calcutta, Deptt of Culture. *(Post pmt. apptt initially on temp basis).*
Pay : Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age : Not exceeding 35 yrs. EQ : (i) Deg. (ii) Deg/Dip in Library Sc. (iii) About 5 yrs pract exp in a respons capacity in a Library of standing. (iv) Proficiency in Urdu language.

11. One Asstt Economist, Town & Country Planning Orgn, W. & H. Min. *(Post temp, likely to continue indef).*
Pay : Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) Master's deg in Economics with industrial economics or Master's deg in Geography with Economic Ge

మెడికల్ షాపు లైసెన్స్ సస్పెన్షన్

హైదరాబాదు, ఫిబ్రవరి 26:
కన్సెషనల్ బిల్లులు బూపటేసందుకు, ఫిటిషనల్ శాంపిళ్లు నిల్వవుంచినందుకు, లిక్విడ్ సక్రమంగా వ్రాయనందుకు గాను మహబూబ్‌నగర్‌జిల్లా సువాపురంలోని మెడికల్, జనరల్ స్టోర్సు లైసెన్సును 30 రోజులపాటు సస్పెండ్‌చేశారు.

డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ శ్రీ టి. రామారావు పర్యవేక్షణలో డ్రగ్స్ లిఖితాధికారులు ఈ షాపుపై దాడి చేశారు.

నల్గొండలో డ్రగ్ అధికారులదాడి

హైదరాబాదు, ఫిబ్రవరి 26:
డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టరు శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి ఆదేశానుసారం అసిస్టెంట్ డ్రగ్స్‌కంట్రోలర్ శ్రీ ఎం. సూర్యనారాయణమూర్తి అధికారులు కలిసి నల్గొండలోని మెడికల్ షాపుకు చెందిన గోదాముపై దాడిచేశారు. డాక్టర్లు ఇచ్చే శాంపిళ్లు, కన్సెషనల్ బిల్లులు లేకుండా మందులు, అస్పత్రి మందులు ఈ గోదాములో నిల్వవుంచడాన్ని వారు కనుగొన్నారు. ఈ మందుల విలువ 3,100 రూపాయలని తెలిసింది. ఈ మెడికల్ షాపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

హిందూ మహాసముద్రంలో సైనిక పోటీ నివారణకు చర్యలు: బ్రెజ్నెవ్ సంసిద్ధత

మాస్కో, ఫిబ్రవరి 26:
హిందూ, పసిఫిక్ మహాసముద్ర ప్రాంతాలలో సైనిక కార్యకలాపాలపై పరిమితి విధించే విషయంపై అమెరికాతో చర్చలు జరపడానికి రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్ తమ సంసిద్ధత ప్రకటించారు.

అణ్వాయుధాలు తయారు చేయడం, నిల్వచేయడాన్ని నిలిపి వేయడానికి కూడా రష్యా సిద్ధంగా ఉందని, కీలక ఆయుధాలను తగ్గించే విషయంపై చర్చలు ప్రారంభించడానికి పరిణతైనా సిద్ధమేనని శ్రీ బ్రెజ్నెవ్ అన్నారు.

ఆయుధాల తగ్గింపు చర్చలలో తాము కొన్ని రాహితీలు ఇవ్వగలమని, ఈ చర్చలు ముందుకు సాగడం ముఖ్యమని అమెరికాను ఉద్దేశించి ఆయన అన్నారు. మూడు వారాలలో ఆయన ఈ విషయంపై సర్దుబాటు ధోరణిలో ఇలా మాట్లాడడం ఇది రెండవసారి.

ఆస్ట్రేలియా శాంతి సంస్థ రష్యా, అమెరికా అధ్యక్షులకు రాసిన బహిరంగ లేఖకు సమాధానంగా ఆయన ఈమాట అన్నారు.

అన్ని అణ్వాయుధ పరీక్షలను నిలిపివేయడమే కాక, వాటి ఉత్పత్తిని ఆపివేయడానికి, వాటినిల్వలు తగ్గించడానికి, చివరికి ఆయుధాలు లేకుండా చేయడానికి కూడా అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోడానికి రష్యా సిద్ధంగా ఉందని శ్రీ బ్రెజ్నెవ్ అన్నారు.

శ్రీ బ్రెజ్నెవ్, శ్రీ రీగన్‌లు బుధవారం నాడు చేసిన రెండు ప్రసంగాలకు ఎంతో వ్యత్యాసం కనిపించింది. శ్రీ బ్రెజ్నెవ్ ప్రసంగం మిత ధోరణిలో ఉండగా రీగన్ ప్రసంగం తీవ్రంగా ధ్వనించింది. కమ్యూనిజాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. అది పాశవికమైనదని, నియంతృత్వ ధోరణితో కూడినట్టిదనీ, నీచమైనదనీ, అందించారు.

సరిగ్గా మూడువారాల క్రితం వార్సా నాటో కూటాలు మీడియంరేంజి అణు మిసైలీలను మూడింట రెండువంతులు తగ్గించాలని శ్రీ బ్రెజ్నెవ్ ప్రతిపాదించారు. ఈ విషయం మీదే జెనీవాలో రెండు అగ్రరాజ్యాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. చర్చలు జరుగుతుండగా అలాటి మిసైలీలను ఐరోపాలో ఎక్కడా నెలకొల్పరాదని అంతక్రితం రష్యాచేసిన సూచనను కూడా అమెరికా తిరస్కరించింది. వార్సాకూటమి సైనిక శక్తి అధిక్యతను అది బలపరుస్తుందన్న కారణాన అదని చేసింది. రెండుకూటాల మీడియంరేంజి మిసైలీల బలం తుల నాల్మవంగానే ఉండని రష్యా అంటోంది.

ఇంజనీరింగ్ కాలేజీలలో కాపిటేషన్ ఫీజు రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:
ఇంజనీరింగ్ కాలేజీలలో కాపిటేషన్ ఫీజు రద్దు చేసే విధంగా ఒకబిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఒక ప్రశ్నకు బదులుగా కేంద్ర, విద్యా సాంఘిక సంక్షేమ శాఖ సహాయమంత్రి శ్రీమతి షీలాకౌల్, రాజ్యసభలో ఆ విషయాన్ని తెలియచేశారు. ప్రభుత్వంవద్ద అందుబాటులో వున్న సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 13 ఇంజనీరింగ్ కాలేజీలు తమిళనాడు, కర్నాటకలో 33 కాలేజీలు కాపిటేషన్ ఫీజు వసూలు చేస్తున్నాయి. ఈ రూపేణా తీసుకునే సొమ్ము 5 నెల రూపాయల నుంచి 25 వేల వరకు వుంది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మూడు రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులిచ్చింది.

వావిలాల కమిటి సిఫార్సుల అమలుకై విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 26:
రాష్ట్రంలో ప్రయివేట్ గ్రంథాలయాలకు సంబంధించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కమిటి సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, అనంతపురం జిల్లా ఎయిడెడ్ గ్రంథాలయాల సంఘం అధ్యక్షులు జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు శ్రీబత్తుల వేంకటరామయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రదేశంలో గ్రంథాలయోద్యమానికి మూలస్తంభాలై తెలుగునాట వెలసిన ప్రయివేటు గ్రంథాలయాల కన్నుంటికి జీవనగా నిలిచి జాతిని ఉత్తేజపరచిన ప్రయివేట్ గ్రంథాలయాల పరిస్థితులు నేడు దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. 1978లో రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ గ్రంథాలయాల పరిస్థితులను సమీక్షించి, వాటికివసూలు లందజేసే విషయంలో నిబంధనలు రూపొందించటానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సంఘం ప్రయివేట్ గ్రంథాలయాలకు సహాయం చేయటానికి కొన్ని సూచనలు చేస్తూ ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి ఎంతో కాలమైనప్పటికి సిఫార్సుల అమలుకు ప్రభుత్వం ఇప్పటివరకూ కృషి చేయకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

పత్రికలు, పుస్తకాల ధరలు, సిబ్బంది వేతనాలు రోజురోజుకూ [illegible] పెరుగుతున్న దృష్ట్యా సమీక్షా సంఘం [illegible] అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. [కం]

టీవీలో ఈరోజు

హిందీ చలనచిత్రం : "రత్నదీప్" నటీనటులు గిరీష్‌కర్నాడ్, హేమమాలిని.

మెదక్ టెలికమ్యూనికేషన్ డివిజన్‌కు ప్రారంభోత్సవం

సంగారెడ్డి, ఫిబ్రవరి 26
మెదక్‌జిల్లా సంగారెడ్డిలో కొత్తగా ఏర్పాటు చేసిన మెదక్ టెలికమ్యూనికేషన్ డివిజన్‌కు కరీంనగర్ సి. గాయత్రి రాజుమంత్రిత్వ శాఖ ప్రారంభోత్సవం చేశారు. టెలి కమ్యూనికేషన్ జనరల్ మేనేజరు శ్రీ టి. హనుమాన్ చౌదరి సభకు అధ్యక్షత వహించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీ లక్ష్మణ్‌జి ముఖ్య అతిథిగా వచ్చారు.

కలెక్టరు ప్రసంగిస్తూ మెదక్ జిల్లా టెలిఫోన్, టెలిగ్రాఫ్ వ్యవస్థలో చాలదుకున బడివున్నదని ఈ డివిజన్ ఏర్పాటుతో వెనుకబడిన ప్రాంతాన్ని దూరం చేయడానికి వాంచి పలికింపన్నారు. సంగారెడ్డి హైదరాబాద్‌తో కలుపుతూ నేరు ఎస్. టి. డి. సౌకర్యం కల్పించాల్సిన అవశ్యకతనుగురించి వాక్కొ చెప్పారు.

కొత్త డివిజన్ ఏర్పాటు చేసినందుకు శ్రీ లక్ష్మణ్‌జి టెలిఫోన్‌శాఖ వారిని అభినందించారు.

శ్రీ చౌదరి మాట్లాడుతూ ఈ కొత్త డివిజన్ రాష్ట్రంలో 24వదని, తమ సాంకేతంలో నాలో కొత్త డివిజన్ కరీంనగర్‌లో ప్రారంభించబడుతుందన్నారు. సంగారెడ్డి డివిజన్ కోసం 400 లైన్ల ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజ్‌పరికరాలు అమ్మడే కేటాయించడం జరిగిందని, 60 ఫోన్లతో అల్పాహారశ్రేణి పరికరాలు కూడా తక్కువ ధరలకు సబ్‌స్క్రైబర్లకు సరఫరా చేయడానికి కేటాయించినట్లు తెలిపారు. సంగారెడ్డిలో నిర్మిస్తున్న టెలికమ్యూనికేషన్ భవనం ఈ ఏడాదిలోగా పనికి వుపయోగించుకోగల అభిప్రాయాలను వ్యక్తం చేశారు. టెలిఫోన్ సిబ్బంది సమస్యలు తీర్చి సమాజానికి ఉన్న పరికరాలతో ఎన్ని కష్టాలైనా పోర్చుకుని ప్రజలకు సేవచేయడమే సమర్థవంతంగా భావిస్తూ పనిచేయాలని అయన ఉద్బోధించారు. తిరుపతి హైదరాబాద్ టెలికమ్యూనికేషన్ నిర్దేశకుడు శ్రీ వి. సూర్యప్రకాశరావు స్వాగతంచెప్పారు. డివిజనల్ ఇంజనీరు శ్రీ కె. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

అనంతరం టెలిఫోన్ సిబ్బంది సాంస్కృతిక సంస్థ కళాప్రదర్శన వారు 'పోలుపచ్చింది' నాటిక ప్రదర్శించారు.

భారత ఆర్థిక విధానాలు: అమెరికా మంత్రి ప్రశంస

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26:
అమెరికా ప్రభుత్వ ఆర్థిక వాణిజ్య వ్యవహారాల సహాయమంత్రి శ్రీ రాబర్ట్ డి.హార్మట్స్ భారత ఆర్థిక వ్యవస్థ నిర్వహణను పెట్టుబడుల తదితర రంగాలలో అనుసరిస్తున్న మార్పుకు వీలయిన విధానాలను ప్రశంసించారు.

ఉన్నతస్థాయి టెక్నాలజీ, ఇంధన రంగాలలో అమెరికా సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి మరింత అనుకూల వాతావరణం ఏర్పడగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాదిగుమతులలో వర్ధమాన దేశాలనుంచి 50 శాతం మేరకు ఉంటున్నాయని కనుక భారత్ తన ఎగుమతులు పెంచుకోవడానికి ఇబ్బంది ఏమీ ఉండదని చెప్పారు. బహిరంగ వాణిజ్య విధాన పరిరక్షణ ఆవశ్యకత కలదని ఇందుకు ఉభయ దేశాలుకలసిపనిచేయాలన్నఅభిప్రాయం ఇక్కడి చర్చలలో వ్యక్తమైందని తెలిపారు. నవంబరులో జరిగే గాట్ మంత్రుల స్థాయిసమావేశంలో ఇదే ప్రధానచర్చనీయాంశంకావచ్చునన్నారు.

శ్రీ హార్మట్స్ విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావును కలుసుకున్నారు. భారత అమెరికా ఆర్థిక వాణిజ్య ఉపసంఘం సమావేశాలకు అమెరికా ప్రతినిధి వర్గ నాయకులుగా అయన పాల్గొన్నారు. భారత ప్రతినిధి వర్గ నాయకులుగా శ్రీ.ఆర్.ఎన్. మల్‌హోత్రా పాల్గొన్నారు.

విలేఖరుల గోష్ఠిలో శ్రీహార్మట్స్ అమెరికా ఆసియాదేశాల పట్ల తన ఆధ్యతలు గుర్తించేవుందని అయితే బడ్జెట్ కారణంగా రానున్న కొద్ది సంవత్సరాలలో విదేశ సహాయ కార్యక్రమాలకు మద్దతుపెంచడం సాధ్యంకాదని సూచించారు. ఐ.డి.ఎ. మొత్తాలభర్తీకి అమెరికా కట్టుబడివుందని అయితే ఒక ఏడాది ఆలస్యం జరుగవచ్చని అన్నారు.